ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

22-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 352, పేజీలు : 12 వెల : 6.50

సముద్ర తీరంలో ప్రధాని మోడీ ప్రాణాయామం
2లో






# అదిగో అయోధ్య... బాలరాముడదిగో!

## వైభవోపేతంగా నేడే ప్రతిష్ఠాపన మహోత్సవం

### ప్రధాని మోడీచే విగ్రహ ప్రాణప్రతిష్ఠ
### ప్రపంచం దృష్టంతా అయోధ్యపైనే
### అధికసంఖ్యలో హాజరైన దేశ, విదేశ ప్రతినిధులు
### జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన అయోధ్య
### ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రామ మందిరం

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తు ప్రజానీకం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. శతాబ్దాలనాటి కల నేడు నెరవేరబోతోంది. హిందూధర్మం నలుచెరగులా కదలాడే అయోధ్యలో అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతోంది. రికార్డు కాలంలోనే అద్వితీయ రూపశిల్పనైపుణ్యంతో ఈమందిరం నిర్మించారు. మరికొంత నిర్మాణపనులు ఉన్నప్పటికీ ముందుగా నిశ్చయించిన తేదీ 22వ తేదీ మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంటలోపే ఈ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం జరుగుతాయి. గర్భగుడిలోనికి కేవలం అతికొద్దిమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రధానిమోడీతోపాటు యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్, అయోధ్యరామమందిర నిర్మాణట్రస్టు ఛైర్మన్ చంపత్‌రాయ్ మరో ఇద్దరు మినహా మరెవ్వరికీ అనుమతినివ్వలేదు. మిగిలిన ప్రముఖులంతాకూడా గర్భగుడి బయటినుంచే వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేసారు. కాశీనుంచి విచ్చేసిన ప్రధాన ప్రముఖ అర్చకుని ఆధ్వర్యం ≫2



# ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ వసతులు

## ప్రతి పాఠశాలలో అంతర్జాలం

### అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన: సిఎం జగన్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** చదువు అనేక సమస్యలకు పరిష్కారమని గుర్తించినందునే ప్రభుత్వం పేదలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు, మన ప్రభుత్వ బడి పిల్లలు అంతర్జాతీయ వేదికపై అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ, మన విద్యా విధానాన్ని గురించి వివరిస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎక్కడ పేదలకు విద్యను అందించేవిషయంలో మనం రాజీపడే ప్రసక్తి లేదు. ఈ పరిస్థితిని చూసి కొందరు కడుపుమంటంతో ఇబ్బంది పడుతున్నారు. అస్సలు ప్రభుత్వ విద్యనే నిర్వీర్యం చేయాలని భావించిన వారికి మన అమలు చేస్తున్న విధానాలు నచ్చక విలువలు మరచి మాట్లాడుతున్నారన్నారు. నాడు,నేడు రెండో విడుత పనులకు సంబంధించి విద్యారంగ అధికారులకు ఆయన కీలకాదేశాలను ఇస్తూ పనులు



తక్షణం పూర్తికావాలన్నారు. ఈ నెలాఖరుకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలన్నారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు. ≫2

# 'హోదా' సాధనలో సర్కార్ విఫలం



ఆదివారం విజయవాడలో షర్మిలకు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు

### జగన్, చంద్రబాబు ఇద్దరూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు
### రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే వైఎస్ ఆశ
### పిసిసి చీఫ్‌గా ప్రమాణం చేసిన షర్మిల
### ఆమె కాన్వాయ్‌ని అడ్డుకొన్న పోలీసులు
### 24న ఇచ్ఛాపురం నుంచి షర్మిల పర్యటనలు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో విఫలమైందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఈ విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం, ఇప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేదని వ్యాఖ్యానించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ, టిడిపి దొందూ దొందనేని, ఇవి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలన్నారు. విజయవాడలో ఆదివారం ఆమె కానూరులోని ఓ ప్రత్యేక సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి షర్మిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, విపక్షం తెలుగుదేశంపైన ఘాటుగా విరుచుకుని పడ్డారు. ప్రత్యేక హోదా విషయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుతముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ≫2

# అసైన్డ్ ల్యాండ్స్‌కు మార్కెట్ విలువ మేరకే పరిహారం

### - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రయోజనాల కోసం, భూసేకరణ నిమిత్తం పేదలకు పంపిణీ చేసిన ఎసైన్ట్ ల్యాండ్స్‌ను వెనక్కు తీసుకుంటే వాటికి మార్కెట్ విలువను అనుసరించి మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ అంశాన్ని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎసైన్‌మెంట్ చట్టం-1977 చట్టంలో పలు సవరణలు చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ నోటిఫికేషన్ జారీ చేసారు. వీటిని అనుసరించి ఎసైన్డ్ భూములు కలిగిన వారికి ఇతర భూములు యాజమానులతో సమానంగానే మార్కెట్ విలువల్ని అనుసరించి చెల్లింపులు జరుగుతాయని, ఈ విషయంలో సంప్రదింపులకు అవకాశం లేదని పేర్కొన్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం, భూముల్ని సేకరించినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ కంటే యాజమానులు ఎక్కువ డిమాండ్ చేసిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ≫2

# బాబును సిఎం చేయడం షర్మిల లక్ష్యమా?

### -ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును ఎలా సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వైఎస్ఆర్ కుటుంబాన్ని బజారున పడేసిన కాంగ్రెస్‌కు షర్మిల నాయకత్వం వహించడం అన్యాయమన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన సజ్జల షర్మిల వాడిన భాష, యాస సరికాదన్నారు. వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం జగన్ నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ వారసుడిగా సిఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.

వైఎస్ఆర్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఇబ్బందులకు గురిచేసిందన్నారు. సిఎం వైఎస్ జగన్‌పై పెట్టినవి అక్రమ కేసులని గులాం నబీ అజాదే చెప్పారు. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది కాంగ్రెస్సే అన్నారు. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ గురించి ఏం తెలుసునన్నారు. షర్మిల తెలంగాణా నుంచి ఏపీకి హఠాత్తుగా ఎందుకొచ్చారు. ఆ పార్టీ తరపున షర్మిల ఇక్కడకు వచ్చి ఏం చేస్తారన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను ఎందుకు గుర్తించలేదన్నారు. తెలంగాణాలో పోటీ చేస్తానన్న షర్మిల ఎందుకు వెనకడుగు వేసారు. ఎపిలో ఎవరికి ఆయుధంలా ఉపయోగపడాలని ≫2






అసోంలోని రాజ్‌ఘర్ వద్ద ఆదివారం భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ

# సర్కార్ విఫలం

ప్రయోజనాలను తాకట్టుపెట్టారన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు రావడంతో పాటు పన్ను రాయితీలు లభిస్తాయన్నారు. యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దాన్ని తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. హోదా కోసం చంద్రబాబు ఎప్పుడైనా ఉద్యమం చేసారా?, ఉద్యమించే వాళ్లను జైల్లో పెట్టారన్నారు. జగన్ ప్రతపక్షనేతగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్షలు కుడా చేసారు. సిఎం అయిన తరువాత జగన్ ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేసారా అన్నారు. రాజధాని అమరావతిని చంద్రబాబు పూర్తి చేయలేదు. జగన్ మూడు రాజధానులని చెప్పి ఒక్కటీ చేయలేదన్నారు. రాజధాని ఏదంటే ఇప్పుడు ఏమీ అర్థంకాని పరిస్థితి. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలోనే పోలవరం ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పనులు పూర్తి అయ్యాయి, చంద్రబాబు వచ్చి చేసిందేమీటీ? ఇప్పటి ప్రభుత్వం ఏమీ చేస్తుందన్నారు. అప్పులేని రైతు ఉన్నాడా, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఎవ్వరు పట్టించుకునే వారెవ్వరు అన్నారు. విదేశాల్లోని నల్లధనం తీసుకుని వస్తామన్న భారతీయ జనతా పార్టీ హామీ ఏమైందన్నారు. 22 మంది వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీలు, ముగ్గురు తెలుగు దేశం పార్టీ ఎంపీలు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ చేతుల్లో ఉన్నారన్నారు. ఆ పార్టీ ఏం చెబితే అది చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అప్పు రూ. లక్షకోట్లు, చంద్రబాబు రూ. రెండు లక్షల కోట్లు చేస్తే, ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వం భారీగానే అప్పులు చేసిందన్నారు. కార్పోరేషన్ రుణాలు ఇతర బకాయిలన్ని కలిపితే రూ. 10లక్షల కోట్లు అప్పుల భారం రాష్ట్రంపై ఉందన్నారు. ఇంత అప్పు చేసినా రాష్ట్ర అభివృద్ధి జరిగిందా? అని భూతద్దంలో వెతికినా కనిపించదన్నారు. రాష్ట్రానికి రాజధాని ఉందా? విజయవాడలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా? ఈ పదేళ్లలో కనీసం 10 పరిశ్రలు వచ్చాయా? రోడ్డు వేసుకోవడానికి కూడా నిధుల్లేని పరిస్థితి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి కుడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి అన్నారు. దేనికి డబ్బులేదు, అభివృద్ధి జరుగడం లేదు, దళితులపై దాడులు మాత్రం పెరిగాయి, ఎక్కడ చూసినా ఇసుక అక్రమ తవ్వకాలు, దోపిడి జరుగుతున్నాయన్నారు. అధికార పార్టీయే కాదు, విపక్షం అక్రమాలు చేస్తుందన్నారు. దేశంలో భారతీయ జనతాపార్టీ లౌకిక రాజ్యం ఉనికి లేకుండా చేస్తోందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న తన తండ్రి ఆశయాన్ని నేరవేరుస్తామన్నారు. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను స్వీకరించిన షర్మిల ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఎనికేపాడు దగ్గర కాంగ్రెస్ పార్టీ ర్యాలీగా వెళ్తున్న వాహనాలను దారి మళ్లించారు. దాదాపు 20 నిమిషాల పాటు రోడ్డు మీదనే షర్మిల కారును పోలీసులు నిలిపివేసారు. దీంతో తమ పార్టీ వాహనాలను డైవర్ట్ చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీతో పాటు, పలువురు కార్యకర్తలు రోడ్డు మీద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సంగతి తెలిసి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బందురు-విజయవాడ రోడ్డుపై రాస్తారోకు చేరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని షర్మిల తీవ్ర ఆరోపణలు చేసారు. చివరికి కాన్వాయ్ ముందుకు సాగింది. ఈ పరిణామాల నడుమ ఆంధ్రరత్నభవన్‌కు షర్మిల చేరుకున్నారు. పిసిసి చైర్మన్ బాధ్యతలను స్వీకరించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 24 నుంచి రాష్ట్ర పర్యటనను ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిం చాలని నిర్ణయించారు.

# బాలరాముడదిగో!

లోనే ప్రతిష్ట జరుగుతుంది. భక్తజనం నేల నలుచెరగులనుంచి రావడంతోఇపుడు రామనామ జపంతో మారుమోగుతోంది. భక్తుల నుదిటిపై జైశ్రీరామ్ నినాదాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా భక్తబృందం భజనలతో అయోధ్య నిండిపోయింది. రామనామ జపంతోపాటు భజనలు, శ్రీరాముడు సీత రామాయణం సమగ్ర కథనం వివరించేపాటలతో అయోధ్య దద్దలిల్లిపోతోంది. చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా రామాలయ ప్రారంభోత్సవం జరుగుతోంది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్యరామమందిరంలోకి బాలరాముడు ప్రవేశించేందుకు మార్గం సుగమమం అయింది. ప్రపంచంలోనే అతిపెద్ద మూడో హిందూ దేవాలయంగా అయోధ్య రామమందిరం రూపుదిద్దుకుంది. సుమారు 1300 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తి అయింది. మూడు దశలుగా ఈ ఆలయ నిర్మాణం పూర్తిచేయనున్నారు. ప్రధాన మార్గం ఇరువైపులా జైశ్రీరాం జెండాలు, శ్రీరాముని ఫ్లెక్సీలతో నింపివేసారు. శ్రీలంకలో రావణ వధ అనంతరం వచ్చినసీతారాములకు అయోధ్యలో అంగరంగవైభవంగా పట్టాభిషేకం జరిగిన దృశ్యాలను మొదటి అంతస్తులో ఏర్పాటుచేసారు. సీతారామ లక్ష్మణభరత శత్రుఘ్నులు ఆంజనేయుడి విగ్రహాలను రాజస్థాన్ తెల్లరాయితో నిర్మించారు. అయోధ్యకు దేశం నలువైపులనుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. రామాలయ సందర్శనం కోసం విదేశీ యాత్రీకులు, దేశంలోని ప్రముఖ పర్యాటకకులందరూ వీక్షించేవిధంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రాయానికి విమానసర్వీసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే బాలివుడ్, టాలివుడ్, కోలివుడ్ సెలబ్రిటీలతోపాటు వివిధ రంగాల ప్రముఖులు, క్రికెట్ సెలబ్రిటీలకు ఆహ్వానాలు స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వెళ్లి అందించడంతో వారంతా ఇప్పటికే అయోధ్యకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉగ్ర కార్యకలాపాలకు దుర్భేద్యంగా అయోధ్యను తీర్చిదిద్దడంలో యుపి ప్రభుత్వం సఫలం అయింది. సుమారు 40వేలమందికిపైగా పోలీసులతో బందోబస్తును ఏర్పాటుచేసారు. స్పెషల్‌బృందాలు, యుపిఎస్‌పి, సిపిఫ్, సిఐఎస్ఎఫ్ వంటివే కాకుండా మరోపక్క కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా అయోధ్యపై దృష్టిపెట్టాయి.

**మూలవిరాట్‌గా కొత్త విగ్రహం, ఉత్సవ మూర్తిగా పాతవిగ్రహం**

దిగువ అంతస్తులో బాలరాముడు, మొదటి అంతస్తులో పట్టాభిరాముడు దర్శనం ఇస్తుండటం ఒక విశేషం అయితే దిగువ అంతస్తులోనే బాలరాముడితోపాటు పురాతన విగ్రహం కూడా దర్శనానికి ఏర్పాటుచేసారు. 1947లో రాముడి విగ్రహం వెలుగుచూసింది. గుర్తించిన వెంటనే సమీపంలోనే ఉంచి పూజలుచేస్తున్నారు. ఆలయప్రాంగణంలోని తాత్కాలిక మందిరంలో బాలరాముడు పూజలందుకుంటున్నాడు. కొత్తవిగ్రహం ప్రాణప్రతిష్టకు సిద్ధంచేసిన తరుణంలో పాతవిగ్రహాన్ని కూడా దిగువ అంతస్తులో బాలరాముడి విగ్రహం ముందే పాతవిగ్రహాన్ని కూడా ప్రతిష్టించనున్నారు. 30 అడుగుల దూరంనుంచి భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. దశాబ్దాలుగాపూజలందుకుంటున్న పాతవిగ్రహాన్ని కూడా గర్భాలయంలోనే ప్రతిష్టించాలని నిర్ణయించారు. కొత్తవిగ్రహాన్ని మూల విరాట్‌గాను, పాతవిగ్రహాన్ని ఉత్స మూర్తిగాను మారుస్తున్నారు. ప్రత్యేక పూజాదికాలకోసం ఉత్సవ విగ్రహం వివిధప్రాంతాలకు సైతం వెళుతుంది. మూలవిరాట్ గర్భాలయంలోనే స్థిరంగా ఉంటుంది. అదేవిధంగా 15 అడుగుల ఎత్తు 20 అడుగుల పొడవుతో జటాయువు కంచు విగ్రహాన్ని కూడా రూపొందించారు. అక్కడి కుబేర్‌టీలాపై ప్రతిష్టించే విగ్రహం మూలమూర్తివైపు ధ్యానముద్రలోచూస్తు ఉండేలా ప్రముఖ శిల్పి పద్మభూషణ్‌రామ్ సుతార్ సిద్ధంచేసారు. దక్షిణాది శైలిలో కాకుండా ఉత్తరాది శైలి అంటే నాగరశైలిలో రూపొందిస్తున్నారు. ఆలయ ప్రవేశం వద్ద భారీ ఎత్తున గాలిగోపుం నిర్మించేందుకు నిర్ణయించారు. దేశం నలుమూలలనుంచి ఇటుకలను పంపించారు. నాలుగు లక్షలగ్రామాలనుంచి నాలుగున్నర లక్షల ఇటుకలు అయోధ్యకు చేరాయి. ఆలయాన్ని పూర్తి రాతికట్టడంగానిర్మిస్తున్నందున ఇటుకల వాడకం సాధ్యం కాలేదు. అయితే వాటిని ఆలయ పునాదుల్లో వినియోగించింది. ఇపుడు ఈ ఇటుకలన్నీ ఆలయ పునాదిలో శాశ్వతంగా నిలుస్తాయి. అలాగే 60 కిలోల బంగారంతో తలుపులకు బంగారు తాపడంచేస్తున్నారు. అన్ని తలుపులకు కలిపి 60 కిలోల బంగారం వినియోగిస్తున్నారు. తలుపులపై ఉన్న నగిషీల తరహాలోనే బంగారు తాపడంపైనా సిద్ధంచేస్తారు.

**ఆరంభం అయిన వేడుకలు**

బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 16 నుంచే మొదలయ్యాయి..హోమాలు, జపాలు ఇతరప్రధాన క్రతువులతోపాటు బాలరాముడి విగ్రహానికి శోభాయాత్ర నిర్వహిస్తారు. తెల్లవారుఝామునే సరయూనదిలో విగ్రహానికి స్నానం చేయించి నేత్రపర్వంగాశోభాయాత్రతో పట్టణానికి తరలిస్తారు. అక్కడ అతిపురాతన ఆలయాల సందర్శన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్టకు తరలిస్తారు. అప్పటివరకూ విగ్రహ నేత్రాలను కప్పి ఉంచుతారు. బాలరాముడు అప్పట్లో అయోధ్యలో స్నానపానాదులుచేస్తూ సంచరించిన తరహాలోనే ఈ వేడుక నిర్వహిస్తున్నారు.



రిపబ్లిక్‌డే వేడుకలకోసం ఢిల్లీలో ఆదివారం రిహార్సల్ జరుపుతున్న జవాన్లు

# సముద్ర తీరంలో ప్రధాని మోడీ ప్రాణాయామం

**చెన్నై, జనవరి 21:** రామసేతు వద్ద ప్రధాని నరేంద్ర మోడీప్రాణాయామం చేసారు. సముద్ర నీటితో ప్రార్థనలు చేసారు. తీరంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణంతో సంబంధం ఉన్న తమిళనాడులోని అరిచల్మునై జిల్లాలో ప్రధానిమోడీ పర్యటించారు. రాత్రి రామేశ్వరంలో బసచేసిన మోడీ రామసేతు నిర్మించిన ప్రదేశంగా పేరుపొందిన అరిచల్మునైకి వెళ్లారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రదేశాలను మూడురోజుల పర్యటనలోప్రధానిమోడీ ముగించారు. చెన్నైలో ఖేలో ఇండియా ప్రారంభించిన తర్వాత శ్రీరంగంలోని రంగనాథస్వామి, రామేశ్వరంలోని అరుల్మిగు రామనాథస్వామి ఆలయాలు సందర్శించారు.

అయోధ్య రామమందిరంలో జనవరి 22న బాలరాముని ప్రాణప్రతిష్ట జరగనుంది. ఇందు కోసంప్రధానిమోడీ 11రోజులపాటు అనుష్టానం కూడా నిర్వహించారు. సుమారు ఎనిమిదివేల మందికిపైగా వస్తున్న విశిష్ట అతిథులతోపాటు లక్షలాదిగా భక్తులు కూడా అయోధ్యకు పోటెత్తుతున్నారు. ప్రత్యేకించి రామాయణ కాలం నాటి రామ్‌సేతు ప్రాంతంలో ప్రధాని పూజలుచేసి ప్రత్యేక ప్రార్థనలుచేసారు. అక్కడే సముద్ర తీరంలో ప్రాణాయామం చేసారు.

# జనసేనలో చేరుతున్నా

## - మచిలీపట్టణం ఎంపి వల్లభనేని బాలశౌరి

**విజయవాడ, జనవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర అవమానాలను తట్టుకోలేకనే వైఎస్సార్సీకి రాజీనామా చేసానని మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేసారు. ఇప్పటికే పవన్ కల్యాణ్‌ను కలిసానన్నారు. త్వరలోనే జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆదివారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్‌తో ఇటీవల రెండు గంటల పాటు చర్చించానన్నారు. రాష్ట్ర అభివృద్ధి పోలవరం ప్రాజెక్టు సహా అన్ని అంశాలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. పవప్ నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నా, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అంకితం చేయడమే తన ధ్యేయం అన్నారు. మచిలీపట్టణం, అవనిగడ్డ ఎప్పుడు నా గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు.

# పరిహారం

సంప్రదింపులు జరుపుతారు. ఇరువర్గాల వారికి ఆమోదయోగ్యమైన ధరను ప్రకటిస్తారు. అయితే ఎసైన్డ్ భూముల విషయంలో ఇలాంటి అవకాశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సాగు భూములపై 20 ఏళ్లు, ఇంటి స్థలాలపై పదేళ్ల అనంతరం యాజమాన్య హక్కులు లభించే వారి జాబితాల్ని మండల తహసీల్దార్ ప్రకటిస్తారు. అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితాల్ని ప్రభుత్వం నిర్దేవించిన ఫాం-6, ఫాం-7 ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తారు. ఆయన ఆమోదించిన అనంతరం భూముల్ని జిల్లా నిషిద్ధ జాబితా(22ఏ) నుంచి తప్పిస్తారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 293296
2nd Prize Rs.7000/- 26506
3rd Prize Rs.3500/-
14318 15641 42494 58372 66730
68201 70228 78245 81623 98590
4th Prize Rs.200/-
1727 1957 5048 5637 6509 7735 8570
9028 9584 9783
5th Prize Rs.100/-
0020 0274 2415 2573 3290 4098 7867
7996 8193 8670
6th Prize Rs.50/-
0004 1408 3138 4324 5842 7049 8519
0072 1449 3177 4343 5852 7070 8908
0108 1621 3375 4346 6393 7267 8997
0114 1717 3465 4362 6468 7273 9046
0151 1968 3518 4363 6526 7411 9235
0168 2020 3577 4467 6631 7642 9551
0204 2043 3578 4496 6636 7649 9851
0304 2055 3598 4508 6773 7894 9877
0512 2216 3857 4558 6783 7933 9935
0819 2371 3869 4578 6830 8024 9948
0972 2462 3883 4829 6846 8153
1072 2748 4047 5158 6897 8178
1128 2765 4186 5315 6954 8331
1159 2832 4201 5742 6971 8344
1345 2906 4293 5776 7045 8486

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 632558
2nd Prize Rs.7000/- 80055
3rd Prize Rs.3500/-
15006 22265 30662 38954 55532
60653 63696 76642 76871 84260
4th Prize Rs.200/-
1409 1624 2767 4704 5908 7826 8520
8620 9459 9725
5th Prize Rs.100/-
0800 0836 3093 3207 4871 5183 6087
6371 7621 7944
6th Prize Rs.50/-
0160 1945 2747 4153 5445 7127 8960
0216 2034 2877 4220 5641 7143 9001
0223 2051 2929 4279 5738 7159 9223
0260 2096 3065 4357 5844 7254 9288
0324 2098 3088 4432 5856 7406 9387
0582 2176 3091 4571 6089 7425 9423
1214 2217 3130 4691 6152 7606 9531
1273 2225 3261 4694 6181 7669 9591
1296 2292 3308 4720 6582 7784 9831
1350 2418 3390 4823 6590 8103 9836
1489 2521 3627 4892 6647 8424
1535 2539 3663 4930 6940 8468
1547 2612 3837 4964 6957 8587
1755 2718 3872 5034 7052 8693
1937 2739 3920 5258 7068 8764

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:21/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 378203
2nd Prize Rs.7000/- 27825
3rd Prize Rs.3500/-
10201 18466 20420 29047 40594
44700 60975 75670 87974 90775
4th Prize Rs.200/-
0247 1663 2087 2517 2652 2907 4147
4614 6622 8207
5th Prize Rs.100/-
1661 2665 6852 7367 7875 7973 7989
8823 9533 9823
6th Prize Rs.50/-
0198 1831 3487 5004 6673 8037 9230
0352 2121 3503 5204 6750 8233 9307
0481 2235 3684 5298 6779 8273 9312
0499 2332 3851 5329 7024 8307 9538
0560 2394 3940 5397 7058 8605 9544
0621 2436 3954 5478 7268 8636 9596
0653 2545 4048 5549 7285 8730 9773
0833 2603 4615 5805 7311 8777 9812
0883 2613 4642 5839 7338 8804 9846
1005 2664 4685 5840 7410 8828 9890
1011 2700 4730 5893 7427 9013
1126 2947 4778 5985 7817 9017
1185 3121 4824 6086 7871 9026
1404 3304 4875 6503 7978 9039
1567 3458 4963 6551 8035 9135

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 776575
2nd Prize Rs.7000/- 13126
3rd Prize Rs.3500/-
07282 08616 10273 18844 32197
41067 60196 69127 74086 78286
4th Prize Rs.200/-
0451 1616 2006 2392 5352 6213 6986
7210 7501 8187
5th Prize Rs.100/-
0814 1907 2298 2326 2700 3114 4600
6632 9025 9915
6th Prize Rs.50/-
0133 1332 2684 4246 6053 7534 9087
0191 1426 2718 4456 6124 7605 9260
0258 1485 2916 4526 6157 7614 9319
0298 1747 3104 4690 6400 7786 9433
0394 1749 3218 4819 6555 7835 9458
0447 1861 3222 4905 6566 7910 9540
0455 2032 3306 5019 6580 8042 9591
0738 2050 3345 5209 6760 8159 9646
0818 2084 3420 5466 6823 8184 9701
0974 2183 3700 5478 6826 8254 9805
0976 2365 3823 5666 6875 8335
1050 2433 3915 5716 6929 8481
1051 2565 3918 5794 6956 8677
1152 2573 3962 5940 6984 8820
1282 2631 4139 5994 7148 8934

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 951104
2nd Prize Rs.7000/- 54143
3rd Prize Rs.3500/-
08958 19199 31480 49993 53444
67985 69445 78376 91163 92524
4th Prize Rs.200/-
1128 1145 2782 3580 4467 4568 6633
7447 7945 9335
5th Prize Rs.100/-
0854 2728 3809 4134 5588 7034 7429
7596 8166 9433
6th Prize Rs.50/-
0069 1674 3050 4934 6138 7538 8825
0209 1806 3134 4999 6167 7547 8834
0328 1920 3162 5059 6202 7735 9250
0335 2056 3252 5238 6487 7760 9298
0591 2091 3352 5328 6593 7792 9330
0650 2243 3620 5367 6763 7802 9383
0757 2384 3702 5617 6960 7874 9529
0853 2392 3902 5660 7040 7920 9650
0855 2422 3936 5684 7191 7925 9704
0937 2523 4021 5718 7217 8002 9878
1135 2625 4030 5766 7243 8429
1267 2812 4069 5906 7276 8438
1342 2871 4254 5950 7399 8579
1357 2933 4588 6005 7423 8591
1579 3045 4791 6048 7503 8745

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139930
2nd Prize Rs.7000/- 21300
3rd Prize Rs.3500/-
04732 34414 35935 51099 59534
80096 82842 86777 92412 96320
4th Prize Rs.200/-
0737 0738 2349 3026 3342 3829 4461
4900 7988 8765
5th Prize Rs.100/-
0516 0801 0872 0893 1427 3518 3877
7798 8650 9954
6th Prize Rs.50/-
0139 1475 2777 4906 6783 8330 9255
0203 1576 2823 4948 6815 8434 9277
0444 1644 3316 4989 7006 8469 9364
0697 1781 3350 5340 7126 8480 9437
0712 1790 3385 5353 7175 8550 9506
0722 2137 3571 5409 7232 8606 9512
0762 2227 3920 5423 7422 8664 9572
0871 2253 4121 5536 7518 8755 9696
0916 2288 4330 5714 7843 8954 9735
0975 2291 4391 5775 7844 8994 9849
0978 2315 4454 5899 8066 9020
0979 2343 4462 6023 8125 9047
1064 2482 4494 6184 8223 9120
1358 2565 4661 6253 8244 9178
1446 2730 4784 6629 8250 9192

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 415349
2nd Prize Rs.7000/- 85562
3rd Prize Rs.3500/-
00671 11429 16679 23621 27590
28126 30408 50739 66790 76688
4th Prize Rs.200/-
0381 0448 0879 2962 5394 6466 8006
8282 8732 9916
5th Prize Rs.100/-
0803 2686 3532 4142 6053 6689 7180
7213 8375 8643
6th Prize Rs.50/-
0173 1034 2134 3546 6304 7688 8951
0188 1040 2277 3623 6488 7968 8992
0190 1208 2296 3919 6492 7999 9074
0200 1370 2355 4280 6512 8028 9191
0384 1484 2511 4453 6606 8056 9218
0442 1571 2512 4515 6718 8075 9321
0477 1585 2556 4879 6723 8090 9573
0506 1610 2587 4981 6796 8217 9624
0563 1730 2594 5017 6802 8285 9840
0668 1810 2627 5100 6809 8386 9888
0692 1820 2724 5117 6859 8387
0809 1839 2926 5302 6873 8393
0861 1897 2991 5325 7019 8435
0899 1929 3387 5417 7033 8780
0905 2065 3405 5445 7599 8936

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 574359
2nd Prize Rs.7000/- 29337
3rd Prize Rs.3500/-
13736 17983 23998 33627 36594
38556 44809 48826 90469 97852
4th Prize Rs.200/-
0407 0477 2879 4989 6288 6617 7854
9257 9534 9973
5th Prize Rs.100/-
1066 1875 1904 4404 7150 7202 7261
8260 9115 9940
6th Prize Rs.50/-
0013 1978 3846 5657 6843 8036 9446
0082 2363 3913 5728 7001 8104 9527
0155 2356 3936 5771 7007 8111 9596
0163 2558 3971 5885 7031 8372 9735
0237 2628 4632 5888 7059 8460 9772
0365 2638 4696 5892 7098 8842 9789
0636 2642 4733 5906 7113 8860 9853
0701 2680 4874 6238 7199 8883 9933
0875 2723 4916 6314 7361 8897 9951
1494 2748 4976 6437 7384 8906 9972
1649 2961 5225 6458 7757 9031
1701 3261 5228 6484 7798 9167
1742 3489 5364 6667 7875 9268
1846 3648 5526 6677 7958 9376
1895 3688 5587 6836 7975 9387

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 823551
2nd Prize Rs.7000/- 43487
3rd Prize Rs.3500/-
06140 10214 20586 24159 30521
35932 42712 55741 73944 98463
4th Prize Rs.200/-
0676 1449 2282 3076 6239 6538 6935
7757 7947 9681
5th Prize Rs.100/-
0771 1288 1698 2540 3959 5670 6288
7613 7748 9531
6th Prize Rs.50/-
0127 1306 3113 4416 5674 6915 8930
0235 1542 3307 4421 5744 7098 8949
0265 1600 3350 4651 5786 7313 9004
0343 1689 3713 4675 5827 7356 9068
0484 2222 3740 4688 5842 7400 9184
0535 2240 3837 4864 6064 7472 9422
0568 2429 3839 4987 6110 7574 9575
0575 2457 3919 5068 6349 7662 9654
0615 2472 4083 5082 6357 7872 9742
0906 2609 4085 5277 6380 7962 9760
0979 2835 4172 5352 6587 8172
0996 2851 4183 5386 6673 8253
1071 2877 4263 5435 6693 8572
1148 2985 4284 5554 6695 8784
1241 3109 4363 5588 6862 8889

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 536504
2nd Prize Rs.7000/- 74914
3rd Prize Rs.3500/-
03676 04361 06700 08341 17153
23226 43542 61937 62384 90141
4th Prize Rs.200/-
2430 3136 4059 5815 6606 7388 7882
8069 8547 9979
5th Prize Rs.100/-
0954 1299 4131 4502 4774 6663 6738
8001 9070 9753
6th Prize Rs.50/-
0076 1176 2420 3707 5209 6759 8747
0099 1439 2527 3959 5417 7029 8808
0194 1533 2619 3986 5426 7121 9373
0302 1541 2633 4158 5496 7156 9503
0404 1732 2826 4196 5668 7238 9545
0433 1800 2838 4416 5848 7279 9629
0502 1870 2872 4478 6011 7485 9688
0514 1956 2945 4496 6019 7563 9721
0566 1972 2995 4554 6034 7690 9784
0606 2097 3097 4566 6265 8086 9940
0627 2114 3274 4605 6365 8133
0724 2130 3376 4614 6425 8217
0789 2330 3463 4889 6617 8273
0945 2365 3465 5045 6728 8348
1139 2381 3507 5089 6735 8447

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 742815
2nd Prize Rs.7000/- 97525
3rd Prize Rs.3500/-
18761 29533 31119 42143 53335
53526 64424 64725 75925 86685
4th Prize Rs.200/-
1225 1712 3361 3689 5414 7357 7577
8193 8803 9880
5th Prize Rs.100/-
0075 0682 4105 5826 6149 6240 6701
7931 8257 9325
6th Prize Rs.50/-
0094 1904 3399 4945 6869 7923 9218
0169 2239 3486 5043 6876 8064 9410
0316 2242 3588 5050 6941 8363 9571
0330 2273 4000 5213 7012 8457 9588
0431 2436 4013 5313 7077 8475 9654
0652 2527 4088 5518 7150 8499 9724
0758 2550 4102 5618 7232 8505 9806
0957 2652 4152 5673 7278 8526 9821
0989 2745 4169 5731 7379 8530 9897
1104 2757 4180 5732 7554 8630 9903
1291 2781 4222 5738 7629 8647
1340 2885 4247 6570 7737 8763
1468 2892 4509 6665 7798 8765
1507 3271 4630 6697 7825 8922
1608 3308 4707 6810 7877 9062

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139705
2nd Prize Rs.7000/- 63844
3rd Prize Rs.3500/-
17333 28308 39465 39814 41794
52689 63537 74803 85749 96531
4th Prize Rs.200/-
0675 1385 1432 2521 2530 2985 3386
4981 6448 7919
5th Prize Rs.100/-
0794 1610 1664 2292 2293 2515 3557
4253 4788 6880
6th Prize Rs.50/-
0010 1768 3034 4463 6144 7501 8924
0063 1785 3228 4470 6169 7619 9302
0408 1836 3414 4489 6193 7669 9340
0412 1950 3512 4533 6374 7694 9341
0437 1980 3564 4682 6489 7718 9362
0587 2037 3571 4943 6700 7746 9525
0872 2331 3943 4988 6702 7963 9646
0925 2386 3964 4993 6921 8060 9653
0955 2408 3975 5100 7004 8112 9724
1030 2563 3992 5142 7017 8132 9795
1183 2565 4161 5318 7071 8392
1245 2629 4291 5402 7164 8413
1559 2670 4298 5646 7167 8438
1618 2676 4309 5966 7312 8466
1685 2969 4420 6120 7354 8579

# కార్పొరేట్ వసతులు

చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను, అసమానతలను తొలిగిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు, నేడు మొదటి విడుతలో రూ. 4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నాయన్నారు. పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు. నాడు, నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ. 11, 267కోట్లు అని తెలిపారు నాడు, నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు, నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజినీర్లు, సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కూల్‌ల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు.

నాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు, ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహిస్తారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్ట్ చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు. విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్. స్పోర్ట్స్ డ్రస్, మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు. స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరి తప్పని సరిగా అందివ్వాలన్నారు. పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు, ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్యయనం చేసే దిశలో శిక్షణ ఇవ్వాలన్నారు. 8, 9, 10 తరగతి విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైన పరిస్థితులుండాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలకు కచ్చితంగా దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకం మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందుల వలన కలిగే అనర్థాలు, ఇతర ప్రమాదాలపైన ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి 8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందిస్తామని, ఇందుకు కోసం రూ. 960కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఇది రూ. 200కోట్లు అదనమన్నారు. ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు. విద్యావిధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఉండాలన్నారు. ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు- మ్యాపింగ్, పాఠ్యంశాలవారిగా ఉపాధ్యా యులు, ఇంగ్లీషు బోధన, డిజిటల్ లెర్నింగ్, మండలానికి రెండు జూనియర్ కళాశాల ఏర్పాటు, పాఠశాల విద్య, మనబడి నాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సిఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు. సిఎం జగన్ నూతన విధాన ముసాయిదాకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను, అపిట్యూడ్ టెస్టు ప్రణాళికలను పరిశీలించారు. దశలవారిగా ఏర్పాటవుతున్న స్కూళ్లకు అనుగుణంగా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులను పెట్టే కార్యక్రమం జూలై2024 నాటికి పూర్తి కావాలన్నారు.

ప్రతి హైస్కూల్, హైస్కూల్ ప్లస్ స్కూళ్లన్ని కుడా సిబిఎస్ఇ అఫిలియేషన్‌లో ఉండాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతరపనులకు వినియోగించవద్దని సిఎం స్పష్టం చేసారు.

## గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ భేటీ

**విజయవాడ, జనవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అహ్మద్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మర్యాద పూర్వకంగ బేటీ అయ్యారు. ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా జనవరి25వ తేదిన నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరు అభ్యర్థించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతున్న అంశాలను పలు కార్యకలాపాలను మీనా గవర్నర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఓటర్లు తుది జాబితా విడుదలకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రణాళికను వివరించారు. గవర్నర్ జస్టిస్ నజీర్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ ఓటర్లు దినోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమానికి హాజరవుతానని గవర్నర్ తెలిపారు.

# షర్మిల లక్ష్యమా?

వచ్చారో అందరికి తెలుసునన్నారు. ఇదంతా చంద్రబాబు ఎత్తుగడే, చంద్రబాబు కుట్రలో చివరి అస్త్రంగా షర్మిలను ప్రయోగించారు. ఎపిలో కాంగ్రెస్ కనుమరుగైంది. టిడిపి వెంటిలేటరుపై ఉంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయన్నారు. చంద్రబాబు తన హయంలో ప్రజలకు ఏం చేసారో చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైఎస్ జగన్ రాజీ పడరు. కేంద్రంతో సఖ్యతగా ఉండి సీఎం జగన్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారన్నారు. చివరగా వైఎస్ తనయురాలిగా, వైఎస్ జగన్ చెల్లెలు షర్మిలను అభిమానిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా. 7.52, మృగశిర తె. 4.57
వ.ఉ. 9.43-11.23, దు.మ. 12.49-1.34
2) మ. 3.04-3.49
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ. 7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్ప ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మధ్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారు సిపిటి తప్పనిసరిగా పాస్ కావాలి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కారుణ్య (కాంపాసినేటివ్)నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారంతా కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు(సీపీటీ)లో తప్పనిసరిగా పాస్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గతంలోనే అమలు తెచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్యనియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా సీపీటీ పాస్ కావాల్సిందేనని సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. టైపిస్టు,లోయర్ డివిజన్ టైపిస్ట్, అప్పర్ డివిజన్ టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టులకు ఇంగ్లీషు, తెలుగు టైప్ రైటింగ్ పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలన్న అర్హతను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు పొందిన రెండేళ్లలోగా ఉద్యోగులు సీపీటీలో అర్హత సాధించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సీపీటీలో అర్హత సాధించిన తరువాతే సర్వీసును రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులో ప్రభుత్వ పేర్కొంది. ఈ నిబంధన ఎప్పటి నుంచో అమలవుతున్నా, ఇందుకు సంబంధించి తాజా ప్రభుత్వం మరొక ఉత్తర్వు జారీ చేసింది. నిజానికి ఉద్యోగ నియమకానికి ముందే ఈ పరీక్షను నిర్వహిస్తారు. సాధారణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారికి సీపీటీ కావాల్సి ఉంటుంది. పాలనా వ్యవహారాల్లో కంప్యూటర్ వినియోగం పెరిగిన తరువాత ప్రభుత్వం ఈ అంశాన్ని తప్పని సరి చేసింది. ఈ ఉత్తర్వులను తాజాగా అన్ని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు, జిల్లా కలెక్టర్లుకు సమాచారం కోసం పంపించింది.

# దొంగ ఓట్లకు అడ్డా తిరుపతి జిల్లా

## వాటిని తొలగించాలంటూ తెలుగుయువత వినూత్న నిరసన



ఆదివారం గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుయువత నాయకులు

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా నమోదు చేశారని, దొంగ ఓట్లతో వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని తెలుగుయువత నాయకులు మండిపడ్డారు. దొంగ ఓట్లు భారీగా నమోదు చేయడం, అడ్డదారిలో గెలవాలని చూడటాన్ని నిరసిస్తూ దొంగ ఓట్లు తొలగించాలనే డిమాండ్‌తో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నాయకుడు హేమంత్ రాయల్,రాష్ట్రఅధికారప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, లోకేష్ రాయల్, నవీన్, నాగరాజు, యుగంధర్, సురేష్, పవన్, రూపేష్, నాగేంద్ర, సాయితో కలసి తిరుపతిలోని గాంధీవిగ్రహం వద్ద ఆదివారం ఉదయం కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మాట్లాడుతూ దొంగ ఓట్లకు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతిజిల్లాను మార్చేశా రని, తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు కలసి 40వేలదొంగఓట్లు నమోదుచేయించారని, చంద్రగిరిలో లక్షఓట్లు నమోదు చేశారని ఆధారాలతో సహాఫిర్యాదు చేసినా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడంలేదని,విచారణ చేపట్టిన తరువాతే కొత్తఓటరు జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తిరుపతిలో వెంకన్నను కూడా దొంగఓట్లకు వాడుకోవడంసిగ్గుచేటన్నారు. కేంద్రఎన్నికల కమిషన్ తిరుపతి,చంద్రగిరిపై ప్రత్యేకదృష్టి సారించి, దొంగ ఓట్లు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం



## అయోధ్య రామయ్యసేవలో వెంకన్న ప్రథమసేవకుడు

### సాంప్రదాయదుస్తుల్లో ఆలయ సందర్శన

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** మరో హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవానికి కొన్నిగంటల ముందు తిరుమలతిరుపతిదేవస్థానం ప్రథమసేవకుడు భూమన కరుణాకర్‌రెడ్డి అయోధ్యకు చేరుకున్నారు. అక్కడ ఆయన ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామనామం, నామాలతో సాంప్రదాయబద్ధంగా అయోధ్య ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. శ్రీరామమందిరం వద్దకు చేరుకున్న ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డికి రామమందిర ట్రస్టు ప్రతినిధి సాధ్విరితంబరి సాదర స్వాగతం పలికారు. నేడు అయోధ్యలో జరిగే బాలరాముని విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొననున్నారు. ఆదివారం రామమందిరంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. కలియుగంలో తిరుమలలో స్వయంభువుగా శ్రీవేంకటేశ్వరస్వామి వెలిశారని, త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి శ్రీవేంకటేశ్వరస్వామి అని పేర్కొన్నారు. టిటిడి ఛైర్మన్‌గా ఉన్న తనకు రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనే అదృష్టం దక్కడం పూర్వజన్మసుకృతమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి సహకరించినవారికి, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న భక్తులందరికీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించారు. రామాలయం భక్తజనంతో విరాజిల్లాలని కరుణాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. నేటి ఉదయం జరిగే రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఇప్పటికే టిటిడి తయారు చేయించిన 25 గ్రాముల లక్ష లడ్డూలను స్వయంగా ఆయన ట్రస్టు ప్రతినిధులకు అందజేశారు.

# రాములోరి ప్రతిష్ఠ అంటే ఊరంతా పండుగే

## మేళతాళాల నడుమ ఇంటింటికి అక్షింతల పంపిణి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో రాముడి ప్రతిష్ట అంటే దేశంలోని ప్రతీ ఊరులోనూ పండుగ వాతావరణమే. సోమవారం అయోధ్య రామాలయంలో విగ్రహా ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో గత రెండు వారాలుగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ అయోధ్య రాములోరి అక్షింతలు ఇంటింటికి పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుంది. అల్లవరం మండలంలోనూ దాదాపు అన్ని గ్రామాల్లోనూ అక్షింతల పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేశారు. మండలంలోని సామంతకుర్రు గ్రామంలో అక్షింతల కళశాన్ని నెత్తిన పెట్టుకుని మేళతాళాల నడుమ గ్రామమంతా ఊరేగుతూ అక్షింతలు ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళలంతా సమిష్టిగా పాల్గొని శ్రీరామునిపై తమకున్న భక్తిని చాటుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆలయ నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో సాకార మవ్వటం తమ తరంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవం జరుగుతుండటం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. శ్రీరాముని జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడిస్తే ఎక్కడా ఏ ఇబ్బందులు రాకుండా సుఖ సంతోషాలతో జీవించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన పెద్దవీధి, చిన్నవీధి, గాంధీనగరం, చాకలిపాలెం ఇలా గ్రామమంతా అక్షింతలు పంచారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు గ్రామస్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతమని, ఆ మార్గంలో నడుస్తున్న వడిశలేరుకు చెందిన వల్లూరి సత్తిరాజును పలువురు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ భజే నారాయణ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ మావిరెడ్డి నెహ్రూ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామం వల్లూరి వారి వీధిలో ఉన్న రామాల



యం వద్ద సుమారు 50 ఏళ్ళుగా నిరంతర నామ స్మరణతో, కాషాయ వస్త్రధారణతో ఆనందమయంగా జీవిస్తున్న సత్తిరాజు ఆదర్శనీయుడన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణ కార్యక్రమానికి కరసేవకునిగా, ఇటుకలు ఊరేగింపులోనూ, అయోధ్య సేవలోనూ, స్థానిక రామాలయ సేవలోనూ, విశిష్టమైన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, సేవలందించిన సత్తిరాజును ఈనెల 22న అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా వడిశలేరులో రామాలయం వద్ద ఘనంగా సత్కరిస్తున్నట్లు మావిరెడ్డి నెహ్రూ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక భజన మండలి సభ్యులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## భక్తిసాగరంలో అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణంకోసం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 6వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు నిరవధికంగా సాగిన ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 18వ సర్గనుండి 21వ సర్గ వరకు నాలుగుసర్గాల్లో 199 శ్లోకాలు ,యోగ వాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 224 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు డాక్టర్ కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోకపారాయణం చేశారు. అఖండపారాయణంలో తిరుమల ధర్మగిరి వేదపాఠశాల,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు,ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, శాస్త్ర పండితులు,భక్తులు పాల్గొన్నారు. రామదాసు కీర్తనలు తిరుమలగిరులను పులకింపజేశాయి.

## పెళ్లికి ముందు వెంకన్న ఆశీస్సులతో సంతోషం

### తేజస్విని మనోజ్ఞ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ఇలవేల్పు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తన కెరీర్‌లో ఎంతో మార్పువచ్చిందని డివైన్ మిస్ ఎర్త్ఇండియా అవార్డు గ్రహీత తేజస్విని మనోజ్ఞ తెలిపారు. తన తొలి శుభలేఖను స్వామివారి ముందువుంచి ఆశీస్సులందుకున్నానన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆమె శుభలేఖను స్వామివారి హుండీలో వేశారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజంపేటలో శోభాయమానంగా శ్రీరామ శోభాయాత్ర

**రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త :** ధర్మస్వరూపుడైన శ్రీరామచంద్రుడు ఉదయించిన అయోధ్య నగరంలో భగవాన్ బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరపనున్న నేపథ్యంలో రాజంపేట పట్టణంలో ఆదివారం ఉదయం శ్రీరామ భక్తసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో రైల్వేకోడూరులోని శ్రీ వాసవిమాత వనము జమ్మిచెట్టు నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పాతబస్టాండు, ఆర్ అండ్ బి బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, నూనెవారిపల్లెరోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా తిరిగి వాసవీమాత వనానికి చేరుకుంది. పాతబస్టాండులో గల శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా నరహరి విచ్చేసిన భక్తాదులకు అన్న వితరణ గావించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు సుమేర్‌సింగ్ సోలంకి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, తెలుగుదేశంపార్టీ బాధ్యులు బత్యాల చెంగల్‌రాయులు, చమర్తి జగన్‌మోహన్ రాజు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు, బొల్లా శ్రీనివాసులు నాయుడు, జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, కార్యదర్శి రెడ్డయ్యరాజు, కోశాధికారి తుంగా వెంకటరమణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం గ్రంధే సత్యనారాయణగుప్తా, ఉపాధ్యక్షులు పబ్బిశెట్టి సుబ్రమణ్యం, తదితరులు శోభాయాత్రలో పాల్గొని సీతారాములకు పూజలు చేశారు.

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు శ్రీ రాఘవేంద్ర, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య వివాహ సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇస్కాన్, భక్తబృందం, శ్రీవారి భక్తసేవా సమితి ప్రతినిధులు, భగవాన్ గీతా సేవా సంఘం ప్రతినిధులు, సరస్వతీ విద్యామందిరం, విద్యార్థులు వివిధ భక్తబృందాలు, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, మహిళలు, రాజస్థానీ మార్వాడి సంఘం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శోభాయాత్ర ఆద్యంతం శ్రీరామ నామస్మరణలు, కోలాటాలు, ఆనంద్ ఆర్ట్స్, శివాజి ఆర్ట్స్ వారి కర్రసాము, భక్తబృంద హరినామ సంకీర్తనలు, గోవిందనామ స్మరణలు, జానపద గేయాలు, భక్తి గీతాలతో అత్యంత వైభవంగా జరిగింది.

## రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది

### వైఎస్సార్సీ మాటల ప్రభుత్వమే..చేతల ప్రభుత్వం కాదు

### బిజెపి, జనసేన పొత్తు కొనసాగుతుంది

### తెలుగుదేశం పార్టీతో పొత్తు అధిష్టానం చూసుకుంటుంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని చేతల ప్రభుత్వం కాదని, ప్రజల జీవితాలతో అడుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ అరోపించారు. నంద్యాలలో జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనరు అభిరుచి మధు అధ్వర్యంలో సౌజన్య ఫంక్షన్‌హాల్‌లో శక్తి కేంద్ర ప్రముఖులు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో టిడిపి వైసీపీ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టిపెట్టి ప్రపంచ దేశాలు మనవైపు చూసేవిధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేశారన్నారు.

# లోక సంక్షేమార్థం సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సూర్యోపాసనను పండితులు నిర్వహించారు. సూర్యనమస్కారాలతో ప్రారంభమై, అరుణ పారాయణ, ద్వాదశ సూర్యోపాసన, ఆదిత్య హృదయం పఠిస్తూ దినకరుని పూజించారు.

**నిత్య అన్నదాన విరాళం:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు కడప జిల్లా యర్రగుంట్ల మహాత్మానగర్‌కు చెందిన సుధామల వెంకటరెడ్డి, వరలక్ష్మి'లు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్యకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవల్లో యధావిధిగా నిర్వర్తించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నిత్య ఆర్జిత సేవల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. అలాగే ధర్మపదం వేదికపై నృత్య ఆచార్య శ్రీ భాగవతుల శ్రీనివాస్ శర్మ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించారు. వీరిని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు అభినందించి ప్రోత్సహించారు.



ధర్మపదం వేదికపై నృత్యకళాకారులను అభినందిస్తున్న పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు


# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతల స్వీకరణ

### బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ పాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించాలి

### అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను అదనపు స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేయాలి

### స్వాగతం పలుకుతున్న సమస్యలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కొత్త డిఆర్ఎంగా నియమితులైన వినీత్ సింగ్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముం దున్న పరిష్కరించ వలసిన అనేక సమస్యలు ఆయన రాకకై ఎదురు చూస్తున్నాయి. డివిజన్ లోని గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మ ధ్య నూతన రైలు మా ర్గం మీదు గా ఇప్ప టికే పలు రైళ్లను నడు పు తున్నా రు.



డిఆర్ఎం కార్యాలయం

ముఖ్యంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం అమరావతి రాజధాని అయ్యాక, విజయవాడ వెళ్లేప్రయాణికుల సంఖ్య గతంలో కంటే అధి కంగా పెరిగింది. దీంతో ఈ మార్గంలో తగినన్ని రైళ్లులేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రిజర్వేషన్‌లు చేసుకున్నా కూడా ఫలితం శూన్యం. దీనికి పరిష్కారం, కోవిడ్-19 మహమ్మారితో రద్దు చేసిన బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగ ళూరు కంటోన్‌మెంట్‌ల మధ్య తిరిగిన నెంబర్ 57333/34 పాసింజర్ రైలు సర్వీసులను తక్షణం పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12 నుంచి నర్సాపూర్ వరకు పొడిగించారు. అసలే చాలీచాలని బోగీలతో నెట్టుకొస్తున్న అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులకు మూలిగే నక్క మీద తాటి పండు పడిన చందంగా తయారైంది. గతంలో గేజ్ మార్పిడికి ముందు అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు గుంతకల్లులో ఫస్ట్ క్లాస్ బోగీ ఒకటి, రెండు స్లీపర్, రెండు జనరల్ బోగీలతోపాటు, మరో ఎస్ఎల్ఆర్ బోగీలను జత చేసేవారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు గుంతకల్లు- నర్సాపూర్-గుంతకల్లు మధ్య అదనంగా మరో 05 స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను జత చేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు రెవెన్యూ లభిస్తుంది. గుంతకల్లు పట్టణం మీదు గా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయా ణికుల, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గుత్తి-రేణిగుంట, గుత్తి-ధర్మవరం వైపు వెళ్లే రైళ్లను గుత్తి-పెండ ేకల్లు మీదుగా మళ్లించిన రైళ్లను గుంతకల్లు డివిజనల్ కేంద్రం మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు

**రైల్వే ఆసుపత్రి సమస్యలు :** స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నెలకొన్న అనేక సమస్యలు రైల్వే కుటుంబాలకు తీవ్రంగా వేదిస్తున్నాయి. సిబ్బంది కొరతతో ఇటు ఆసుపత్రి వర్గాలు, రైల్వే కుటుంబాలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు.


## డిప్యూటీ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ కార్యాలయం (ఎన్ఎస్ఇఎల్)

3వ అంతస్తు, ఎంపిఐడి బ్రాంచ్, పాత కస్టమ్ హౌస్, ముంబయి-400 001

### ఆన్‌లైన్ వేలం కోసం విక్రయ ప్రకటన

మహారాష్ట్ర ప్రొటెక్షన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆఫ్ డిపాజిటర్స్ (ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో) చట్టం, 1999 (ఎంపిఐడి చట్టం) కింద మహారాష్ట్ర ప్రభుత్వం యొక్క ఎటాచ్‌మెంట్‌కి అనుగుణంగా మరియు గౌరవ ఎంపిఐడి కోర్టు యొక్క నిర్దేశనల ప్రకారం, **కాంపిటెంట్ అథారిటీ** (ఇకపై "సిఏ"గా ప్రస్తావించడమైనది) **క్వికర్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌ని** (ఇకపై "ఏజెన్సీ"గా ప్రస్తావించడమైనది) వినియోగించింది, ఎటాచ్ చేసిన మరియు **"as is where is and whatever there is basis"** ఈ-వేలం ద్వారా సంపూర్ణం చేయబడిన ప్రాపర్టీల విక్రయంలో సహాయపడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నియమించింది.
ప్రాపర్టీల విక్రయం కొరకు ఈ కింద పట్టికలో పేర్కొన్న విధంగా ప్రతి ప్రాపర్టీకి ధరావతు సొమ్ముగా బిడ్ డిపాజిట్‌తో పాటు ఇఎఫ్‌టి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలసిందిగా బిడ్‌లో పాల్గొనదలచినవారి నుంచి "సిఏ" ఇందుమూలంగా బిడ్‌లు ఆహ్వానిస్తోంది:

**ప్రాపర్టీ గురించిన వివరాలు క్లుప్తంగా:**

ఆంధ్రప్రదేశ్

| క్ర. సంఖ్య | ప్రాంతం | చిరునామా | విస్తీర్ణం | ధరావతు సొమ్ము (రూ.ల్లో) | ఇఎండిని సమర్పించడానికి ఆఖరి తేదీ | వేలం వేయబడే తేదీ | రిజర్వ్ ధర (రూ.ల్లో) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆంధ్ర ప్రదేశ్ | ఎన్‌సిఎస్ షుగర్స్ (నెల్లూరు) లిమిటెడ్, కర్మాగారం మరియుభూమి ఉన్న ప్రాంతం ప్రభగిరి పట్నం, నెల్లూరు జిల్లా, ఎ.పి | 179 ఎకరాలు | 56,40,000/- | 21 ఫిబ్రవరి 2024 సాయంత్రం 5.00 గంటల లోపు | 23 ఫిబ్రవరి, 2024న ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు | 5,64,00,000/- |

ఇఎండి మరియు రెమిటెన్స్, ఇన్‌స్పెక్షన్ తేదీ, వేలం సమయం, సంబంధిత కోర్టుల ఉత్తర్వులు మొదలైన వాటితో పాటు ప్రాపర్టీల పూర్తి వివరాలు క్వికర్ రియాల్టీ వెబ్‌సైట్ **www.quikrrealty.com**లో లభిస్తాయి.
1. బిడ్‌లో పాల్గొనదలచిన వారిని క్వికర్ రియాల్టీ వెబ్‌సైట్ www.quikrrealty.comలో ఇవ్వబడిన సవివరమైన నియమ నిబంధనలను చదవవలసిందిగా కోరడమైనది.
2. బిడ్‌లో పాల్గొనదలచి, సహాయం అవసరమైన వారు క్వికర్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌ని ఈ-మెయిల్ ఐడి: **auctions@quikrrealty.com** ద్వారా లేదా సంప్రదింపు నం. **+91 9176197676**లో సంప్రదించవచ్చు.
3. విక్రయం ఎంపిఐడి కోర్టు ఉత్తర్వులకు లోబడి ఉంటుంది.

స్థలం: ముంబయి
తేదీ: 22 జనవరి 2024

డిప్యూటీ కలెక్టర్ మరియు
కాంపిటెంట్ అథారిటీ (ఎన్ఎస్ఇఎల్)
ముంబయి

వార్త

ఇతరుల సంపాదనను అక్రమంగా ఆశించేవారు నికృష్టులు. తన సంపాదనను అనుభవించేవారు శ్రేష్టులు.

-సోక్రటీస్

# రగులుతున్న సరిహద్దు మంటలు!

ప్రపంచంలో ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలిస్తామని చెపుతున్న దేశాలకు సరిహద్దు చొరబాట్లు, మిలిటెంట్ దాడులు నిరంతరం తప్పని పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఒకప్పుడు తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని, ఉగ్రవాదులు అంటూ ఎవరూలేరని భీరాలు పోయిన దేశంఇప్పుడు విచిత్రంగా పొరుగుననే ఉన్న మరో అగ్రరాజ్యం నుంచి భీకర దాడులు ఎదుర్కొంటున్నది. దాయాది పాకిస్థాన్‌కు అటు ఇరాన్‌నుంచి వస్తున్న దాడులు ఇప్పుడు కంటిమీద కునుకులేకుండాచేస్తున్నాయి. తమ దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన వేర్పాటువాద, తిరుగుబాటు గ్రూప్ జైష్ అల్ అదిల్ పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్ కేంద్రంగా తమపై దాడులు చేస్తున్నదని పక్కనేఉన్న ఇరాన్ ఆరోపిస్తోంది. అక్కడితో ఆగకుండా ఆ మిలిటెంట్ గ్రూపునే లక్ష్యంగా చేసుకుని తాము దాడులుచేయక తప్పదని కూడా ఇరాన్ హెచ్చరించింది. ఈహఠాత్పరిణామానికి ఒకింత విస్తుపోయిన పాకిస్థాన్ తేరుకుని మళ్లీ ప్రతీకారదాడులకు పాల్పడింది. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా పాక్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్ర గూపులనే టార్గెట్ చేసుకుని దాడులుచేసామంటూ జరిపిన దాడుల్లో సుమారు తొమ్మిదిమంది హతులయ్యారు. ఉగ్రవాదాన్ని అరికట్టే నెపంతో ఈ దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాయి. ఇక్కడితో ఈ పరిస్థితి ఆగుతుందా అంతే స్పష్టంగా చెప్పలేని పరిస్థితులున్నాయి. పరస్పర దాడులతో ఈ మంటలు చల్లారడంలేదు. పాకిస్థాన్, ఇరాన్‌లమధ్య సుమారు వెయ్యికిలోమీటర్లమేర సరిహద్దు ఉంది. ఇక పాక్‌ప్రావిన్స్‌ల్లో అతిపెద్దదైన బెలూచిస్తాన్‌ప్రావిన్స్ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైంది. భారత్ పాక్ విభజనసమయంలో తమను బలవంతంగా పాక్‌లో విలీనంచేసారని, ఎప్పటికైనా తాము భారత్‌తోనే కలిసుంటామని తిరుగుబాటు, ఉద్యమాలు చేస్తూనేఉంది. అయితే వారి స్వేచ్ఛాఉద్యమంపై పాకిస్థాన్ మిలిటరీ అణిచివేత కొనసాగిస్తోంది. ప్రభుత్వాలు మారినా ఈ అణిచివేత ఎక్కడా తగ్గడంలేదు. ఓవక్క తమది కాని జమ్ముకాశ్మీర్‌పై అంతర్జాతీయవేదికలపైకూడా జోక్యం చేసుకుంటున్న పాకిస్థాన్‌కు ఇప్పుడు ఇరాన్ దాడులతో బుద్ధిమారింది. బుద్ధిమాంద్యం తగ్గిందనే భావించాలి. తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లయింది. ఉగ్రవాద గ్రూపులు పాకిస్థాన్ స్థావరంగా చేసుకుని ఉన్నాయన్న అంశం మరోసారి రూఢీఅయింది. అమెరికాకు వ్యతిరేకంగా నిలిచే ఏ దేశానికైనా పెద్దన్నగా నిలుస్తామనిముందుకువచ్చే చైనా రెండుదేశాలమధ్య తాజాగా జోక్యంచేసుకుంది. మధ్యవర్తిత్వం చేస్తామని ఉద్రిక్తతలను సడలిస్తామంటూ ముందుకువచ్చింది. అగ్రరాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటివి ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని చెపుతూ వచ్చాయి. చైనా మరో అడుగు ముందుకేసి మధ్యవర్తిత్వం పాటపాడుతోంది. ఇప్పుడుఈ ఇరుదేశాల్లో ఉన్న ఉద్రిక్తతలు మధ్యప్రాచ్య దేశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు. ఇదిలాఉంటే రెండుదేశాలమధ్య కూడా శాంతియుత వాతావరణం ఇప్పట్లో నెలకొనే పరిస్థితులు కూడా కనిపించడంలేదు. పాక్ దాడులకుప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ ఛాందసవాదులు అక్కడి సర్కారుపై ఒత్తిడిని మరింతపెంచే అవకాశం ఉంది. ఈ సమయంలో బెలూచిస్తాన్ ప్రాంతంలోని మిలిటెంట్‌గ్రూపులుమరోసారి కీలకంగా మారతాయి. రెండుదేశాలకు కూడా తిరుగుబాటు సంస్థ ఉగ్రసంస్థగా భావిస్తున్న జైష్ అల్ అదిల్ నుంచి తీవ్రస్థాయి ముప్పు ఎదురవుతుందనే పేర్కొంటున్నాయి. అందుకే ఇదే అవకాశంగా తీసుకుని రెండుదేశాలు పరస్పరదాడులకు పూనుకుంటున్నాయి. ఇవి ఆయాదేశాల భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని మాత్రం గ్రహించడం లేదు. మరోపక్క ఇరాన్‌పై హమాస్, హిజ్బుల్లా, హౌతీ తిరుగుబాటుదారుల నుంచి కూడా ఒత్తిడిపెరిగిందని, అందుకే జైష్‌అల్‌అదిల్‌ను నిర్మూలించే లక్ష్యంతో వాటి స్థావరాలు పొరుగుదేశంలో ఎక్కడఉన్నా తిరుగుబాటుకు ఉపక్రమిస్తున్నట్లు అంతర్జాతీయ పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం కూడా లేకపోలేదు. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా ఉన్నఈసంస్థ సునీముస్లింల హక్కులపరిరక్షణకు కృషిచేస్తోంది. పాక్‌కు సరిహద్దుగా ఉన్న ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్, పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్, అప్ఘనిస్తాన్‌లోని నిమ్రుజ్, హెల్మండ్‌ప్రాంతాల్లోనే ఎక్కువ మిలిటెంట్ కార్యకలాపాలుంటున్నాయన్నది నిర్వివాదాంశం. తాజాగా పాక్ జరిపినదాడులు ఇరాన్‌లోని బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, బెలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ స్థావరాలపైనేనని చెప్పుకుంటుంటే, ఇరాన్ మాత్రం పాక్ స్థావరంగా ఉన్న జైష్‌అల్ అదిల్‌సంస్థ టార్గెట్‌గా దాడులు చేసినట్లు సమర్థించుకుంది. ఈసంస్థ ఆధ్వర్యంలోనే2005లో ఇరాన్ మాజీఅధ్యక్షుడు మహ్మద్ అహ్మదీ నెజాద్‌పై దాడులు జరిగాయని ఇరాన్‌వాదిస్తోంది. 2009లో జైష్ అల్ అదిల్ అధినేత అబ్దుల్‌మాలిక్‌రెగిని అరెస్టు చేసింది. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుమరింతగా పెరిగాయని ప్రస్తుతం జరిగిన దాడులకు కేంద్ర బిందువు రెగేని అరెస్టుచేయడమేనని తేలిపోయింది. ఈదాడులను బట్టిచూస్తుంటే పాకిస్థాన్ ఇప్పుడు ఉగ్రస్థావరాలకుకేంద్రంగా మారిపోయిందని స్పష్టంగాతెలుస్తోంది. జైషేమహ్మద్, లష్కరేతాయిబావంటి సంస్థలతోపాటు ఇతరకీలకసంస్థలు కూడా పనిచేస్తున్నాయి. ఇరాన్ వంటిదేశం నుంచే దాడులను ఎదుర్కొంటున్నదంటే బెలూచిస్తాన్ కేంద్రంగా ఇంకెన్ని స్థావరాలున్నాయోనన్న ఆందోళన కూడా ఇతర దేశాల నుంచి వ్యక్తమవుతోంది. ఈక్రమంలోనే ఈ రెండుదేశాలను శాంతిపచేయకపోతే భవిష్యత్తులో ఈమంటలు మరింతగా రగులుకుంటూనే ఉంటాయి. ఈప్రభావం చమురువాణిజ్యంపై అత్యధికంగా చూపిస్తుందని నిష్కర్షగా చెప్పుకోవచ్చు.

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



వివేకానంద

## ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో సమ్మక్కసారక్క మహాజాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండునెలల్లో ఈజాతరప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాలకోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారులనిర్మాణం, విద్యుత్‌సౌకర్యాలు, మంచి నీటి వసతులు, ఇంకా చాలాపనులుపూర్తి కావాల్సి ఉంది. కావునాఅధికారులు వీలైనంత త్వరగా అన్నిపనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామజిల్లా

### వృద్ధాశ్రమాలను నెలకొల్పాలి

**ప్రభుత్వం** ప్రతిజిల్లాలో వృద్ధాశ్రమాలనునెలకొల్పాలి. వృద్ధాప్యం రెండవ బాల్యం అంటారు. వారికి సేవ చేయడానికి 24 గంటలూ అటెండర్లు ఉండాలి. నామమాత్రపు ఫీజు కొన్ని, మరీ పేదవారికి అసలు ఫీజు లేకుండా చూడాలి. బాగా పెన్షన్ వచ్చేవారిపై ప్రైవేట్ వ్యక్తులు కన్నేశారు. చాలా వృద్ధాశ్రమాలు కార్పొరేట్‌స్థాయిలో నడుస్తున్నాయి. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదో వ్యాపారం అయింది. చాలా ప్రైవేట్ వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయి. వీటి మీద ప్రభుత్వ నిఘా లేదు. అందిన కాడికి దోచేస్తున్నారు. కొందరు పిల్లలు విదేశాల్లో బాగా గడిస్తున్నారు. వారు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారు.

-కె.శశికళ, విశాఖపట్నం

### పోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయాలి

**జోగుళాంబ** గద్వాల జిల్లాలో ఉన్న శాంతినగర్ పోస్టాఫీస్‌ను పూర్తిస్థాయిలో కంప్యూటీకరణచేయాలి. కంప్యూటీకరణ లేని కారణంగా కొన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. శాంతినగర్ మున్సిపాలిటీగా మారి మంచివ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ చాలా విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. ఈపోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయడం వల్ల మరిన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

-అరుణసాగర్, హైదరాబాద్

### ఆధార్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**రాష్ట్రంలో** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల నేపథ్యంలో ఆధార్ కార్డుల్లో వివరాల మార్పుకై ప్రజలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కష్టంచేస్తే కానీ కడుపు నిండని పేద ప్రజలు ప్రతిరోజూ ఆధార్‌కేంద్రం దగ్గరపనులు పోగొట్టుకుని రోజుల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. సరిపడా కేంద్రాలు లేకపోవడం ఒక్కొక్క చోట రోజుకు 100 టోకెన్లు మాత్రమే ఇస్తుండడంతో తెల్లవారు జామునుంచి ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో 20వేల జనాభా ఉన్న మునిసిపాలిటీతోపాటు చుట్టుపక్కల అన్ని గ్రామాలకు రెండుఆధార్ కేంద్రాలు ఉండడం చాలా ఆశ్చర్యకరం కలిగిస్తుంది. ఒక్కొక్క రోజు సర్వర్‌పనిచేయకపోవడంవల్ల ప్రజలకు చాలాఇబ్బందిగా ఉంది.

-బలుపాల సుధాకర్, వనపర్తి జిల్లా

### పెరుగుతున్న దొంగతనాలు

**ఈమధ్యకాలంలో** రాష్ట్రవ్యాప్తంగా దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తూ హల్‌చల్ చేస్తున్నారు. సిసి కెమెరాలు వంటి టెక్నాలజీ మెండుగా గల అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినాపోలీసువారు దొంగతనాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి, నిత్యం పికెటింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యంగా నగరాల్లో రోజురోజుకుదొంగతనాలు శృతిమించిపోతున్నాయి. అదే విధంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఏదైనా పనిమీద పక్క ఊర్లకో, వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు తమకు చెబితే ఆ ఇళ్లపై నిఘా పెడతామని పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఒకవైపు హెచ్చరిస్తున్నప్పటికీ వారిమాటలు పెడచెవిన పెట్టడంతోప్రజలు అందుకు భారీమూల్యం చెల్లించాల్సి వస్తున్నది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రజల కోసం పనిచేయాలి

**ఏ పార్టీ** అయినా ప్రజలకోసం పనిచేయాలి. కులాలవారీగా మనుషులను విడగొట్టి వారి ఓటుబ్యాంకులను పదిలంగా కాపాడుకోవడం కోసం కాదు. ఈ లోకంలో కులాలు, మతాలు మానవ కల్పితాలు. మత మార్పిడులు అంగీకరిస్తున్న రాజ్యాంగం కుల మార్పిడులు కూడా అంగీకరించాలి. ఈ లోకంలో రెండే కులాలు ఉన్నాయి. ఒకటి ఉన్నవాడు, రెండు లేనివాడు. ఉన్నవాడికి అవసరం లేనివి లేనివాడికి అవసరంమవుతాయి. ఆహారం, విద్య, వైద్యం, వృద్ధాప్యంలో ఆసరా వగైరా లేనివాళ్లకి ఇవ్వాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ప్రత్యేక బడ్జెట్లే రైతు ఆత్మహత్యలకు పరిష్కారం

**రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం, విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



పులిరాజు

గత మూడు రోజులుగా స్విట్జర్లాండ్ పర్యటనలో భాగంగా దావోసులో జరిగిన ప్రపంచ వార్షిక ఆర్థిక సదస్సు వేదికగా (వరల్డ్ ఎకనామిక్ ఫోరం డబ్ల్యుఈఎఫ్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదస్సులో మాట్లాడుతూ నేను రైతు బిడ్డను. వ్యవసాయం మా సంస్కృతి, కష్టపడి, చెమటోడ్చి పనిచేసే మానవ వనరులు మాకున్న పెద్ద ఆస్తి. సమాజానికి ఆహార ఉత్పత్తులు అందిస్తున్న రైతన్నకు ప్రపంచం అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్పొరేట్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులకు అధిక లాభాలు గడిస్తుంటే, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు ఎల్లక అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతకు కూడా లాభాలు లభించేలా చూస్తే 99 శాతం రైతు ఆత్మహత్యలు ఉండవని, కనీసం మద్దతు ధర కంటే అధికంగా, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మా ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మేము 'రైతు భరోసా' పేరుతో నగదు ఆర్థిక సాయం ఇస్తున్నామని అన్నారు. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఈ రైతు ఆత్మహత్యలు దేశానికి, సమాజానికి తలవంపని, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని, రైతుల ఆత్మహత్యలు మాకు పెద్ద సామాజిక సమస్యగా మారిందని, మా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, సరైన ఆదాయ భద్రత లేకపోవడంతో, బ్యాంకులు సరిగా రుణాలు అందించకపోవడంతో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ప్రపంచ దేశాలకు ఈ నిజాన్ని తెలియచేయడం బహుశా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఇది మొదటిసారి. మనదేశంలో ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా నాయకుడైనా వార్డు మెంబర్ నుంచి ప్రధాన మంత్రి వరకు దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఒప్పుకోవడానికి ఇష్టపడరు. దాదాపుగా లేవనే చెబుతుంటారు. మొదటిసారిగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో కుండబద్దలు కొట్టినట్లు మా దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని, ప్రపంచ దేశాలు రైతులకు అండగా నిలవాలని పిలుపునివ్వడం ఒక మంచి పరిణామం. ఈ మాట తన పదవీకాలం ఉన్నంతవరకు నిజాన్ని నిర్భయంగా చెబుతాడని ప్రజలు ఆశిస్తున్నారు. గత ప్రభుత్వం మంత్రులనుండి ముఖ్యమంత్రి వరకు కూడా రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో లేవని చాలా సందర్భాల్లో అన్నారు. అంతేకాకుండా ఆత్మహత్య చేసుకుంటున్న కొంత మంది రైతులు వ్యవసాయంలో వచ్చిన నష్టాలతో కాదు, కుటుంబ కలహాలతో, మద్యానికి బానిసై మాత్రమే ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పిన వారి చావులను అవహేళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని చెప్పడానికి కూడా ఇష్టపడని నాయకులు ఉన్న సమాజం మనది. ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన



రైతుల ఆత్మహత్యలు ఆగవు. దేశవ్యాప్తంగా వ్యవసాయ విధానంలో మార్పు వస్తే రైతులు ఆత్మహత్యలు ఉండవు. ఎన్‌సిఆర్‌బి రిపోర్టు ప్రకారం దేశవ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 3,97,540 మందిరైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టు తెలియచేసింది. తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 32,538 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రిపోర్టు తెలియచేస్తుంది. రైతుల ఆత్మహత్యలలో 1995 నుండి 2022 వరకు వరుసగా కింది రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థానాలలో ఉన్నాయి. పై రైతు ఆత్మహత్యలు కేవలం రికార్డుచేసిన ఆత్మహత్యలు మాత్రమే. ఇంకా రికార్డు కానీ రైతుల ఆత్మహత్యలు ఇంతకంటే ఎక్కువగా ఉంటాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. రైతులు అప్పుల్లో పుట్టి అప్పుల్లో చనిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక 'అడ్డికి పావు సేరు' లెక్కన అమ్ముకొని కనీసం పెట్టుబడులు కూడా రాక అటు ప్రభుత్వం, ఇటు ప్రకృతి కరుణించకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆదాయ భద్రత లేని ఏకైక వ్యక్తి రైతు మాత్రమే. కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రపు మద్దతు ధరలు ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. ఆ మద్దతు ధర శాస్త్రీయంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాల పైన ఆధారపడి రైతులు వారి పంటలు అమ్ముకుంటున్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం 18శాతం పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 11 శాతం మాత్రమే పంట రుణాలు ఇస్తున్నారు. ఆ కొద్దిపాటి పంట రుణాలు కూడా చిన్న, సన్నకారు రైతులకు అందడం లేదు. దేశంలో ప్రతి అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ప్రతిరోజు దాదాపు రెండువేల మంది వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. మిగతావారు లాభాలు వచ్చి కాదు ఉన్న ఊరు కన్నతల్లిదండ్రులను వదిలిపెట్టలేక సుమారు 40 శాతం మంది వ్యవసాయం ఇష్టం లేకున్నా చేస్తున్నారు. ఇప్పుడు వచ్చే యువతకైనా వ్యవసాయంపైన భరోసాతో పాటు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. దశాబ్దాల తరబడి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఆత్మహత్యలకు గల అసలు కారణాలు గుర్తించే దిశగా ఏ ప్రభుత్వాలు పనిచేయడం లేదు. ప్రభుత్వాలు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన వ్యవసాయ రంగంలో మార్పురాదు. వ్యవసాయ చట్టాలు వ్యవసాయ విధానంలో సమగ్రమైన మార్పులు వస్తేనే వ్యవసాయం సంక్షోభం నుండి బయటపడుతుంది. రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం, విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళకు రక్షణ కరవే!

మోటె చిరంజీవి

రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. మైనర్లను ప్రేమ పేరుతో ట్రాప్‌చేసి మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి మరికొంత పెరిగాయి. వరకట్నం కేసులతో పాటు వేధింపుల కేసులు రెట్టింపు అయ్యాయి. మహిళా పోలీసు స్టేషన్లలో గత యేడాదికంటే ఈసారి అధిక మొత్తంలో ఫిర్యాదులు పెరిగాయి. మహిళలపై అత్యాచారాలు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2018తో పోలిస్తే 2021నాటికి అత్యాచారాలు 22శాతం, దాడులు 15శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసులు 13శాతం మేర పెరిగాయి. ఒక పక్క దేశంలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతుంటే కొన్ని రాష్ట్రాలు ఈ విషయంలో టాప్‌లో ఉన్నాయి. అయితే వాస్తవాలను మరుగున పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి మాత్రం వాటిని అదుపు చేయలేకపోయింది. మహిళలపై జరిగిన లైంగికదాడి, హత్య నేరాలలో 2017 నుంచి 2021మధ్య 218 కేసులతో యూపి మొదటి స్థానాన్ని ఆక్రమించింది. దీని తర్వాత స్థానాల్లో అసోం 191, మధ్యప్రదేశ్ 166, మహారాష్ట్ర 133 ఉన్నాయి. దేశంలోరోజూ 88 లైంగిక దాడులు జరుగుతున్నాయి. స్నేహం ముసుగులో, ఆన్‌లైన్ ఫ్రెండ్షిప్ పేరుతో, పెళ్లి చేసుకుంటామని మరికొందరు ఇలా చాలారకాలుగా మహిళలను మభ్యపెట్టి వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. దేశంలో ప్రతిరోజు దాదాపు 88 మంది మహిళలు అత్యాచారానికి గురవడం ఆందోళన కలిగించే విషయం. అత్యధిక మంది మహిళలు తెలిసినవారు, అయినవారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సినటువంటి వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని నోళ్లు నొక్కేస్తున్నారు. ఇల్లు మొదలుకొని ఆఫీస్ వరకు మహిళలకు ఎక్కడ కూడా రక్షణ లేకుండాపోతున్నది అనేది నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో నివేదిక వెల్లడించింది.




దేశవ్యాప్తంగా 2022లో అత్యాచార కేసులు 96.6 శాతం నమోదయ్యాయి. 18నుంచి 30 సంవత్సరాల వారిపైన అత్యధికంగా 21,063కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. 30నుంచి 45ఏళ్ల వయసు గల వారిపైన 8,644 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయి. మొత్తం 31,516 కేసుల్లో 31,982 మంది బాధితులు ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో తెలిపింది. ఎక్కువగా మహిళలపై జరుగుతున్నటువంటి దాడులలో సహోద్యోగులు, యజమానులు, తెలిసినవారు, కుటుంబ సభ్యులు, బంధువులే వారిని నమ్మించి వంచించినట్లు తెలుస్తుంది. 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారు. అంటే ఆవేదన కలగక మానదు. వారందరూ కూడా బయటికి వచ్చి ఫిర్యాదు చేసినవారు. ఇంకా ఫిర్యాదు చేయనివారు కోకొల్లలుగా ఉన్నారు. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో ఒక వెయ్యి అరవై రెండుమంది లైంగికదాడికి గురయ్యారు. 2022లో నమోదైనటువంటి అత్యాచారాలకేసుల్లో 14,4582 కేసులు స్నేహం, ప్రేమ, పెళ్లిపేరిట ఉన్నవే. తెలంగాణ రాష్ట్రంలో 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా 523మందిని అరెస్టు చేశారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812 మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. 2022లో రాష్ట్రాలవారీగా నమోదైన లైంగికదాడి కేసులను చూసినట్లయితే రాజస్థాన్‌లో 5,399, ఉత్తరప్రదేశ్‌లో 3,690, మధ్యప్రదేశ్‌లో 3,029, మహారాష్ట్రలో 2,904, హర్యానాలో 1,787, ఒడిశాలో 1,464, జార్ఖండ్‌లో 1,298, ఛత్తీస్‌గఢ్‌లో 1,246 లైంగిక దాడి కేసులు నమోదయ్యాయి. అత్యాచార బాధితులను గుర్తించేందుకు గాను వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసింది. మహిళల కోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు, హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు సాహస్ వంటి వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తుంది. ఏదిఏమైనా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అందరూ చింతించాల్సిన అవసరం ఉంది. సమాజంలో చైతన్యంరావాలి. తప్పు చేయాలంటేనే భయపడిపోయేలా కఠిన శిక్షలుండాలి. తప్పు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షస్తే మరోవ్యక్తి తప్పు చేయడు. ●

# పొత్తులతో ఎన్నికల్లో విజయం సాధ్యమా?

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరగడానికి ఇక కొద్ది కాలం మాత్రమే ఉంది. ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలను అమలుచేసి ఎన్నికల రణరంగంలో అత్యంత బలవంతుడిగా కనబడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థులు సరైన వ్యూహాలను పన్నవలసిందే. అందునా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇది ఆఖరి పోరాటంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. పొరపాటున చంద్రబాబుకి ఈ ఎన్నికలలో ఓటమి ఎదురైతే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆగమ్య గోచరమవుతుంది. కాబట్టి జగన్‌తో ఒంటరి పోరాటం ఆత్మహత్యాసదృశ్యం అని తెలుసు. కాబట్టే చంద్రబాబు పవన్ కళ్యాణ్ గతం మరిచి కూటమితో జతకట్టారు. సీట్ల సర్దుబాటు చర్చలు ప్రారంభించి ముందడుగు వేశారు. అయినా సరే ఆంధ్రప్రదేశ్ ఒక శాతం మించి ఓటు బ్యాంకులేని బిజెపి పొత్తుకోసం ఇరువురు నాయకులు తాపత్రయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. బహుశా మూడు నెలలలో జరగబోయే ఎన్నికల అనంతరం కేంద్రంలో బిజెపినే అధికారం చేపడుతుందని, నరేంద్రమోడీయే ప్రధానమంత్రి అవుతారని మీడియా ప్రచారం జరుగుతోంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో టగ్‌ఆఫ్‌వార్‌గా జరగబోయే ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యాక ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మేజిక్ ఫిగర్ 88కి పదో పరకో సీట్లు తక్కువపడితే ఆ తరువాత జగన్, చంద్రబాబు మధ్య జరగబోయే రాజకీయ రంగులరాట్నంలో విజేతలు కావాలంటే కేంద్రంలోని నరేంద్రమోడీ, అమిత్‌షాల ఆశీస్సులు అవసరం. వారిని కాదని మొండిగా రాజకీయ రంగులరాట్నం సినిమా మొదలు పెడితే దివంగత జయలలిత నెచ్చెలి శశికళ తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీప్రమాణాల ముహూర్తంలోనే జైలు ఊచలు లెక్కపెట్టినట్లు, మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన పార్టీతోపాటు నిలువు దోపిడీకి గురైనట్లు అనుభవాలు ఏపీ నేతలకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది. ఇది ఊహించే వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ కేంద్రంలోని బిజెపి పెద్దలను విభజనలు అంటూ ఇబ్బంది పెట్టకుండా సన్నిహితంగా మెదులుతున్నాడు. ఇటు ప్రాణమిత్రుడైనా బాబు, పవన్ కళ్యాణ్‌లకు ఇదే ఆలోచనవచ్చింది. కాబట్టి వారు సైతం జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓట్లు చీలకూడదు కాబట్టే పొత్తుప్రయత్నాలు అంటూ బిజెపి అండకోసం నానారకాల విన్యాసాలు చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పినవాడు. భారత ప్రధానులుగా హెచ్‌డి దేవగౌడ, ఐకె గుజ్రాల్‌ను ఎన్నిక చేసినవాడు. ఎన్డీడే కన్వీనర్ హోదాలో అటల్ బీహారీ వాజ్‌పేయ్ ప్రధాన మంత్రి కావడానికి సహకరించినవారు. భారత రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతిపాదించినవారు. చెప్పుకుంటూ వెళితే చంద్రబాబు భుజ కీర్తులకు తక్కువ ఏమీ కానీ ఈ కీర్తి కిరీటాలు కాలంతోపాటు కనుమరుగయ్యాయి. నేడు చంద్రబాబుది ఆయన తెలుగు దేశం పార్టీది అస్తిత్వ పోరాటం. జరగబోవు ఎన్నికలలో ఆరునూరైనా కూడా రెండోసారి అధికారంలో ఉన్న జగన్ దూకుడును తట్టుకొని 2029 వరకు రాజకీయ రంగంలో నిలదొక్కుకోవటం చాలా కష్టంఅని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కనుక కేంద్రంలోని బిజెపి పెద్దల మద్దతు పొందితే కొంత వరకు జగన్ దూకుడుకు చెక్‌పెట్టే




అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ తెలిసినవాడు కాబట్టే చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలపాటు తనఇగోను పక్కనపెట్టి ఎంత నిరాదరణకు గురవుతున్నా బిజెపి కటాక్ష వీక్షణలకోసం, నరేంద్ర మోడీ అనుగ్రహం కోసం చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు. నరేంద్రమోడీ మనసును కరిగించేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నంలేదు. బిజెపితో తెలుగుదేశం పార్టీకి కటీఫ్‌కు కారణమైన ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌ను అటకెక్కించాడు. కోవిడ్ 19ఆపద నుంచి నరేంద్రమోడీ సమర్థ నాయకత్వం వల్లనే భారతదేశం సురక్షితంగా బయటపడిందని ప్రశంసించాడు. కేంద్రప్రభుత్వం అమలు చేయబోయిన మూడు వ్యవసాయ చట్టాలను రైతులు ముక్తకంఠంతో తిరస్కరించినా ఏపీత్రిమూర్తులు సమర్థించారు. ఈ సందర్భంలోనే జరిగిన లకీంపూర్ ఖేరి దుస్సంఘటనపై నోరు మెదపలేదు. జమ్మూఅండ్ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించినా 370 రాజ్యాంగ అధికరణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేయటాన్ని, జమ్మూ అండ్ కశ్మీర్‌ను మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించటాన్ని సమర్థించారు. ఈ సందర్భంలోనే ఒకప్పటి మిత్రుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా నిరసనకు కూటమిలో ప్రవేశాన్ని కోల్పోయారు. ఇటు అధికార ఎన్డీఏ కూటమిలోకి అనుమతిరాక త్రిశంకు స్వర్గంలో పడ్డారు. చివరికి నరేంద్ర మోడీతో చెడిన స్నేహం పునరుద్ధించుకోవడానికి చంద్రబాబుచివరి ప్రయత్నం ఎలా ఉండబోతోంది, ఎన్టీఆర్ నటించిన సీతా రామ కళ్యాణం సినిమాలో పరమ శివుడు ఆగ్రహానికి గురైన రావణుడు శివుడు అనుగ్రహం పొందడం కోసం శత విధాల ప్రయత్నాలు చేస్తాడు. అవి ఫలించకపోయేసరికి చివరికి కైలాస ద్వారాం ముందు కూర్చుని తన కడుపు చీల్చి పేగులను లాగి వాటిని తంత్రులుగా వీణ వాయిద్యం చేసి శివుడ్ని మెప్పించి శివానుగ్రహం పొందుతాడు. చంద్రబాబు ఇంతటి దుస్సాహసానికి పూనబోడు కదా.. అయితే కటిక చీకటిలో చిరుదీపం మాదిరి చంద్రబాబు బిజెపిపొత్తుపై ఒక ఆశ అంటూలేకపోలేదు. బిజెపితో పొత్తుఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కూడా పొత్తుకు కలిసి రావాలని, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి జనసేన బిజెపి కలిసి కూటమిగా ఎన్నికలలో పోటీ చేయాలని అగ్రనాయకత్వాన్ని కోరుతున్నాడు. ఏపి బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా చంద్రబాబుతో పొత్తుకు సానుకూలంగాఉన్నారు. బిజెపిలో ఉన్న బాబు శ్రేయోభిలాషులది ఇదే అభిప్రాయం. కాబట్టే జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకపోదు అన్న ఉద్దేశంతో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రయత్నాలు ఫలించి బిజెపి అగ్రనేతలు చివరి నిమిషంలో పొత్తుకు అంగీకరించే అవకాశం ఉంది. ఇలా జరిగిన టిడిపి జనసేన, బిజెపి కూటమికి సానుకూల ఫలితాలు లభిస్తాయా అనేది విశ్లేషకులు చేయాల్సిన అంశం. ఎందుకంటే విభజన హామీలు అమలు చేయడంలో బిజెపినాయకత్వం ఏపికి మొండిచేయిచూపింది. అయితే ఈ వైఫల్యం మొత్తం బిజెపిపై నెట్టివేయడం సరైనది కాదు. జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూడా ఈ వైఫల్యంలో భాగంగా ఉంది. అదీకాక ఈ ఐదు సంవత్సరాల కాలంలో బిజెపి నాయకత్వం చంద్రబాబు పట్ల నిరాదరణ చూపింది. ఒకానొక సందర్భంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు అది వివరించడానికి చంద్రబాబు ఢిల్లీవెళ్లి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోరితే తిరస్కారమే ఎదురైంది. స్కిల్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేస్తే కేంద్రనేతలు నుంచి మౌనమే సమాధానమైంది. నామ్‌కే వాస్తే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో అమిత్‌షా సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఏపిలో జనసేన మాత్రమే బిజెపి మిత్రపక్షమని రాష్ట్ర స్థాయి బిజెపి నేతలు పదేపదే ప్రకటించారు. పొత్తు కోసం చంద్రబాబు పవన్ ఆరాటాన్ని బిజెపి తృణీకారాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ రావడానికి కొద్దిసమయం మాత్రమే ఉన్న ఈ తరుణంలో ఎవరికీ ప్రభుత్వాన్ని అప్పగించాలో ఒక స్థిర నిర్ణయానికి ప్రజలువచ్చే ఉంటారు. ఆలస్యం అమృతం విషం కాబట్టి బిజెపితో పొత్తు ప్రయత్నాలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విరమించాలి. మిత్రులిద్దరూ అధికార వైసీసీపిని ఎదుర్కోవడానికి ధీటైన వ్యూహాలను రూపొందించాలి. ●

## పోలీసుల అదుపులో పేకాటరాయుళ్లు

పెదకాకాని,జనవరి21ప్రభాతవార్త: పెదకాకాని మండలపరిధిలోని ఎస్సై వినోద్‌కుమార్ ఎస్‌బి,డిఎస్‌పి అదేశాలమేరకు పేకాట,బెల్ట్‌షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు కొప్పురావూరుగ్రామం శివారు



ప్రాంతంలో పేకాట అడుతున్న ఐదుగురు వ్యక్తులను నిఘా ఉంచి పట్టుకున్నారు వీరి దగ్గర నుంచి 19000రూపాయల నగదు మోటార్‌వాహనాలను స్వాదీనం చేసుకున్నారు మద్యం అక్రమ రవాణా చేస్తున్న వారిని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిదగ్గర 59 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు వీరిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌బాబు సిబ్బంది,ఎస్‌బిఐ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల వైద్యశిబిరం

పెదకాకాని,జనవరి21ప్రభాతవార్త: వివిఐటికళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేకశిబిరం శేకూరుగ్రామంలో నాలుగవరోజుకు చేరుకుంది ఈకార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరంలోనిఆస్టర్ రమేష్ హస్పటల్ చెందిన వైద్యులచే ప్రత్యేక మెడికల్ క్యాంప్



శిబిరాన్ని ఎర్పాటు చేశారు ఈక్యాంప్ నందు గ్రామంలోని వృద్ధులకు గ్రామస్తులకు గుండె సంబంధితవ్యాధులకు పరీక్షలు నిర్వహించి కార్డియాలజిస్ట్ డాక్టర్ షేక్ ఆసిఫ్ డాక్టర్ మౌనిక డాక్టర్ గజపతి వైద్యబృందం తగు సూచనలకు అందించింది గ్రామానికి చెందిన సూమారు 100మంది ఈప్రత్యేక శిబిరం నందు వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

## శ్రీరామ ప్రాణప్రతిష్టా మహోత్సవాల ప్రత్యక్ష ప్రసారం

గుంటూరు కల్చరల్, జనవరి 21,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో గుంటూరు తిరుపతిగా పేరుగాంచిన దేవాలయం ప్రాంగణంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్,శ్రీరామ ఉత్సవ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మస్తానయ్య మాట్లాడుతూ ఆయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట మహోత్సవాలు సోమవారం ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న



తరుణంలో ఆలయప్రాంగణంలోని పద్మావతి కళ్యాణమండపంలో ఉదయం 8గంటలకు హనుమాన్ చాలీసా,శ్రీరాముని శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు అడపా ఫణీంద్ర మాట్లాడుతూ శ్రీరామ శోభాయాత్ర అనంతరం 1089సార్లు శ్రీరామ నామ మంత్రం పారాయణం,అనంతరం 8/12ఎల్ఈడి టివిలో శ్రీరామ పట్టాభిషేక ప్రత్యక్ష ప్రసారం,అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల పంపిణి జరుగుతుందని తెలిపారు.బొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాటి రామరాజ్యం మళీ ౖ రావాలని ప్రజలు పాడిపంటలతో,ఆరోగ్యంగా దేశం ఉండాలని కోరుకుంటున్నామని భక్తులు శ్రీరాముని సేవలో విశేషంగా పాల్గొనాలని కోరారు.సమావేశంలో దేవాలయ కోశాధికారి లంక సూర్యనారాయణ,శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు కారంశెట్టి లోకేష్ గుప్తా,తూనుగుంట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధూషి వ్యాకరణం గాయత్రీ విభావరికి గాయత్రీ యువ సంగీత రత్నబిరుదు-యువ పురస్కార ప్రదానం

గుంటూరు కల్చరల్, జనవరి 21,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ గుంటూరు తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో సంగీత సభ జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది,ఇన్‌చార్జ్ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జూపూడి వెంకట కుమార్ యజ్ఞదత్,పురస్కార ప్రధాతగా విశ్రాంత ఫిజిక్స్ లెక్చరర్,ఉమెన్స్ కాలేజీ ఎం.ఎల్.తులశమ్మ పాల్గొన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ జి.నీలిమ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు



ప్రారంభమైయ్యాయి.సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ సభాధ్యక్షత వహించగా గాయత్రి మహిళా సంగీత సమ్మండలి వారు,అతిధులు వాయులీన విద్వాంసురాలు వ్యాకరణం గాయత్రి విభావరి,విశాఖపట్నం వారిని గాయత్రి యువ సంగీతరత్న బిరుదు - యువ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధి మాట్లాడుతూ సాంప్రదాయ సంగీతాభివృద్ధికి నిరంతర



కృషిచేస్తూ యువతకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న సంస్థ వారు అభినందనీయులన్నారు.అనంతరం వ్యాకరణం గాయత్రీ విభావరి వాయులీన సోలో శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది.వీరికి మృదంగం పై విద్వాన్ ఎస్.హరిహరన్,చెన్నైవారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. అతిధులను,కళాకారులను ప్రధాన కార్యదర్శి ఎమ్.వై.శేషరాణి పర్యవేక్షణలో ఉపాధ్యక్షులు పాటిబండ్ల లలిత,మాధవపెద్ది విజయలక్ష్మీ,కార్యదర్శి ఏ.మంగాదేవి,ఉప కార్యదర్శి మాధవీకృష్ణ కళాకారులను అతిధులను సత్కరించారు.

## యాంటిబయోటిక్స్ దుష్ప్రభావంపై ప్రజాచైతన్యం పెరగాలి

గుంటూరు కల్చరల్, జనవరి 21,ప్రభాతవార్త : ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహిస్తున్న యాంటీబయోటిక్స్‌ని మితిమీరి వాడితే అవే విషగుళికలుగా మారి ప్రాణాలు తీస్తాయని అవగాహన సంస్థ హెచ్చరిస్తుంది.డాక్టర్ చీటి లేకుండా ఎక్కడబడితే అక్కడ యాంటీ బయోటిక్స్ విక్రయించే దేశాల జాబితాలో మనదేశం అగ్రస్థానంలో ఉందని,మందులషాపుల్లోనే కాకుండా,సూపర్‌బజార్లలో చిల్లర దుకాణాల్లో కూడా ఇవి లభిస్తున్నాయని అవగాహన సంస్థ పరిశీలనలో తేలింది.ప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా యాంటీ బయోటిక్స్ వినియోగంలో సరైననియంత్రణ పాటించాలని అనేకసార్లు కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించినా చలనం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ఈ దిశలో కఠిన,శాశ్వత చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధపడాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## టిడిపి కి మరోసారి గుణపాఠం తప్పదు --రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

గుంటూరు, జనవరి 21,ప్రభాతవార్త : టిడిపికి మరోసారి గుణపాఠం తప్పదని,ప్రజలు ఓట్లతోనే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 28వ వార్డు సీతమ్మకాలనీ,అంకమ్మ తల్లి గుడి దగ్గర నుంచి మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం నడుమ నిర్వహించారు.కార్యక్రమం ఆద్యంతం ప్రజలు బ్రహ్మరథం పట్టారు.వైఎస్ జగన్ నినాదాలతో ప్రజలు హోరెత్తించారు.డిజే మోతలు,తీన్మార్,బాణాసంచా పేలుళ్ళతో పండుగ వాతావరణం నెలకొంది.దారి పొడవునా పూలవర్షం కురిసింది.ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.28వ డివిజన్‌లోని అన్ని వీధుల్లో మంత్రి కలియతిరిగారు.ఈ సందర్భంగా మంత్రి విడదల రజినీ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది చంద్రబాబు చేసే కుట్రలు,కుతంత్రాలు ఏస్థాయిలో ఉంటాయో ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నన్న రోజులు ప్రజలే గుర్తురారని,ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రజలపై కపట ప్రేమను చూపిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని విధంగా గొప్ప గొప్ప కార్యక్రమాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంచలనాత్మక పరిపాలనను కొనసాగిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.సచివాలయాల ఏర్పాటు,ఇంటింటికీ ప్రభుత్వ సేవలు,ఇంటింటికీ వైద్యసేవలు ఇలా ఎన్నో సంస్కరణలను పరిపాలనలో తీసుకొచ్చి జగనన్న రికార్డు సృష్టించారని పేర్కొన్నారు.జగనన్న నాయకత్వంలో గుంటూరు నగరాన్ని గొప్ప నగరంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతాయని చెప్పారు స్థానిక కార్పొరేటర్ సుబ్బారెడ్డి, ,మండల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## అంగన్‌వాడీల‘ఛలో విజయవాడ’కు అనుమతి లేదు : సిపి

విజయవాడ క్రైం,జనవరి 21,ప్రభాతవార్త: నేడు అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ ఆసోసియషన్ వారు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాలకు స్దానిక పోలీస్ అదికారుల వద్ద నుండి కాని ప్రభుత్వం వద్ద నుండి కాని ఏ విధమైన అనుమతులు లేవని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.విజయవాడ నగరంలో సెక్షన్ 144 సిఆర్‌పిసి,మరియు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రస్తుతం (ఎస్మా) ఎసెన్షియల్ సర్వీసెస్ మెయిన్‌టేనెన్స్ యాక్ట్ అమలులో ఉందని, అంగన్‌వాడి కార్యకర్తలు మరియు ఇతర అంగన్వాడి సిబ్బంది తలపెట్టిన ఎటువంటి సమ్మె అందోళనలను, ఆరునెలలపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. నిషేధాజ్ఞ లను ఉల్లంఘించిన వారిపై ఐపిసి లోని పలు సెక్షన్ల ప్రకారం పి.డి.పి.పి.చట్టం సెక్షన్ 3 క్రింద కఠిన చర్యలతో పాటు శాఖా పరమైన క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుత సమాచారం ప్రకారం కొంతమంది అసాంఘిక శక్తులు ఈ ఆందోళనలో చేరి హింసకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోందని,నగరంలో 1500 మంది పోలీస్ సిబ్బంది,సి.సి.కెమెరాలు,వీడియో తదితరాల ద్వారా పటిష్టమైన నిఘాపెట్టి,బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు నుండి విజయవాడ వైపు వచ్చు వాహనాలన్నింటిని క్షుణంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వేమన పద్యాలు మానవాళికి ఆధ్యాత్మిక సోపానాలు

విజయవాడ(గవర్నర్‌పేట),జనవరి 21,ప్రభాతవార్త: వేమన పద్యాలు మానవాళికి ఆధ్యాత్మిక సోపానాలని కానూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూలు అసిస్టెంట్ సిహెచ్ పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం ఠాగూర్ స్మారక గ్రంథాయంలో సరస్వతి సామ్రాజ్యం అధ్వర్యంలో జరిగిన



వేమన పద్యాల పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ అచ్చ తెలుగులో పామరులు కూడ అలవోకగా పలుక గలిగేలా, ఆటవెలదిలో అద్భుతంగా రచించారన్నారు.చిన్నతనంలోనే పిల్లలకి వేమన పద్యాలు నేర్పిస్తే వారికి మంచి నడవడిక,క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. విశ్వధాభిరామ వినురవేమ అని మకుటంతో ఎన్నో గొప్ప ఆధ్యాత్మిక రహస్యాలు,యోగ రహస్యాలు,తన పద్యాల్లో పొందుపరిచారని,అటువంటి వేమన పద్యాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిస్తే గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,తల్లితండ్రులు, గ్రందాలయ అధికారిణి కె.రమాదేవి,సిబ్బంది వై.ధనలక్ష్మి, కె.రాంబాబు,జె.శంకర్,ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫిజిక్‌గా తెనాలి క్రీడాకారుడు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 21,ప్రభాతవార్త : వర్సిటీలో అంతర్ కళాశాలల బెస్ట్ ఫిజిక్ (పురుషుల) పోటీలు నిర్వహించారు.ఈపోటీల్లో వివిధ కళాకారులకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో తెనాలి ఏఎస్ఎన్ కళాశాలకు చెందిన జి.సందీప్‌కుమార్ బెస్ట్ ఫిజిక్‌గా ఎంపికైనట్లు తెలిపారు.సందీప్ కుమార్ యూనివర్సిటీ ఆఫ్ కాలికట్‌లో నిర్వహించే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల బెస్ట్ ఫిజిక్ పురుషుల పోటీల్లో యూనివర్సిటీ నుంచి



పాల్గొంటారని తెలిపారు.ఈ సెలక్షన్ కమిటీ సభ్యులుగా చేబ్రోలు లోని ప్రభుత్వ కళాశాల వ్యాయామ విద్య అధ్యాపకులు పి.గణేష్,తెనాలి ఏఎస్ఎన్ కళాశాలకు చెందిన వ్యాయామ విద్యా అధ్యాపకులు డాక్టర్ ఎన్.శేషగిరిరావు,టెక్నికల్ అఫీషియల్‌గా బాడీ బిల్డింగ్ అసోసియేషన్‌కు చెందిన వెంకటేశ్వరరావు,పి.రామకృష్ణ,ఏ.జగపతిబాబు వ్యవహరించారు.

## ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 21,ప్రభాతవార్త : ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15,16తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ డాక్టర్ ఎం.గాయత్రి రమ్య తెలిపారు.ఈ మేరకు సదస్సు బ్రోచర్‌ను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గాయత్రి రమ్య మాట్లాడుతూ కాంటెంపరరీ స్ట్రాటజీస్ ఇన్ డ్రగ్



ప్రొడక్ట్ డిజైన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.సదస్సుకు కో-కన్వీనర్‌గా డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ యు.అన్నపూర్ణ,జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ సుజనా,డాక్టర్ కెవి.ప్రవల్లిక,ట్రెజరర్‌గా విజయకిషోర్ వ్యవహరించనున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీలారాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని స్పర్శ మరియు వితరణ కార్యక్రమం

గుంటూరు కల్చరల్, జనవరి 21,ప్రభాతవార్త : మన్నవ ఆవుల సంఘం పొన్నూరు మండలంలోని 5,000మంది రైతుల వద్దనుండి సేకరించిన ధాన్యంతో అయోధ్యరాముని అక్షయల స్పర్శ మరియు వితరణ కార్యక్రమం బ్రాడిపేటలోని ఓంకార క్షేత్రంలో పొన్నూరు మండలం నుంచి వచ్చిన బృందాల కోలాట,భజనలతో ఘనంగా జరిగింది.కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ మన్నర రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ తాము పొన్నూరు మండలంలో మన్నవ నుండి పంపిణి విజయవంతంగా జరిగిందని,గుంటూరులో అయోధ్యరాముని అక్షంతలు అందనివారికి అందించే ఈ కార్యక్రమాన్ని రామభక్తుడిగా మన్నవ,పొన్నూరు మండల ప్రజల సహకారంతో నిర్వహించామని తెలియజేశారు.ఏటి అగ్రహారం,అగతవరప్పాడు,ఇన్నర్ రింగురోడ్డు,సంగడిగుంట,ఐపిడి కాలనీ,సాయిబాబాకాలనీ,బ్రాడీపేట వాసులు తదితర ప్రాంతాలవారు తమ ప్రాంతాల్లో పంపిణి కొరకు అక్షతలను స్వీకరించారు మన్నవ రాధాకృష్ణమూర్తి,ఆడిటర్ శ్రీనివాస శర్మ,ఆవుల సంఘం చలపతిరావు,అడ్వకేట్ సోడేకర్,ఓంకారక్షేత్రం నారాయణమూర్తి,మందపాటి రామచంద్రరావు,వావిలాల సత్యం ,రవీంద్ర,అడిటర్ ఫణిభూషణరావు, తాడిశెట్టి గోపిరాజు,దాసరి రమేష్,శేషగిరిరావు, పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలు

విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గెలెక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు వేరబుల్ వస్తువులు శాంసంగ్ టీవీలు ఇతర డిజిటల్ ఉపకరణాలు వంటి ఉత్పత్తులపై బంపర్ ఆఫర్‌లు క్యాష్ బ్యాక్‌తో గ్రాండ్ రిపబ్లిక్ సేల్‌తో శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ సోర్లలో అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది.

## మండల కేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్యం

ఎ కొండూరు, జనవరి 21 ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల కేంద్రంలోని ఎ కొండూరు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం లోపించడంతో మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో ప్రజలు పాదచారులు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరు గ్రామ పంచాయతీ పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక మండలంలోని మిగతా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య చర్యలు ఏ విధంగా ఉంటాయో పరిస్థితులు చెప్పనవసరం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్య చర్యల నిర్వాహణకు ఆయా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులు జనరల్ ఫండ్స్ ఆదాయం వచ్చే గ్రామ





పంచాయతీలు సక్రమంగా వినియోగించకుండా తూతూ మంత్రంగా పనులు నిర్వహిస్తూ నిధుల దుర్వినియోగం అవుతున్నట్లు మండల ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరు మెయిన్‌రోడ్డు జాతీయ రహదారి నుండి పాత కొండూరు రోడ్డుకు డ్రైన్ సౌకర్యం లేక అలాగే యాదవ బజార్‌లో డ్రైనేజీ సౌకర్యం లేక రహదారిపై డ్రైనేజి మురుగు నీరు ప్రవహిస్తుండటం, దానికి తోడు దోమలు దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ముఖ్యంగా సిసి రోడ్లకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు నీరు పారుదల లేక నిల్వ ఉండడంతో ప్రజలు దోమలు దుర్గంధం వల్ల జ్వరాల బారిన పడి మూలుగుతున్నారు. ఇకనైనా మండల కేంద్రమైన ఎ కొండూరు గ్రామ పంచాయతీలో పడకేసిన పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని అలాగే మిగతా గ్రామ పంచాయతీల్లో లోపించిన పారిశుధ్య చర్యలు వెంటనే చేపట్టి మురుగునీరు పారుదల కొన్ని కచ్చాడ్రైన్‌లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించి, దోమల నివారణకు బ్లీచింగ్, ఫొగఫాయింగ్ నిర్వహించాలని, జ్వరాల బారిన పడిన వారికి ప్రభుత్వపరంగా వైద్య సౌకర్యాలు అందించి ప్రజారోగ్యాన్ని గ్రామ పంచాయతీల మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకొని ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి, డివిజినల్ పంచాయతీ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ‘అంగన్‌వాడీల అరెస్ట్ దుర్మార్గపు చర్య’

ఎ కొండూరు, జనవరి 21 ప్రభాతవార్త : ఎపి స్టేట్ అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు విజయవాడలో సోమవారం జరిగే దర్నాకు వెళ్తున్న ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విసన్నపేట సెక్టార్ల పరిధిలో ఉన్న



అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు (ఆయా)లను విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం చీమలపాడు జంక్షన్ వద్ద ఎ కొండూరు ఎస్సై ఆర్ అంకారావు, ఎఎస్సై లక్ష్మి, సిబ్బంది తిరువూరు ఆర్టీసి బస్సును తనిఖీ చేసి తిరువూరు, లక్ష్మీపురం, కాకర్ల గంపలగూడెం మండలాలకు చెందిన కార్యకర్తలను ఆయాలను బస్సులో నుండి కిందకు దింపి అరెస్ట్ చేసి ఎ కొండూరు పోలీస్‌స్టేషన్‌కు ఆటోలో తరలించారు. తమ డిమాండ్ల సాధనకు వెళుతున్న కార్యకర్తలను హెల్పర్లను అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమని అప్రజాస్వామమని,కక్ష సాధింపు చర్య అని సిపిఎం నాయకుడు పానెం ఆనందరావు ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇకనైనా వీరిపై కక్షసాధింపు చర్యలు ఉపసంహరించుకుని న్యాయబద్ధమైన అంగన్‌వాడీల కోర్కెలను పరిష్కరించి జీతాలు పెంచి ఆదుకోవాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కీమ్ వర్కర్లపై ఎస్మా చట్టం నోటీసులు తదితర ప్రయోగాలను ఉపయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రమని ఈ ప్రభుత్వ చర్యలతో అంగన్‌వాడీలు ఏ మాత్రం అధైర్యపడకుండా సమ్మె ధర్నా వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం నారీ శక్తి తడాఖా చూపిస్తారని ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హషిముద్దీన్ సాహెబ్ రాష్ట్రానికి రాక

ఎ కొండూరు, జనవరి 21 ప్రభాతవార్త:అంతర్జాతీయ ప్రముఖ సూఫీ పీఠాధిపతి ఇరాక్ దేశంలోని బాగ్దాద్ షరీఫ్‌కు చెందిన బడేపీర్ గౌసెపాక్ మహాత్ముల వంశీయులు హజరత్ హసిముద్దీన్ సాహెబ్ భారత్‌లోని ఎపిస్టేట్‌కు ఆదివారం ఉదయం కృష్ణాజిల్లా గన్నవరం ఎయిర్‌పోర్టుకు రాగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్, బాబె ఎ బాగ్దాద్, అలుపెరుగని



అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా ఆద్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ సూఫీ సాంప్రదాయం ప్రకారం వారికి ఘన స్వాగతం పలికి బొకే అందచేశారు. అనంతరం అంతర్జాతీ ప్రముఖ సూఫీ పీఠాదిపతి గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపని షరీఫ్ ఎఎబిఎస్‌టిఎ దర్బార్‌లో ఆదివారం రాత్రి జరిగే బడేపీర్ మహాత్ముల గ్యార్వీ, జెండా గంధ మహోత్సవం లంగర్ షరీఫ్‌లో పాల్గొనేందుకు దర్బార్ ఫౌండర్ అతావుల్లా బాబా ప్రియ శిష్యుడు అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ ఎయిర్‌పోర్టు నుండి ప్రత్యేక వాహనంలో తోడ్కొని వెళ్లారు. 23న చీమలపాడు దర్గా అండ్ దర్బార్‌లో జరిగే ఖాదరియా సూఫీ ఇంటర్‌నేషనల్ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో పాల్గొంటారు. గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద షేక్ జాన్ మహబూబ్, నాగేంద్రం, అప్పికట్ల కుమార్ శేఖర్ ఈసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సిడిఎస్ఎల్ బహు బహుబాషా కార్యక్రమాలు

విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త :ఆసియాలో మొట్టమొదటి డిపాజిటరి అయిన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్ స్కేప్‌లో ఇంక్లూజివిటీ యాక్సెసిబిలిటీకి తన నిబద్ధతను వెల్లడించడానికి రెండు ప్రత్యేకమైన బహు బాషా కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించింది.

## సమాజహితం కోసం ఖురాన్ : మొహమ్మద్ నసీర్

గుంటూరు, జనవరి 21,ప్రభాతవార్త : స్థానిక తూర్పు నియోజకవర్గం ఆంధ్ర ముస్లీం కాలేజీలో ఈరోజు మజ్లిస్ ఉలమా గుంటూరు వారి ఆధ్వర్యంలో 8వ సంవత్సరం నిర్వహిస్తున్న ఖురాన్ కాంపిటీషన్‌లో మొదటి విడతగా ఈరోజు 3000మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కాంపిటీషన్ కి ముఖ్యఅతిధిగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మహ్మద్ నసీర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఈరోజు ఖురాన్ కాంపిటీషన్ నిర్వహిస్తున్న మజ్లీస్ ఉలమా వారికి అభినందనలు తెలుపుతున్నామని ఖురాన్ ముస్లీం సమాజానికి వెన్నెముకగా భావిస్తారని ఖురాన్ మత గ్రంథంలా కాకుండా సమాజంలో ఎలాగ మెలగాలో తెలయజేసే దైవత్వం అని ప్రతి ఒక్క పిల్లవాడికి ఖురాన్ అవసరమని ప్రైవేట్ స్కూళ్ళతోపాటు మదరాసాల్లో చదువుతున్న పిల్లలందరికి ఖురాన్ నేర్పించే ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సమాజ హితం కోసం ఎంతో భాద్యతగా నిర్వహిస్తున్న మజ్లీస్ ఉలమా 3విడతలుగా ఈనెల 21,28 చివరిగా 4వ తేది జరపబోయే కాంపిటీషన్‌లో విద్యార్థులందరూ పెద్దఎత్తున పాల్గొనాలని నిష్ణాతులైన ప్రతి ఒక్క విద్యార్థికి కూడా సన్మానం చేసి బహుమతులను అందజేస్తామని అందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కనపర్రు గ్రామప్రజల అవస్థలు మంత్రికి కన్పించటం లేదా?: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: వైద్యఆరోగ్యశాఖను మరచిపోయి పూర్తిస్థాయిలో జగన్‌భజన శాఖ మంత్రిగా మారిన వైద్యఆరోగ్యశాఖ మంత్రి స్వంత నియోజకవర్గంలో ప్రజల కష్టాలు, సమస్యలు కనిపించడంలేదా అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో



మాట్లాడుతూ స్థానికంగా నాదెండ్ల మండలంలోని కనపర్రు గ్రామంలో నెలకొన్న దయనీయ పరిస్థితులే అందుకు నిదర్శనం అని ఆయన ధ్వజమెత్తారు.ఆ గ్రామంలో వందలాది మంది ప్రజలు విషజ్వరాలు సోకి అల్లాడుతుంటే మంత్రిగా కాకపోయినా కనీసం స్థానిక ప్రజాప్రతినిధిగా అయినా వారి కష్టాలు పట్టించుకునే తీరకలేదా అని ప్రశ్నించారు.ఆరోగ్యశాఖను అనారోగ్యశాఖగా మార్చి ఇలా ఎంతోమంది పేద ప్రజల ఉసురు తీస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని తూబాడు గ్రామంలో కొన్నిరోజుల క్రితం ఇద్దరు చిన్నపిల్లల మృతి విషాదం మరచిపోకముందే మరో గ్రామంలో విషజ్వరాల ముట్టడికి సమాధానం ఎవరు అని ప్రత్తిపాటి నిలదీశారు. ఇక్కడ ఓట్లేసి గెలిపించిన ప్రజలను పట్టించు కోకుండా, ఎన్నికలకు 6నెలలకు ముందే గుంటూరు పారిపోవడం సిగ్గుచేటని అన్నారు. కలుషితనీరు, పారిశుధ్యలేమి వల్ల విషజ్వరాలు ప్రజలుతుంటే అధికారులను పంపి చర్యలు తీసుకోవడం, బాధితులను పరామర్శించాలన్న స్పృహకూడా మంత్రికి లేకపోవడం శోచనీయమని ప్రత్తిపాటి అన్నారు.

## 'రాష్ట్రానికి మేలుచేయని వైకాపా ఏలుబడి'

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: రాష్ట్రాన్ని 5సంవత్సరాలు పాలించి దమ్మిడికూడా మేలుచేయని ఏకైక ప్రభుత్వంగా జగన్ ఏలుబడి చరిత్రలో మిగిలిపోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. పట్టణంలోని 32,33,34,35 వార్డులలో ఆదివారం జరిగిన బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారంలో జనసేన నేత తోట రాజారమేష్‌తో కలపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్ని



మర్చిపోయిన జగన్ కనీసం టిడిపి ప్రభుత్వ హయంలో చేపట్టిన ప్రాజెక్టలను పూర్తిచేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిలో దశాబ్దాల వెనుకకు నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 తరువాత బాదుడే బాదుడు తప్ప పైసా ఆదాయం కానీ, కొత్త ఉద్యోగాల కల్పనగాని లేకుండా పోయాయని అన్నారు. జగన్ దెబ్బకు పొట్టకూటికోసం లక్షలాది కుటుంబాలు పొరుగారాష్ట్రాల బాట పట్టాల్సి వస్తుందని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే ఈ ఉపాధి కష్టాలు తీర్చటానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని ప్రత్తిపాటి తెలిపారు. టిడిపి,జనసేన కూటమి పాలనలో 5 సంవత్స రాలలో కనీసం 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. సంక్షేమం మాటున వైకాపా సర్కార్ చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. టిడిపి మేనిఫేస్టోలోని అంశాలను స్థానికులకు వివరించి కరపత్రాను పంపిణీచేశారు. 5సంవత్సరాలలో కనీసం పైసా కరెంటు చార్జిలు పెంచని టిడిపి పాలన ఎక్కడ, అడ్డదారులలో ప్రజలపై వేలకోట్లరూపాయిల కరెంటు బిల్లుల భారం మోపిన వైకాపా ఎక్కడో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ వాస్తవాలను దాచి రూపాయికి బటన్‌నొక్కుతూ ప్రజల జేబులలోనుంచి రూ10 కొట్టేస్తున్నారని ప్రజలు గ్రహించాలని అన్నారు. విద్యుత్, ఆర్టిసిబస్ చార్జిలు, రిజిస్ట్రేషన్ చార్జిలు, ఇంటిపన్నులు, నీటిపన్నులను పెంచడంతోపాటు చెత్తపన్నులను కూడా వేశారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు మంటపుట్టేలా చేశారని, వాహనపన్నులు పెంచి రవాణారంగాన్ని కుదేలు చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటి కారణంగా నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటి రాష్ట్రంలో సామాన్యులు బ్రతకలేని పరిస్థితులు జగన్ కల్పించారని అన్నారు. ఇలాంటి వైకాపాకు మరోఛాన్స్ అడిగే అర్హత ఎక్కడిదని ప్రత్తిపాటి అన్నారు. అరాచకం తప్ప అభివృద్ధి, సంక్షేమం తెలియని జగన్‌లాంటి వ్యక్తికి ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకే ఇప్పటివరకు చెల్లించుకున్న మూల్యం చాలన్నారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ఈ దరిద్రం పోతుందని, కష్టాలు తీరుతాయని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ పూర్తికావాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా, పెరిగిన ధరలు, పన్నులనుంచి ఉపశమనం రావాలన్నా, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం వంటి కొత్త సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తుంచుకోవాలని ప్రత్తిపాటి వివరించారు.

## 'కోడికత్తి శీనుకు న్యాయం చేయాలి'

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: కోడికత్తి శీనుకు న్యాయం చేయాలని, అతనికి తమ సంపూర్ణమద్దతు తెలియచేస్తున్నామని నరసరావుపేట పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు ఉదయశ్రీ, రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, పట్టణ కార్యదర్శి రాయి పద్మ, సభ్యురాలు



వీరకుమారిలు ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం కోసం తొలిమెట్టుగా తన చెల్లిని, రెండవ మెట్టుగా తనపై జరిగిన కోడికత్తి డ్రామాకేసును ఉపయో గించు కున్నారని అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న చంద్రబాబుపై జగన్ విమర్శలు చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలవుతున్నా ఆకేసులో సాక్షం చెప్పటానికి జగన్ రాకపోవడం దేనికి దారితీస్తుందో చెప్పాలని వారు డిమాండ్‌చేశారు. కోడికత్తి శీనుకు విముక్తి కలగాలని కోరుతూ అతనితల్లి, అన్న విజయవాడలో ఆమరణనిరాహారదీక్ష చేస్తుంటే ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టు అయినా లేదని, దళితుల పక్షపాతి అని చెప్పుకునే అర్హత జగన్మోహన్‌రెడ్డికి లేదని అన్నారు. రానున్న రోజులలో జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## రాజేష్‌నాయుడును కలసిన పసుమర్రు ఎస్‌సి కాలనీ యువత

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: పసుమర్రు జ్యోతిరత్ననగర్ ఎస్‌సి కాలనీకి చెందిన యువత ఆదివారం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడును బ్యాంక్ కాలనీలో ఉన్న వైసిపి ఎన్నికల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. వీరిలో 16వ వార్డు కౌన్సిలర్



మస్తాన్‌వలి, వైసిపి నాయకులు మైలా రాజేష్, ఎస్‌సి కాలనీయువత సభ్యులు ధనరాజ్, పేతురు, అభిషేక్, సంజయ్, ప్రభాకర్, శ్రీను, సాల్మన్‌రాజు, ఈశ్వర్, జైశీల్, వర్ధన్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అన్నార్తుల ఆకలితీరుస్తున్న జగనన్న క్యాంటీన్

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో అడ్డరోడ్ సెంటర్ వద్ద ఎర్పాటుచేసిన జగనన్న క్యాంటిన్ అన్నార్తుల ఆకలితీరుస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తుంది. ఈ ఉచితభోజన క్యాంటిన్‌ద్వారా



వందలాదిమంది పేద, కార్మికులు, నిరాశ్రయులు, వృద్ధులు, వివిధ పనులమీద పట్టణానికి వచ్చినవారు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. రుచికరమైన భోజనాన్ని స్వీకరిస్తూ ఎర్పాటుచేసిన మల్లెల రాజేష్ నాయుడుని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు షేక్ అమానుల్లా, షేక్ భాష, షేక్ ఫరీద్, షేక్ ఫిరోజ్, పఠాన్ సుభాని, షేక్ సద్దాం, అక్రం, షేక్ మహబూబ్‌షా, షేక్ జిలాని, షేక్ కరిముల్లా తదితరులు తమ సేవలు అందించారు.

## 'ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని విఐ లెనిన్'

చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త: ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని విఐ లెనిన్ అని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విఐ లెనిన్ శతవర్ధంతిని నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ మార్క్స్ తదనంతరం విప్లవ కార్మికోద్యమం ప్రపంచానికి అందించిన గొప్ప మేధావి విఐ లెనిన్ అని వివరించారు. 20వ శతాబ్దంలో ప్రపంచ గమనాన్ని, కోటానుకోట్ల మానవ మెదళ్లను కదిలించిన, అనంత జనసమూహాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసిన వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమాన్ని లెనిన్ గట్టిగా బలపరిచారని, అమానుషమైన పెట్టుబడిదారి దోపిడికి విరుగుడు సోషలిజమేనని ఆయన ఆచరణలో రుజువుచేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి లలితకుమారి, నాయకులు లావు వీరెంద్ర, కె శివకుమారి, వహీదా, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఉప్పలపాడు జెడ్‌పి పాఠశాలకు రూ.10లక్షలతో ఐరన్‌గ్రిల్

### -ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు జెడ్‌పి పాఠశాలకు రూ.10లక్షలతో ఐరన్‌గ్రిల్‌ను డాక్టర్ పురుషోత్తమరెడ్డి-భారతి, డాక్టర్ ఎస్ రాజేంద్రబాబురెడ్డి-కిరణ్మయిలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రిల్స్‌తో పాటు పార్కింగ్ షెడ్



ఏర్పాటు చేయటం సంతోషమన్నారు. డాక్టర్ సాగిరెడ్డి బ్రదర్స్ తన చిన్ననాటి స్నేహితులని తెలిపారు. వారు విదేశాలలో ఉన్న తమ స్వగ్రామమైన ఉప్పలపాడు గ్రామంలో లక్షల రూపాయాలతోఅభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇటీవల వారు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రూ.30లక్షలతో 6డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేసారని ఎందరికో అవి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో విక్రో ల్యాబ్స్ వారు అందించిన రూ.40లక్షలతో పాఠశాల ప్రహారిగోడను నిర్మించామని తెలిపారు. సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నూ.1కోటి20లక్షలు నాడు-నేడు పథకం ద్వారా అందించారని తెలిపారు. పాఠశాలను జూనియర్ కళాశాలగా త్వరలో అప్‌గ్రేడ్ చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైకాపా నాయ కులు ఉన్నారు.

## పమిడిపాడులో రామచంద్రస్వామికి జనసేన పూజలు

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త : మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆదివారం జనసేన నాయకులు వల్లభ రాజస్వామి దేవస్థానంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో ఆలయంలో రామచంద్రస్వామి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ



సందర్భంగా అయోధ్య రామాలయం ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలాని మాట్లాడుతూ గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలుసుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని రాములవారిని కోరటం జరిగిందన్నారు. స్వామి వారి దయతో అన్ని వర్గాల ప్రజలు కుల,మతాలకతీతంగా ఐక్యతతోముందుకు వెళుతున్నారని తెలిపారు. జనసేన పార్టీ విజయం సాధించాలని ఈ సందర్భంగా పూజలు చేసామని సయ్యద్ జిలాని తెలిపారు. కార్యక్ర మంలో జివిఎస్ ప్రసాద్, షేక్ అష్రూఫ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయలో లెనిన్ 100వ వర్ధంతి

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త : సిపిఐ కార్యాలయంలో ఆదివారం విఐ లెనిన్ 100వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళి తెలిపారు. నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. లెనిన్ స్ఫూర్తితో అనేక దేశాలకి స్వాతంత్రం ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. విజ్ఞానాన్ని ప్రపంచ దేశాలకు అందించడంలో రష్యాదేశం అనేక దేశాలకు ఆర్థిక రాజకీయ పాఠాలను నేర్పిన ఘనత లెనిన్‌కు దక్కుతుందన్నారు. కులాల మధ్య మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టటం హేయమైన చర్య అన్నారు. సమాజ స్థాపన కోసం కమ్యూనిస్ట్ పార్టీలు చేసే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలనిఅప్పడే నిజమైనటువంటి లెనిన్ మహాసేయుడికి నివాళిగా సిపిఐ నాయకులు తెలిపారు.

## అన్నవరంలో డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ

రొంపిచర్ల, జనవరి 21 ప్రభాతవార్త : మండలంలోని అన్నవరం గ్రామంలో మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరామ్ అధ్యక్షతన ర్యాలీ, సభ నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్‌చదలవాడ అరవిందబాబు, పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డా.కడియాల వెంకటేశ్వర్లు, నల్లపాటి రాము, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో పాటునియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ కోడెలశివప్రసాద్ టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాలలోకి రావటం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా తిరుగులేని విజయాలు సాధించటంతోపాటు రాష్ట్ర మంత్రిగా అనేక శాఖలకు సేవలందించారని గుర్తు చేసారు. అదే విధంగా ఏపి సభాపతిగా రాష్ట్రానికి ఆయన శాసనసభను ముందుకు నడిపారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా పల్నాడు ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో రాబోయే ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులుమెట్టు వెంకటేశ్వరరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి, రావెల సత్యనారాయణ, గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కుర్తిలో టిడిపి నాయకుల పర్యటన

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త : మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర పార్టీ మెడికల్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి వారు ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. యువకుల ఉపాధికి, విద్యానిధి వంటి పథకాలు వైకాపా లేకుండా చేసిందన్నారు. టిడిపి హాయంలో ఇన్నోవా కార్లను



బలహీనవర్గాల వారికి అందించి వారి ఉపాధికి అండగా నిలిచిందన్నారు. టిడిపి ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై గ్రామంలోని పలు కుటుంబాలు పార్టీలోకి రావటం సంతోషమని తెలిపారు. బలహీనవర్గాల వారి కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించారని వైకాపా ప్రభుత్వానికి వారి పట్ల సరైన చిత్తశుద్ధి లేదని నాయకులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, బొడ్డపాటి పేరయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు,

## గాదెవారిపల్లె పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త: మండలంలోని పెద్దకొదమగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రహ్మనాయుడు కాలనీలో గాదెవారిపల్లె పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గత రెండు నెలలుగా బ్రహ్మనాయుడు కాలనీలో విషజ్వరాలు ప్రబలడంతో విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ అధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు సర్పంచ్ మారాసు శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక వైద్యుల ద్వారా మెడికల్ క్యాంపును కూడా నిర్వహించామని తెలిపారు. పీహెచ్‌సీ వైద్య అధికారి విజయనాయక్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కోసం 10 మందిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది శ్రీనివాసరావు, రజిని, గ్రామ పంచాయతీ సిబ్బంది గుబిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా రహదారి: పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని సత్యసాయిబాబా దేవాలయం సమీపంలో రహదారి అధ్వానంగా ఉంది. చెత్తాచెదారం, వ్యర్థపదార్థాలు రహదారిలో వేయడం వల్ల అటువైపు వెళ్లే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. మురుగుకాలువలో వ్యర్థాలు ఉండటం వలన మురుగునీటి పారుదల లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ ప్రాంత సమీపంలో వడ్డెర, యాదవ, కుమ్మరి, గౌండ్ల సామాజిక వర్గాలు ఉన్నారు. గృహాల నుంచి వచ్చే మురుగు పారుదల లేక నిల్వ చేరడంతో దుర్వాసన గుబాయిస్తుంది. గ్రామ పంచాయతీ అధికారులు మురుగు కాలువల పూడిక తీయించక పోవడం, వ్యర్థాలు తొలగించడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి మృతి చెందితే స్మశానానికి తీసుకెళ్లడానికి దారిలేక అవస్థలు పడ్డామని ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వ్యర్థాలు తొలగించి, మురుగు నీరు పారేలా చూసి రహదారి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వరికపూడిశెలకు ఉత్తుత్తి శంకుస్థాపనతో మోసం చేసిన జగన్: జీవి

వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త: అధికారంలోకి రాగానే ఏడాదిలోగా వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఉత్తుత్తి శంకుస్థాపన చేసి పల్నాడు ప్రాంత ప్రజలను సీఎం జగన్ దగా చేశారని జిల్లా తెదేపా అధ్యక్షులు జీవ.ఆంజనేయులు విమర్శించారు.



ఆదివారం ఛలో వరికపూడిశెల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. జనసేన, సీపీఐ, సీపీఎం, ప్రజాసంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. సిరిగిరిపాడు నుంచి భారీ ర్యాలీగా తరలివెళ్లి సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జీ.వీ మాట్లాడుతూ ఎన్నికలకు 6 నెలల ముందు కొబ్బరికాయ కొడితే అది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టును పూర్తి చేసి జగన్‌రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. అసత్య వాగ్ధానాలతో ప్రజలు మోసం చేయడం మానుకోవాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తామన్నారు.

## గ్రామాల్లో 'వికసిత్ భారత్'

నూజెండ్ల,జనవరి21,ప్రభాతవార్త: మండలంలోని ఐనవోలు, పెద్దవరం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, డాక్టర్ పుష్పేంద్రకుమార్,



తోక ఆంజనేయులు, ధూపాటి సురేష్, బీజేపీ నాయకులు మేడం రమేష్, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 41వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె


వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త: స్థానిక సురేష్‌మహల్ రోడ్డు నందు అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 41వ రోజు ఆదివారం కొనసాగింది. మండలంలోని విఠంరాజుపల్లి చెరువు వద్ద నిరసన కార్యక్రమం



నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పీఆర్కే ప్రత్యేక పూజలు

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీనగరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ



ప్రాంగణంలో జరుగుతున్న కల్యాణ మండపం పనులను పరిశీలించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వరికపూడిశెలపై రాష్ట్ర నిర్ణయం తెలపాలి

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్తః వరికపూడిశెల నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం కేఆర్‌ఎంబీకి ఫిర్యాదు చేస్తాననడంపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుందో ప్రజలకు తెలపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరికపూడిశెలపై టీడీపీవి ఎన్నికల స్టంట్, చిత్తశుద్ధి లేని యాత్రలు అని అన్నారు. ప్రతినెలా



వరికపూడిశెలపై స్థానిక ఎమ్మెల్యే సమీక్ష నిర్వహిస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎన్ని సమావేశాలు నిర్వహించారో తెలపాలని అన్నారు. వరికపూడిశెలపై చిత్తశుద్ధి ఉన్న పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్, పట్టణ అధ్యక్షుడు బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేసిన జగన్ః జీవీ

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్తః ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి రైతులను మోసం చేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జి ఎరిక్సన్‌బాబుతో కలిసి వెల్దుర్తి మండలంలోని వరికపూడిశెల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శిం చారు. జగన్‌కు ఈ ప్రాంతంపై కనికరం లేదన్నారు. జిల్లా మంత్రి అంబటి రాంబాబు జలవనరుల శాఖా మంత్రిగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి సాగునీరు



అందించేందుకు శ్రద్ధ చూపడం లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మరోమారు మోసం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం వరికపూడిశెల డ్రామా ఆడుతున్నారన్నారు.

### ప్రజలను మభ్య పెట్టేందుకే : బ్రహ్మారెడ్డి

పల్నాటి ప్రజలను మభ్య పెట్టేందుకే వైసీపీ వరికపూడిశెలను తెర మీదకు తీసుకొచ్చిందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. తన తల్లి దుర్గాంబ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెల్దుర్తి మండల రైతాంగానికి సాగునీటి నిమిత్తం జెర్రివాగు పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను చంద్రబాబు పూర్తి చేసి రైతాంగానికి అంకితమిస్తారన్నారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందు వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం మోసం కాగా జగన్ అని ప్రశ్నించారు. వరికపూడిశెల పూర్తి చేస్తేనే ఓట్లు అడుగుతానన్న స్థానిక ఎమ్మెల్యే పీఆర్కే ఇప్పుడు మాట మార్చారన్నారు. మీ బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టీడీపీనే అని, వరికపూడిశెల పూర్తి చేసి తీరుతామని బ్రహ్మారెడ్డి అన్నారు. అనంతరం శిరిగిరిపాడులో మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డిని కలుసుకొని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, నేరేటి వీరాస్వామి, కొమెర దుర్గారావు, మూర్తి, సీపీఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వజ్రంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలని ఇలా సర్దేయండి !



మనసుకు నచ్చిన పుస్తకాలు కొంటాం. స్నేహితుల నుంచి కానుకగానూ అందుకుంటాం. ఇంట్లో శ్రీహరిలో, పిల్లలకో ఆ అభిరుచి ఉంటే ఇక చెప్పేదేముంది? ఇంటి నిండా అవే. చిక్కంతా ఎక్కడంటే.. ఒక్కసారి అలమరలో సర్దితే ఏళ్లపాటు వాటిని బయటకు తీయం. దీనికన్నా గృహాలంకరణ వస్తువులతో కలిపి సర్దితే.. నిత్యం కంటికి కనిపిస్తూ, సమయం దొరికినప్పుడల్లా చదువుతాం. పద్ధతిగా సర్దితే పుస్తకాలూ ఇంటి అందాన్ని పెంచేస్తాయి అంటున్నారు ఇంటీరియల్ డిజైన్లు. ముందుగదిలో సెరామిక్ డెకటేటివ్ వస్తువులు, పలురకాల అలంకరణ వస్తువుల మధ్య నాలుగైదు పుస్తకాలను సైజుల వారీగా సర్దాలి. రచయితపేరు కనపడేలా పెడితే మరీ మంచిది. చేతికందేట్లుగా ఉంచితే చదవాలనిపించినప్పుడు తేలికగా తీసుకోవచ్చు. మొక్కలు, పుస్తకాలు జత చేసి సర్దితే కొత్త లుక్ వస్తుంది. ఇందుకోసం మనీప్లాంట్ వంటి తీగజాతి ఇండోర్ ప్లాంట్స్‌తోపాటు స్నేక్‌ప్లాంట్స్‌నూ ఎంచుకోవచ్చు. అలమరాల్లో ఒక కుండీ.. ఆపక్కనే ఆరేడు పుస్తకాలుంటే చూడ్డానికి బాగుంటుంది.

**కళాకృతులతో..** ఇంట్లో గోడలకి లేతరంగులున్నాయా? అయితే షెల్ఫ్‌కి ముదురు రంగు వేయండి. ఇందులో ప్రతి అలమరలో రెండు నుంచి నాలుగు పుస్తకాలను మాత్రమే సర్దుతూ.. వాటికి పక్కగా ఏదైనా కళాకృతులను ఉంచాలి. ఫొటోఫ్రేంలుంచినా అందమే. ❑

## టొమాటో నిగారింపు




**వంటకాలకు అదనపు రుచిని అందించే టొమాటో ఆరోగ్యానికే కాదు, చర్మ సంరక్షణకూ ఉపయోగపడుతుంది. అదెలాగంటారా?**

- దుమ్మూధూళీ చేరితే చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దీంతో మృతకణాలు మొదలై మోము నిర్జీవంగా మారుతుంది. ఇలాంటప్పుడు టొమాటో రసంలో కాస్త కలబంద గుజ్జుని కలిపి రాసి ఆరాక చల్లటి నీటితో కడిగేస్తే సరి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లూ, సహజ యాంటీ టానింగ్ లక్షణాలూ. చర్మ లోతుల వరకూ శుభ్రం చేస్తాయి. ఫలితంగా ముఖం కాంతిమంతంగా మెరిసిపోతుంది.
- కాలం ఏదైనా కొందరి చర్మం జిడ్డుగా ఉంటుంది. ఇలాంటప్పుడు అదనపు నూనెల్ని తొలగించి మెరిసిపోయేలా చేయాలంటే. టొమాటో రసంలో కాస్త తేనె కలిపి రాయండి. పావుగంటయ్యాక గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకుంటేసరి. ఇందులోని పోషకాలు అదనంగా ఉత్పత్తి అయ్యే నూనెల్ని అడ్డుకోవడమే కాదు.. ముఖాన్నీ మెరిపిస్తాయి.
- వీటిలో ఉండే విటమిన్ ఎ,సి,కెలు సహజ కెన్సర్లుగా పని చేస్తాయి. పిహెచ్ స్థాయుల్ని కాపాడతాయి. రెండు చెంచాల టొమాటో గుజ్జులో నాలుగైదు చుక్కల టీ ట్రీ ఆయిల్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి ఆరాక శుభ్రం చేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తుఉంటే క్రమంగా చర్మంపై ఏర్పడే పగుళ్లు, యుక్నే తుగ్గముఖం పడతాయి. తేమగానూ ఉంటుంది. ❑

## ఈ గిరి పుత్రికలు ప్రత్యేక నైపుణ్యాలతో ..

గిరిజనులంటే సమాజంలో ఒక రకమైన చిన్న చూపు ఉంటుంది. చదువురాదు, లోక జ్ఞానం తెలియదన్న అపవాదూ వారిపై ఉంది. కానీ రోజులు మారుతున్నాయ్. గిరిజన ప్రాంతాల్లో పుట్టిన కొందరు మహిళలూ పై చదువులు చదువుకొని ఉన్నత స్థానాల్ని అధిరోహిస్తున్నారు. తమలో ఉన్న ప్రత్యేక నైపుణ్యాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. వైకల్యాన్ని జయించి దేశానికి పేరు తెచ్చిన వారి కొందరు. మరి, ఈ ఏడాది తమ శక్తి యుక్తులతో మేటిగా నిలిచిన కొందరు గిరి పుత్రికల స్ఫూర్తి ప్రయాణం మీకోసం.

**గాజు తెరను బద్దలుకొట్టి !** చదువుతోనే జీవితంలో



గోల్మెయ్

ఉన్న స్థానాల్ని అధిరోహించ్చు. మణిపూర్‌కు చెందిన గోల్మెయ్ కాబుయ్ కూడా ఇదే సిద్ధాంతాన్ని నమ్మింది. అక్కడి నాగా గిరిజన తెగలో పుట్టినా చదువుతోనే తన జీవితానికి పూల బాట వేసుకోవాలని నిర్ణయించుకుందామె. లాయర్ కావాలన్న ఆశయాన్ని పెట్టుకున్న ఆమె. ఇంఫాల్‌లోనే ఎల్ఎల్‌బి పూర్తి చేసింది. ఆపై 1995లో మణిపూర్ జ్యూడీషియల్ సర్వీస్‌లో గ్రేడ్-3 ఆఫీసర్‌గా చేరిన కాబుయ్. ఈ ఏడాది మార్చిలో మణిపూర్ హైకోర్టులో రిజిస్ట్రార్ జనరల్‌గా పదవీ విరమణ పొందారు. ఇలా మణిపూర్ హైకోర్టులో రిజిస్ట్రార్‌గా, రిజిస్ట్రార్ జనరల్‌గా పనిచేసిన తొలి మహిళగా గుర్తింపు పొందారు కాబుయ్. ఇక ఈ ఏడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం ఆమెను మణిపూర్ హైకోర్టు జడ్జిగా నియమించింది. తద్వారా ఆ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి జడ్జిగా బాధ్యతలందుకున్న తొలి మహిళగా, తొలి గిరిజన మహిళగా కీర్తి గడించారామె. ఇలా గిరిజన మహిళే అయినా గాజు తెరల్ని బద్దలుకొట్టి తన కమ్యూనిటీలో ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు కాబుయ్.

**చూపు లేకపోయినా సాధించింది....** శారీరక, మానసిక వైకల్యాలుంటే జీవితంలో ఏదీ సాధించలేమనుకుంటాం. కానీ ఇలాంటి వైకల్యాల్ని జయిస్తూ సరికొత్త చరిత్ర లిఖిస్తున్నారు కొందరమ్మాయిలు. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామ రాజు జిల్లాకు చెందిన వలసనైన రవని ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. పేద కుటుంబంలో పుట్టినా, పుట్టకతోనే చూపు లేకపోయినా.. క్రికెట్‌లో రాణించాలని లక్ష్యంగా పెట్టుకుందామె. రంగసింగపాడుకు చెందిన గిరిజన బాలిక అయిన రవని. విశాఖలోని భీమిలికి దగ్గర్లోని నేత్ర విద్యాలయంలో చదువుకుంటూ క్రికెట్ కోచింగ్ తీసుకుంది. కుటుంబ పరిస్థితుల్ని, తనకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకు సాగిన ఆమె. ఈ ఏడాది బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ప్రపంచ పోటీల్లో భారత క్రికెట్ జట్టు తరపున ఆడింది. ఈ సారే క్రీడల్లో క్రికెట్‌ను తొలిసారి ప్రవేశపెట్టారు. అయితే ఈ పోటీల్లో ఫైనల్ చేరిన మన అమ్మాయిలు.. ఆస్ట్రేలియాను చిత్తు చేసి బంగారు పతకంతో తిరిగొచ్చారు. ఇలా ఈ టోర్నీలో భారత విజయంలో కీలకపాత్ర పోషించింది రవని. మేం ఐదుగురం సంతానం. అందులో ముగ్గురం అంధులమే మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబంమాది. ఇలాంటి పరిస్థితుల్లోనూ అమ్మానాన్నలు నా ఇష్టాయిష్టాలకే ప్రాధాన్యమిచ్చి క్రికెట్‌లో నన్ను ప్రోత్సహించారు. అందుకు వారికి రుణపడి ఉంటా. భవిష్యతుత్తలో మరింతగా రాణించి దేశానికి పేరు తీసుకురావడమే నా



రవని

లక్ష్యం. అంటోన్న ఈ గిరిజన కెరటం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.

**రాయమతి..మిల్లెట్ క్వీన్ ...** ఈ ఏడాదిని మిల్లెట్ సంవత్సరంగా గుర్తించి.. చిరుధాన్యాల గొప్పదనాన్ని ప్రపంచవ్యాప్తం చేస్తోంది భారత ప్రభుత్వం. ఇలాంటి చిరుధాన్యాల్ని సాగు చేస్తూ మిల్లెట్ క్వీన్ ఆఫ్ ఇండియాగా పేరు సంపాదించుకుంది రాయమతి గివురియా. ఒడిశాలోని కుందురా అనే గ్రామానికి చెందిన



రాయమతి

అనే పల్లె. అక్కడి గిరిజన మహిళ అయిన ఆమె.. అప్పటివరకూ వరి సాగుతో నష్టాలే చవిచూసింది. ఆపై రసాయనాలను పక్కన పెట్టి సేంద్రియ సాగువైపు దృష్టి మళ్లించింది. ఉన్న ఎకరం పొలంలో అప్పు చేసి రాగి సాగు మొదలు పెట్టింది. తొలి తిగుబడిలో కొంత ఇంటికీ, విత్తనాలకీ ఉంచి, మిగతాది స్నేహితులకు పంచింది. తమతోపాటు కొందరికైనా ఆకలి బాధ తప్పించాలన్న తాపత్రయం ఆమెది. నెమ్మదిగా ఇంటి ఆర్థిక పరిస్థితి మారడం చూసి.. చాలా మంది ఆమెను అనుసరించారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల మహిళా రైతులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించింది. కొంత పొలాన్ని కౌలుకి తీసుకొని ఇతర గిరిజన మహిళ ఆమె. చిధాన్యాల్ని సాగు చేయడమే కాదు.. వాటిలోని పోషకాల గురించీ అందరికీ వివరిస్తోంది. రోజంతా పొలంలో కష్టపడ్డా. నీరంస ఉండదు. జబ్బుల బారినా పడను. చిన్నప్పుడు నాన్న, నానమ్మ చిరుధాన్యాలను పండిస్తుంటే వెంట వెళ్లేదాన్ని. వాటి పేర్లు తెలుసుకునేదాన్ని. ఇంత ఆరోగ్యంగా ఉన్నామంటే వాటి పుణమే అన్న నాన్నమ్మ మాటనాకింకా గుర్తే! అవి కనుమరుగవడం నా మనసును కలచివేసింది. అలా వదిలేస్తే.. రేపటి తరాల పరిస్థితేంటి అనిపించింది. అందుకే సేకరించడం మొదలు పెట్టానంటోన్న 36 ఏళ్ల రాయమతి వద్ద అంతరించిపోతున్న 72 రకాల వరివంగడాలు, 30 రకాల సిరిధాన్యాలు ఉన్నాయి. వాటిని ఇతరులకూ పంచుతూ వాటి ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు తోటిరైతులకు శిక్షణ కూడా ఇస్తోంది. ఇప్పటివరకూ 2500 మందికి చిరుధాన్యాలసాగు, సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ ఇచ్చిన రాయమతిని ఒడిశా ప్రభుత్వం రిసోర్స్ పర్సన్‌గానూ నియమించింది. ఇక ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన జి20 సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం అందుకొని వార్తల్లోకెక్కింది గిరిజన మహిళా రైతు. జీనోమ్ సేవియర్, ఉత్తమ రైతు వంటి ఎన్నో పురస్కారాలనూ అందుకుందామె.

**రాత మార్చిన రాగి ....** రోజంతా పొలంలో కూలీనాలీ చేసినా, నిర్మాణాలు జరిగే చోట రాళ్లెత్తినా పిల్లలకు కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితి ఆమెది. ఆకలిని ఆపడానికి ఉన్న మార్గాలేంటా అని వెతుకుతోన్న తరుణంలోనే రాగి కనిపించింది. సుబాస మొహంతాకు, ఇక అప్పటి నుంచి వాళ్ల కుటుంబం ఆకలితో పడుకోలేదు. సుబాసది ఒడిశాలోని సింగార్‌ఫుర్



సుబాస

చిరుధాన్యాలపై దృష్టిపెట్టింది. ఇలా మిల్లెట్స్‌ను సాగుచేస్తూ, వీటి ప్రాముఖ్యతను అందరికీ తెలియజేస్తూ తనదైన రీతిలో వీటిపై అవగాహన కల్పిస్తోన్న సుబాస కూడా ఈ ఏడాది జీ 20 సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం అందుకొని వార్తల్లో నిలిచింది. చిరుధాన్యాల సాగుకు ఎక్కువ నీరు అవసరం లేదు. పైగా తక్కువ వ్యవధిలో దిగుబడి చేతికొస్తుంది. వీటిపై దృష్టిపెడితే పస్తులతో పడుకొనే వారుండరు అని ఈమె ప్రస్తుతం ఒడిశా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోంది. చిరుధాన్యాలను ఇతర రాష్ట్రాలకూ పంపిణీ చేసి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తోంది. గ్రామంలోని వారంతా 45ఏళ్ల సుబాసను మండియా మా అంటే రాగిమాత అని పిలుచుకుంటారు. ఈ ఏడాది గ్లోబల్ మిల్లెట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని ప్రధాని మోదీ చేతా ప్రశంసలందుకుందీ మహిళా రైతు. ఉత్తమ రైతుగా రాష్ట్ర జాతీయ పురస్కారాలనూ అందుకుందీమె. ❑

## ఉంగరం బ్రేస్‌లెట్ జోడీ..







ఎన్ని నగలున్నా 'కొత్తగా ఏమున్నాయి' అని ఆలోచించే యువతరం.. ఇప్పుడు ఈ బ్రేస్‌లెట్ ఉంగరాల జోడీపై మనసు పడుతోంది. ఫ్యాన్సీవైనా, బంగారం వంటి విలువైన లోహమైనా సరే.. రెండూ ఒకేలా ఉండాలని కోరుకుంఒంది. వారిని మెప్పించేందుకు పచ్చలూ, కెంపుల, వజ్రాలను పోలి ఉండే విలువైన రాళ్లతో చేసిన ఈ ఫ్యాన్సీ నగల డిజైన్లు కూడా అలాంటివే వీటిని చూస్తే మీరూ మనసు పారేసుకుంటారు. ఓ లుక్కేయండి.







## శబ్ద తీవ్రత సమస్యకు..

ఉదయాన్నే నిద్ర లేపే అలారం దగ్గర నుంచి.. పడుకునే ముందు చూసే టివి వరకు రోజూ రకరకాల తీవ్రతలు గల శబ్దాలు వింటుంటాం. అయితే మన చెవిలో చాలా సున్నితమైన కణాలుటాయి. ఇవి శబ్ద తీవ్రతను కొంతవరకు మాత్రమే తట్టుకోగలవు. కానీ.. మనం వినే మితిమీరిన శబ్దాలు ఈ కణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంటాయి. ఈ క్రమంలో మనం పూర్తిగా వినికిడి శక్తిని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. పైగా ఇలా కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి మనం పొందగలిగే అవకాశాలు చాలా తక్కువని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అధిక బరువు సమస్యను వ్యాయామాలు డైటింగ్‌లతో ఎలాగైతే పరిష్కరిస్తామో.. శబ్ద తీవ్రత సమస్య ను కూడా 'నాయిస్ డైటింగ్'తో నియంత్రించవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం..

మనం సాధ్యమైనంత వరకు చెవులకు ప్రమాదం కలిగించే శబ్దాల నుంచి దూరంగా ఉండడం మంచిది. శబ్ద తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటే మన చెవులకు అవి అంత ప్రమాద మని గుర్తుపెట్టుకోండి.



**ఇవి పాటిం చండి...** శబ్ద కాలుష్యం గురించి విశ్లేషించేటప్పుడు మనం రెండు విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. మొదటిది. మనం వినే శబ్దం ఎంత తీవ్రత కలిగుంది? రెండోది.. ఆ శబ్దాన్ని మనం ఎంతసేపు వింటున్నాం. 80-85 డెసిబెల్స్ తీవ్రతతో ఉన్న శబ్దాన్ని 15-30 నిమిషాల పాటు వింటే మన వినికిడి శక్తి దాదాపు పాడవుతుందని నిపుణుల అంచనా. ఈ క్రమంలో మనం తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలేంటో చూద్దాం..


**ఇయర్ ప్లగ్స్ వాడండి..** అధిక తీవ్రత గల శబ్దాల నుంచి చెవులను రక్షించేందుకు ఇయర్ ప్లగ్స్‌ను వాడండి. ఒకవేళ శబ్దం వెలువడే చోట మీరు కచ్చితంగా ఉండాల్సిన పరిస్థితి ఉంటే ఇయర్ ప్లగ్స్ వాడడం వల్ల చెవులకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.

**అంత సౌండ్ వద్దు ...** వివిధ రకాల గ్యాడ్జెట్లలో మ్యూజిక్ వినేటప్పుడు తక్కువ సౌండ్‌తో వినడం అలవాటు చేసుకోండి. వాటివల్ల మనం అధిక శబ్దాల నుంచి మన చెవులను రక్షంచిన వాళ్లమవుతాం. ఇది కాకుండా ఫోన్‌లో సంభాషించేటప్పుడు ఫోన్ వాల్యూమ్ తక్కువ చేసి మాట్లాడండి.

**60:60 రూల్ పాటించండి...** సంగీతం వినేటప్పుడు మ్యూజిక్ ప్లేయర్‌లో 60% వాల్యూమ్ పెట్టి వినండి. అది కూడా 60 నిమిషాల పాటే. ఆ తర్వాత చెవులకు కొద్దిసేపు విశ్రాంతి ఇవ్వడం అవసరం. ప్రైవేట్ పార్టీలు, కన్సర్ట్స్‌కి వెళ్లినప్పుడు స్పీకర్స్‌లో మ్యూజిక్ వినాల్సి వచ్చినప్పుడు ఇయర్ ప్లగ్స్ వాడండి. అవి దాదాపు 15 నుంచి 35 డెసిబెల్స్ వరకు శబ్దాన్ని మన చెవుల్లోకి వెళ్లడం నియంత్రిస్తాయి.

**కారులో జాగ్రత్త ..** సాధారణంగా కారులో ప్రయాణం చేసేటప్పుడు ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వింటుంటారు చాలామంది. కానీ అది ప్రమాదకరం. తక్కువ సౌండ్‌తో మ్యూజిక్ ఎంజాయ్ చేయడానికి ప్రయత్నించండి. ❑

## సృష్టికర్త భగవంతుడు



చాలా మంది మేము భగవంతుని పూర్తిగా నమ్మాం. అయినా దేవుడు మా మొర ఆలకించలేదు అంటూ ఉంటారు. అయితే భగవంతుని ఏదైనా కోర డానికి సర్వస్వ శరణాగతి ఎంత తేడా ఉందో తెలిపే ఉదాహరణ మనకు రామా యణంలో ఒకటి కనపడుతుంది. సీతమ్మ వారిని వెదుకుతూ వచ్చిన రామలక్ష్మణులకు హనుమ సుగ్రీవులు తారసపడటం వారి మైత్రి తర్వాత వాలి వధ గురించి చర్చకు వస్తుంది. ఈ సందర్భంలో సుగ్రీవుడికి రాముని మీద నమ్మకంలేక రెండు పరీక్షలు పెడతాడు. ఒకటి వాలి వధించిన దుందుభి కళేబరాన్ని కొంతదూరం అవతల పడేలా తన్నమనడం, రాముడు ఇది చేసినా, పూర్తిగా సుగ్రీవుడు వాలి రోజు కదిల్చే ఏడు సాల వృక్షాలలో కనీసం ఒకదానినైన కొట్టమంటాడు. రాముడు ఒకే బాణంతో ఏడు సాల వృక్షాలను కూల్చితే అపుడు సుగ్రీవుడు వెళ్లి వాలిని యుద్ధానికి పిలుస్తాడు. అయితే మొదటిసారి సుగ్రీవుడు యుద్ధంలో ఓడి వచ్చి తనను రక్షించలేదని రాముడిని అడిగితే ఇద్దరిలో తేడా గుర్తించ లేక పోయినందువల్ల వాలిని సంహరించలేదని చెబుతాడు రాముడు. రెండోసారి సుగ్రీవుడు మెళ్లో దండవేసి పంపిన తర్వాత కూడా వాలి సుగ్రీవుల మధ్య భీకరమైన యుద్ధం జరుగుతుంది. చివరకు సుగ్రీవుడు తన శక్తి కోల్పోయి ప్రాణాలు పోతున్నాయనే స్థితిలో రామునికోసం వెదికిన తర్వాతే రాముడు వాలిని సంహరిస్తాడు. ఎందుకిలా అని ఆలోచిస్తే ఇక్కడో మర్మం కనబడుతుంది. నిజానికి భగవానుడు సర్వాంతర్యామి. సకల చరాచర సృష్టికర్త అయిన భగవంతుడు. వాలిని గుర్తించలేకపోవడం అన్నది నిజం కాదు. దీనికి మొదటి కారణం రాముడు రామావతారంలో మానవుడిగానే ప్రవర్తిస్తాడు. కనుక ఒక మానవుడు ఒకే పోలికలతో ఉన్న ఇద్దరు కొత్త వ్యక్తులను ఎలా గుర్తించ లేడో అదే అక్కడ జరిగినట్లు మనం అర్థం చేసుకోవాలి. ❑

ఆధ్యాత్మికం

## అలిగి కూర్చుంటే..

**భార్యాభర్తల మధ్య గొడవలు, అలకలు సహజం. అలక కొంత వరకు ముద్దుగానే ఉంటుంది. హద్దు దాటితేనే దాంపత్య బంధం బీటలు వారటానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే...**

- ఇచ్చిన మాట తప్పినప్పుడు, పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాలను మర్చిపోయినప్పుడు భాగస్వామి మీద అలుగుతుంటారు. అయితే ఆ అలకను రోజుల తరబడి కొన సాగించొద్దు. గొడవ సద్దుమణకపోగా మరింత జటిలమవుతుంది. వారే తెలుసు కోవాలి అనే పంతం ప్రదర్శించకుండా మీరే విషయాన్ని ముందు చెప్పేయండి. ఎదుటివారు చెప్పే కారణాన్నీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నించండి.
- పని ఒత్తిడిలో ఉన్నప్పుడు నిజంగానే కొన్ని విషయాలు గుర్తుండకపోవచ్చు. అంతమాత్రాన విషయాన్ని అర్థం చేసుకోకుండా అలక చూపించవద్దు. ప్రతి చిన్న విషయానికీ ఇలా చేస్తుంటే



వారి దృష్టిలో చులకన భావం ఏర్పడుతుంది. మర్చిపోయినందుకు అవతలి ఆరు పశ్చాత్తాపాన్ని ప్రదర్శిస్తే, బెట్టు చేయకుండా శాంతించండి. వాళ్లూ మరోసారి ఇలా జరగకుండా ఆలోచిస్తారు. కాదూకూడదు నా పంతమే నెగ్గాలి అనుకుంటే ఒక్కోసారి మీకు నిరాశే ఎదురుకావొచ్చు. ఏదో ఒక దశలో రాజీకి రావడమే అలకకు అందం.❑

# అల్లు స్నేహలతారెడ్డి ముచ్చట్లు

వ్యాపార రంగాల్లో ఎపుడూ ముందుండే అల్లు కుటుంబం నుంచి అల్లు స్నేహారెడ్డి స్థాపించిన పికాబు9 సంస్థ నిర్మిసునతన్న ఫైర్‌ప్లే కార్నివల్సీ శనవారం వెబ్ కన్వెక్షన్‌లో నిర్వహించారు.. ఈ ఫ్యామిలీ కార్నివాల్ గ్రాండ్‌గా చేయటం కోసం షికాబు సంస్థ టాప్ స్టిచ్ సంస్థతో జతకట్టింది. ఈ కార్నివాల్‌లోకి ముఖ్య తారాగణంగా నటిస్తున్నారు. ఈసందర్భంగా



అల్లు అర్జునన మాట్లాడారు.. పుష్క షూట్‌లో మధ్యలో నఉంచి వచ్చానని, ఈ ఫైర్ ప్లై కార్నివాల్ ఇంత ఘనంగా ఏర్పాటుచేసిన అల్లు స్నేహారెడ్డి, నాగురెడ్డి , స్మిత రెడ్డికి అభినందనలు అని తెలిపారు., ఈ కార్యక్రమానికి మంచి సపోర్ట్‌చేసిన అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు.

## ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం

ఏషియన్ సినిమాస్ చాలా అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి అధునాతన టెక్నాలజీతో స్క్రీన్స్‌ని తీసుకురావటం చాలా ఆనందంగా ఉంది.. మా హనుమాన్ చిత్రంతో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం సంతోషంగా ఉందని దర్శకుడు ప్రశాంత్ వర్మ అనానరు. ఆర్సీపురంలోని ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్‌ను హనుమాన్ టీం ఘనంగా ప్రారంభించింది. హనుమాన్ చిత్ర దర్శకుడుప్రశాంత్ వర్మ హీరో తేజ సజ్జా నిర్మాత కె.నిరంజన్ రెడ్డితోపాటు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యర్నేని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దర్శకుడు ప్రశాంత్‌వర్మ మాట్లాడుతూ, మా హనుమాన్ చిత్రంతో ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం సంతోషంగా ఉందనానరు. ఏషియన్ సినిమాస్ చాలా అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి అధునాతన టెక్నాలజీతో స్క్రీన్‌ని తీసుకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఏషియన్ సునీల్ గారు లాంటి వారు




ఉండటం అనేది ఫిల్మ్‌మేకర్‌గా అదృష్టంగా భావిస్తున్నామన్నారు., సినిమాను ఇంత అద్భుతంగా ప్రోత్స హిస్తున్న సునీల్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, హనుమాన్ చిత్రానికి ప్రేక్షకులు చూపిస్తుననన అసాధారణమైన ప్రేమకు కృతజ్ఞతలు అన్నారు. హనుమాన్ సినిమాతోన ఈ ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం ఆనందంగా ఉంద న్నారు. ఇది మాకు, థియేటర్స్‌వారికి ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు.. కార్యక్రమంలో సునీల్ నారంగ్, భరత్ నారంగ్, జ్యేష్ట నారంగ్, మైత్రీ మూవీ మేకర్స్ యలమంచిలి రవిశంకర్, శశి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## 'గేమ్ స్టార్ట్' చేశాం... ప్రేక్షకులే గెలిపించాలి..

గీతాంజలి,నేహాసోలంకి నటించిన చిత్రం గేమ్ ఆన్... సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ ఇంగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈమూవీ ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. దక్శకుడు దయానంద్ మాట్లాడుతూ, కమర్షియల్ స్క్రిప్ట్‌ను రా అండ్ రస్టిక్‌గా చిత్రీకరించారు.. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుం




దన్నారు. ఈ గేమ్‌ను ఎవరు ఆడిస్తున్నారు.. అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కింది.. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. కచ్చితంగా మాసినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇస్తుందనానరు. కార్యకమంలో ఆదిత్యమీనన్, నేహా సోలంకి, గీతానంద్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫోటో లుక్: ఆలియాభట్

## అయోధ్య రాముడికి 'మిషన్ సి 1000' పాట అంకితం

అయోధ్య రామమందిరరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న నేపథనయంలో శ్రీరామచంద్ర భగవానుడికి అంకితం ఇస్తూ ఎస్‌వి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన 'మిషన్ సి 1000' సినిమా యూనిట్ శ్రీరాముడి పాటను విడుదల చేసింది.. బిజెపి గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమమహేంద్ర ఆవిష్కరించారు.. సంగీత దర్శకుడు శ్రీధర్ ఆత్రేయ ఈ సంగీతం



అందించారు.. రాముడి పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు.. తేజేశ్వర్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. అన్ని పనులు పూర్తిచేసి మార్చిలో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తేజేశ్వర్ తెలిపారు. ఈసినిమాలో తేజేశ్వర్, ప్రజ్ఞ నయన్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రంలోని ఇతర కీలకపాత్రల్లో జెపి, సుధ, కబీర్ సింగ్, సంజయ్ పాండే, అనీష్ కురువిల్లా నటించారు. స్పెషల్ క్యారెక్టర్‌లో కాళిచరణ్ మహారాజ్ నటించారు.

## 'ఊర్వి' హిట్ అందుకుంటుంది

నంజనా ఫిలింస్ లయన్ గిరి వయ్యాపుల నిర్మాతగా రూపొందుతున్న చిత్రం ఉర్వి... న్యూ ఏజ్ లవ్‌స్టోరీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ద్వారా కిరణ్ అనే దర్శకుడు పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 12 విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నవీన్‌యాదవ్‌ను మాట్లాడుతూ, కిన్పంచారు. కిస్మస్ వంటకాలను ఆస్వాదించారు.పయ్యావుల కేశవ్



మాట్లాడుతూ, ఈచిత్రం ఇంత విజయం సాధించటానికి మహేష్‌బాబు అవసరం అన్నారు., కార్యక్రమంలో నటుడు మహేష్, దర్శకుడు కిరణ్ ప్రస్తుతం సమాజంలో ఆయన లేకపోతే, మేం ఎవ్వరికీ లేమన్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో చేసిన ఫస్ట్ హారర్ ఫిల్మ్ అనానరు. ప్రస్తుతం మన సమాజంలో జరుగుతున్న ఒక అంశాన్ని తీసుకుని ఈ సినిమా తీయం జరిగిందన్నారు.. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందన్నారు.. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నామన్నారు.. కార్యక్రమం లో నటుడు మహేష్, సంగీత దర్శకుడు లక్ష్మణసాయి తదితరులు మాట్లాడారు.

## '105 మినిట్స్' సంగతులు

**మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది?**

మొదట టాలీవుడ్ ఇండస్ట్రీలో రైటర్‌గా పనిచేశా... నేను కథలు రాయటం మొదలుపెట్టి డైరెక్షన్ ట్రైల్స్‌లో ఉండగా, నాకు వచ్చిన సినిమా '105 మినిట్స్' 105 మినిట్స్ ఒక కొత్త కాన్సెప్ట్ అసలు ఈ ఆలోచన ఎలా వచ్చింది? 100 కథలు చాలానే వస్తుంటాయి.. నేను ఒక సినిమాకు డైలాగ్ వెర్షన్ రాస్తున్నపుడు డిఫరెంట్ క్యారెక్టర్స్ డిఫరెంట్ లొకేషన్స్ , టైం పీరి యడ్స్...అలా రాయటం జరిగింది. కానీ ఒకే క్యారెక్టర్‌ని ఒక పర్టిక్యులర్ టైంలో ఒక లెంగ్త్ షాట్ తీస్తే,, ఎలా ఉంటుంది? అన్నఆలోచన వచ్చింది. రియల్ టైంలో తీయాలనే ఆలోచన వచ్చింది.. అలా మొదలైంది.. ఈ చిత్రం. కథ తయారు చేసుకున్న తర్వా త చాలామందికి చెప్పాను.. కానీ అదల మరుగున పడిపోయి లాక్‌డౌన్‌లో మళ్లీ బయటికి వచ్చింది.. బొమ్మక్ శివ గారికి నాకు మంచి రిలేషన్ ఉండటం ఆయన నేను ఒక కమర్షియల్ సినిమా తీయాలని అనుకున్నాం... కానీ అపుడు హీరో డేట్స్ అడ్జస్ట్ అవ్వకపోవటం వల్ల ఈ కథను విన్పించటం జరిగింది... కథ చెప్పాను.. సింగిల్ క్యారెక్టర్ సింగిల్ క్యారెక్టర్‌తో రెండున్నర గంటలు ఎలా కూర్చొబెడతావు రాజు అని అడిగారు.. కూర్చొబెడతాను.. మ్యూజిక్ బ్యాగ్రౌండ్ చాలా ఇంపార్టెంట్ అన్నాను. నేను ఇంతకుముందు ఏం చేశాను... అని కూడా అడక్కుండా కథని, నన్ను నమ్మారు.



**ఈ 105 మినిట్స్ టైటిల్‌కు జస్టిఫికేషన్ ఏంటి?**

ఇది రియల్ టైంలో మీకు అకనకడ కూర్చొని లైవ్‌లో మీరుచూస్తే ఎదురుగా జరుగుతుందో అలా అన్పించే కథ... ఒక్క ఫ్రేమ్ కూడా ఎక్కువ రాలేదు.. కరెక్ట్‌గా ఎగ్జాక్ట్ 105 మినిట్స్‌లోన కంప్లీట్ చేశాం.

**హన్సికను తీసుకోవటం ఎలా అన్పించింది?**

హన్సికగారు మా ప్రాజక్టు ఒప్పుకోవటం చాలా హ్యాపీ... ఫస్ట్ కథ అనుకున్నపుడు సింగిల్ షాట్ అనుకోలేదు.. కానీ మా డిఓసి కథ విన్నాక, ఇది సింగిల్ షాట్‌లో చేయొచ్చు కదా అని ఐడియా ఇచ్చారు.. సింగిల్ షాట్ అనేది నేను వినలేదు.. కానీ అలాంటిది ఒకటి ఉంది దాని గురించి ఒక రిఫరెన్న ఇచ్చాడు.. ఆ రోజు నుంచి మా డిఓపి కిషోర్ నేను చాలా గ్రౌండ్‌వర్క్‌చేశాం...స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసుకుని స్టోరీ బోర్డ్ చేసుకున్నాం. చేసుకుని స్క్రిప్ట్ వర్క్ సోస్టరీ బోర్డు కలిపి హన్సికగారికి చెప్పాం... వినగానే ఎక్సయిట్ అయ్యి యాక్సెప్ట్ చేయటం కూడా మాకు చాలా ఆనందంగా అన్పించింది

**డెబ్యూ డైరెక్టర్ అయ్యుండి కూడ మంచిగా గారితో చేయటం ఎలా అన్పించింది?**

హన్సికగారు ఎపుడ ఏం చేశారు.. అని కూడ అడగలేదు. కథ నచ్చి క్యారెక్టర్‌లో ఎలా చెప్తే అని చేశారు. హన్సికగారు ఈసినిమా చేయటం చాలా హ్యాపీ.. ఒక గ్లామర్ గాలిని రెండో షేడ్‌లో చూపిద్దాం అన్న ప్రయత్నం సక్సెస్ అయ్యింది.

**మీరు ప్రొడ్యూసర్ అనుకున్నట్టుగానే సినిమా కంప్లీట్ అయ్యింది?**

100 శాతం సక్సెస్ అయ్యాం.అనుకున్నది అనుకున్నట్టుగానే తీశాం... ఒక గ్లామర్ గర్ల్‌ని చాలా డిఫరెంట్‌గా చూపించాం.. హీరోయిన్ అంటే సాంగ్స్, రొమాన్స్ అని కాకుండా ప్రతి ఫ్రేమ్‌లోన పెర్ఫామెన్స్ ఉంటుంది.

**ఈ సినిమాతో ఆడియెన్స్ ఎలా కూర్చొబెట్టబోతున్నారు?**

ఈసినిమాలో సాంగ్స్‌లేవు... ఎంటర్‌టైన్‌మెంట్ లేదు.. డైలాగులుకూడా లేవు.. కానీ స్క్రీన్‌ప్లే బాగుంటుంది. నార్మల్‌గా ప్రతి ఒక్కరూ నెక్ట్స్ ఏంటి? అనేది కనిపెడతా ఉంటారు. కానీ ఛాలెంజ్ చేసి చెబుతున్నా.. నెక్ట్స్ ఏం జరుగుతుందనేది తెలుసుకోవటంచాలా కష్టం.. నెక్ట్స్ మినిట్ కాదు నెక్ట్స్ సెకండ్ కూడా ఏం జరుగుతుంది? ఎక్స్‌పెక్ట్ చేయలేరు.. ఆడియెన్స్ కచ్చితంగా సినిమా ఎంజాయ్ చేస్తారు.

**ఫైనల్‌గా థియేటర్స్‌కు ఆడియెన్స్ రావాలంటే ఏం చెబుతారు?**

కొత్త కాన్సెప్ట్ , పాటులు, ఫైట్లు, కామెడీ ఎలా చాలా ఉంటాయి సినిమాల్లో... కానీ అవేంలేకుండా ఒక కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా '105 మినిట్స్'.. స్క్రీన్‌ప్లే బేస్ చేసుకుని తీసుకున్న సినిమా ఇది.. ప్రతి ఆడియెన్ కచ్చితంగా ఎంజాయ్ చేసే సినిమా ఇది.

## సమాజానికి స్ఫూర్తినిచ్చేలా 'కంచర్ల'

ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచ్ల ఉపేంద్ర హీరోనగా, మీనాక్షి జైస్వాల్, ప్రణీత హీరోయిన్లుగా రెడ్డెం యాదకుమార్ దర్శకత్వంలో కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న చిత్రం కంచర్ల టాకీపార్ట్ పూర్తిచేసుకుని త్వరలో విడుదలకు రెడీ అవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత కంచర్ల అచ్యుతరావు తెలిపారు.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కేరళ, గోవా, శ్రీకాకుళం, విశాఖల్లో జరుపుతున్నామని తెలిపారు. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయని తెలిపారు.. యువత రాజకీయాల్లోకి రావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూమిమీద ప్రజలకు పంచాలన్నది



ఈచిత్ర ప్రధానాంశమన్నారు.. దీనికి కమర్షియల్ హంగులను మేళవించి, ప్రేక్షకులను అలరింప జేసేలా చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ, ఇటీవల తాను నటించిన ఉపేంద్ర గాడి అడ్డా.. చిత్రం విడుదలైన సంగతి తెలిసిందే అన్నారు. దాని ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన తాను ఈచిత్రం ద్వారా మరింత దగ్గరవుతాననే నమ్మకంగా చెబుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రెడ్డెం యాదకుమార్ తదితరులు మాట్లాడారు.



# అన్ని దారులు అయోధ్య వైపే..

# బాల రామునిపైకి సూర్య కిరణాలు

## శ్రీరామ నవమినాడు తాకే విధంగా అద్భుత ఏర్పాటు

## వెయ్యేళ్ల జీవిత కాలం అంచనాతో రామమందిర నిర్మాణం

**అయోధ్య, జనవరి 21:** అత్యంత సుందరంగా నిర్మిస్తున్న రామమందిరంలో అన్ని విభాగాల్లోను ప్రత్యేకతలున్నాయి. శ్రీరామనవమి నాడు బాలరాముడి నుదుటిపై సూర్యకిరణాలునేరుగా ప్రసరించేటట్లు నిర్మాణం జరిపారు. దిగువ అంతస్తు గర్భాలయంలోని బాలరాముడి విగ్రహ నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరిస్తాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆకాంక్షమేరకే ఇలా నిర్మాణం జరుగుతోందని ట్రస్టు వివరించింది. కిరణాలునేరుగా బాలరాముడిని తాకే విధంగా గర్భాలయ ద్వారం ఎత్తు, విగ్రహ ఎత్తును ఖరారుచేసారు. చాలా విశాలమైన దేవాలయం కావడంతో సహజసిద్ధంగా సూర్యకిరణాలు లోనికి వచ్చే వీలు ఉండదేమోనన్న ఉద్దేశ్యంతో ప్రతిబింబం రూపంలో సూర్యకాంతి లోపలకు వచ్చేలా ఏర్పాట్లుచేసారు. నిర్మాణం పూర్తికాకముందే భక్తుల తాకిడిపెరిగింది. ఆలయనిర్మాణం ప్రారంభానికిముందు రోజుకు సగటున 1500నుంచి రెండువేల మందివరకూ వచ్చేవారు. ఆలయపనులు ప్రారంభించాక ఆ సంఖ్య ఒక్కసారిగా పదివేలకు పెరిగింది. ఇపుడు నిత్యం 40 వేలనుంచి 50వేలమంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. ప్రాణప్రతిష్ట జరిగినతర్వాత ఆసంఖ్య లక్షకు దాటుతుందని కూడా చెపుతున్నారు. అలాగే ఆలయానికి చేరువలో భక్తులకు వసతి మందిరం ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం 25వేల మందివరకూ ఉండవచ్చు. లక్షమంది భక్తులకు వసతి ఉండేలా గదులు సిద్ధంచేసే ఆలోచనలో ట్రస్టు ఉంది. సొంతంగా ఏర్పాటుచేయాలా, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలా అన్నది పరిశీలనచేస్తున్నారు. కాగా రామాలయం వేయి సంవత్సరాలవరకూ పటిష్టంగా ఉండేలా నిర్మిస్తున్నారు. పెద్దపెద్ద భూకంపాలను తట్టుకుని నిలబడే నిర్మాణం అవసరం. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి సంస్థ నిపుణులు నిర్మాణ డిజైన్‌లో పాలుపంచుకున్నారు. నేపాల్‌నుంచి అయోధ్య వరకూ గతంలో సంభవించిన భూకంపాల తీవ్రతను పరిశీలించి వాటికి 50రెట్లు పెద్ద భూకంపాలను కూడా తట్టుకునేవిధంగా డిజైన్‌చేసారు. ఇపుడున్న మందిరం వద్దకు వరదనీరు వచ్చినా, వరదలు పోటెత్తినా ఎలాంటి గండం లేకుండా గుడిని నిర్మిస్తున్నారు. ఇందుకు సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సిపారసులు తీసుకున్నారు. కాకతీయులు అనుసరించిన శాండ్‌బాక్స్ టెక్నాలజీని వినియోగించి వెయ్యేళ్ల జీవిత కాలం ఉండేలా నిర్మాణంజరిగింది. ఇందుకు తెలంగాణలోని రామప్ప, వేయిస్తంభాల దేవాలయాలపై నిర్వహించిన పరిశోధన పత్రాలను జతచేసారు. ఐఐటి మద్రాస్ నిపుణులు కాంక్రీట్‌పైల్స్ డిజైన్ ఇచ్చినా వందేళ్లు మాత్రమే జీవితకాలం కావడంతో వెయ్యేళ్ల జీవితకాలానికి ప్రాధాననయతనిచ్చారు. వరంగల్ నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావురాసిన లేఖపై స్పందించిన ప్రధానికార్యాలయం, ట్రస్టుప్రతినిధులు డిజైన్‌కు సమ్మతించారు. నిర్మాణ ప్రాంతంలో సరయూ నది వందల ఏళ్లకింద ప్రవహించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. భూమి పొరల్లో ఇసుకమేటలు ఉన్నట్లు గుర్తించారు. తర్వాత 50 అడుగులమేర మట్టిని తొలగించి రీఇంజనీర్డ్ ఇసుక కొన్ని రసాయనాలు, స్వల్పమొత్తంలో సిమెంట్ కలిపి పొరలుగా వేసి కంప్రెస్ చేయాలని సిఫారసులు వెళ్లాయి. పాండురంగారావు సూచనమేరకే కొత్తపునాది ప్రణాళికలు అమలుచేసారు.





## రామమందిర ఉంగరాలకు భలే డిమాండ్

**సూరత్, జనవరి 21:** అయోధ్య రామమందిర రూపంలో తయారుచేసిన గులాబీ రంగు బంగారు ఉంగరాలకు భారీగా డిమాండ్ పెరిగింది. సూరత్‌లోని వ్యాపారులు వీటిని తయారు చేస్తున్నారు. ఇవి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షల మధ్య లభిస్తాయి. 38 గ్రాముల బరువుతో ఈ ఉంగరాలను తయూరుచేస్తున్నారు. వీటిని ఈ నెల 22వ తేదీన చెన్నై,ముంబయిలలో ఆవిష్కరించనున్నారు.

# మందిరంలో అద్భుత శిల్పకళా సంపద

**అయోధ్య, జనవరి 21:** శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామభక్తులకల నెరవేరుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిర్మాణంజరిగిన అయోధ్యరామమందిరానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆలయ పరిసరాలు మొత్తం 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుప్రీంకోర్టు తీర్పులో ట్రస్టుకు 72 ఎకరాలు సంక్రమించింది. ఇతర భూమిని ప్రైవేటు సంస్థలు, వ్యక్తులనుంచి ట్రస్టుకొనుగోలుచేసింది. ఇందులో 2.7 ఎకరాల్లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన దేవాలయం రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం 235 అడుగుల వెడల్పు 350 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఆలయ నిర్మాణం ఆగమశాస్త్రం నాగర విధానగుర్జర చాళుక్యశైలిలో రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం మూడు అంతస్తుల్లో ఉంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఒక్కో అంతస్తులో నృత్య రంగ కుదు కీర్తన ప్రార్థన పేర్లతోఐదు మండపాలుంటాయి. ప్రధాన ఆలయంలో 366 స్తంభాలుంటాయి. ఒక్కోదానిపై 30 వరకూ శిల్పాలు ఇతర నగిషీలు ఉంటాయి. స్తంభాలపై శివుడు వినాయకుడు దశావతారాలు యోగినులు సరస్వతి ఇతర దేవతామూర్తుల రూపాలను చిత్రించారు. గర్భాలయం అష్టభుజి ఆకృతిలో చెక్కారు. లేత గులాబీరంగు ఇసుకరాయితో నిర్మించారు. ఇందుకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌జిల్లా బన్సీపహాడ్‌పూర్ క్వారీనుంచి ఐదు లక్షల ఘనపుటడుగుల లేతగులాబిరంగు రాయి, గర్భాలయం కోసం ఇదే రాష్ట్రంలోని మక్రానా నుంచి లక్ష ఘనపుటడుగుల తెలుపురంగు చలవరాయినిరప్పించారు. ఆలయానికిప్రధానిమోడీ 2020 ఆగస్టు ఐదోతేదీ భూమిపూజచేసారు. ఆలయ పనులు మూడు షిఫ్టుల్లో కొనసాగించారు. దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన 3500 మంది కార్మికులు ఈపనుల్లో ఉన్నారు. ఎల్‌అండ్‌టీ నిర్మాణ సంస్థకాగా పనుల పర్యవేక్షణ బాధ్యత టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌కు అప్పగించారు. శిల్పాలను తీర్చిదిద్దేందుకు ఒడిశానుంచి ఎక్కువమంది శిల్పులు వచ్చారు. సిమెంట్ లాంటి బైండింగ్ మెటీరియల్ వినియోగించారు. రాళ్లుజోడించడమే క్లిష్టమైన ప్రక్రియ ఈ ప్రక్రియలో విశేష అనుభవం ఉన్న రాజస్థాన్ నిపుణులకు ఆబాధ్యత ఇచ్చారు. కాపర్ క్లిప్స్ మాత్రమే వాడిరాళ్లను అనుసంధానించారు.





## పదివేల వజ్రాలతో రామమందిర రూపం

**అయోధ్య, జనవరి 21:** గుజరాత్‌లోని సూరత్ అంటేనే ప్రపంచప్రఖ్యాతిచెందిన వజ్రాలకు ప్రసిద్ధి. అయోధ్య రామమందిరప్రాణప్రతిష్ట జరగబోతున్న వేళ సూరత్‌లోని ఒకళాకారుడు రాములవారి కళాకృతిని పదివేలకు పైగా వజ్రాలతో రూపొందించారు. నల్లటిఅట్టపై ఈవజ్రాలను వరుసగాపేర్చి అయోధ్య రామమందిరంతో కూడిన శ్రీరాముడి కళాకృతిని డిజైన్ చేసారు. ఒక వజ్రాలవ్యాపారి ఐదు వేల వజ్రాలు, రెండు కిలోల వెండిని ఉపయోగించి రామాలయం నెక్లెస్‌ను కూడా తయారుచేసాడు.



## అయోధ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు వస్తున్నా.. -నిత్యానంద

**కైలాస, జనవరి 21:** దేశంనుంచి పరారయి ప్రత్యేక దీవిని సొంత దేశంగా ఏర్పాటుచేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్న నిత్యానందన తనకు అయోధ్య రాముని ఆహ్వానం అందిందని ప్రకటించాడు. కైలాస దేశంగా ప్రకటించి హిందూమతానికి సుప్రీం అధిపతిగా చెప్పుకుంటున్న నిత్యానంద 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టకు ఆహ్వానం అందిందని తాను వస్తున్నట్లుప్రకటించాడు. ఈ చారిత్రకమైన, అసాధారణమైన సంఘటనను మిస్ అవ్వకండి. సాంప్రదాయ ప్రాణప్రతిష్ట సమయంలో రాముడు లాంఛనంగా ఆలయ ప్రధాన విగ్రహంలోనికి ఆవాహనం అవుతాడు. యావత్‌ప్రపంచాన్ని కరుణించేందుకు భూమిపైకి వస్తాడు అని వ్యాఖ్యలు సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లోప్రకటించాడు.

## ప్రాణప్రతిష్ఠ వేళ అయోధ్యలో 10 లక్షల దీపాలు

**అయోధ్య, జనవరి 21:** శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకుని అయోధ్య నగరాన్ని సోమవారం నయనానందకరంగా తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం పది లక్షల దీపాలతో అలంకరించ నున్నట్లు రామజన్మభూమి ట్రస్టు తెలిపింది. అందుకోసం దేశీయంగా తయారుచేసిన మట్టి ప్రమిదలనే ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. రామ మందిరం సహా రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తర్ ఘాట్, సరయు ఘాట్, లతామంగేష్కర్ చౌక్, మని రామ్‌దాస్ చవానీ వంటి ప్రముఖ ప్రదేశాలన్నింటినీ దీపాలతో అలంకరిస్తామని తెలిపింది. దేశవ్యాప్తంగాప్రతిఒక్కరూ సోమవారం సాయంత్రం తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో దీపాలు వెలిగించాలని ఇప్ప టికే ప్రధాని మోడీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత ఏడేళ్లగా అయోధ్యలో దీపోత్సవం నిర్వహిస్తోంది. 2017లో రాష్ట్ర ప్రభుత్వం 1.71లక్షల దీపాలతో దీనిని ప్రారంభించింది.

# అయోధ్యలో అందుకే కొత్త విగ్రహం

## ఆలయ నిర్మాణానికి రూ. 1,100 కోట్లకుపైగా వ్యయం!

**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య ముస్తాబైంది. 161 అడుగుల ఎత్తుతో మూడు అంతస్తులుగా (జి+2) చేపడుతున్న మందిర నిర్మాణానికి ఇప్పటివరకు రూ.1,100 కోట్లకుపైగా ఖర్చయినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. మొత్తంపనులు పూర్తి చేసేందుకు మరో రూ. 300కోట్లు అవసర మవుతాయని చెప్పారు. తాత్కాలిక మందిరంలోని పాత రామ్ లల్లా మూర్తిని కొత్త విగ్రహం ముందు ఉంచుతామని తెలిపారు. 51 అంగుళాల బాలరాముడి విగ్రహాన్ని గురువారం ఆలయ గర్భగుడి లోకి చేర్చిన విషయం తెలిసిందే. మొత్తం మూడింటిలో.. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్ చెక్కిన శిల్పాన్ని ఎంపిక చేశారు. మిగతా రెండింటినీ ఆలయంలో ఉంచుతామని గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. వాటిలో ఒకదాన్ని రాముడి వస్త్రాలు, ఆభరణాలకు సంబంధించిన కొలతలు తీసుకునేందుకు ఉపయోగిస్తామన్నారు. 'పాత విగ్రహం ఐదారు అంగుళాల ఎత్తు ఉంది. 25-30 అడుగుల దూరం నుంచి ఇది స్పష్టంగా కనిపించదు. అందుకే పెద్ద మూర్తి అవసరమైంది' అని చెప్పారు. 'మూడు విగ్రహాల్లో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా కష్టమైంది. అవన్నీ అందంగా ఉన్నాయి. దివ్యమైన మెరుపుతో కూడిన పిల్లవాడి ముఖం, రాముడు ఆజానుబాహుడు కాబట్టి.. చేతులుపొడవుగా ఉండటం వంటి ప్రమాణాలను పాటించారు. మేం ఎంపిక చేసిన ప్రతిమ శరీర పుష్టి, మంచి వ్యక్తిత్వం కనబడేలా చక్కగా కుదిరింది. పిల్లవాడి సున్నిత స్వభావం దాని అందాన్ని పెంచింది. విగ్రహాలను చెక్కేందుకు నాలుగైదు నెలలు పట్టిందని వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# బాబ్రి మసీదు నుంచి.. రామమందిర్ దాకా

**అయోధ్య, జనవరి 21:** అయోధ్యలో రామమందిర నిర్మాణం వెనుక సుదీర్ఘపోరాటం ఉంది. శతాబ్దాల క్రితం నాటి రామాలయాన్ని దక్కించుకునేందుకు కరసేవకులు ప్రాణత్యాగాలే చేసారు. బాబర్ కాలం నాటి ఈ మసీదు నిర్మాణా నికి సంబంధించిన చరిత్రను మరోసారి పునరావలోకనంచేస్తే ఆసక్తికరమైన విషయాలు దాగి ఉన్నాయి.

మొఘల్ చక్రవర్తి బాబర్ హయాంలో 1528వ సంవత్సరంలో ఆయన జనరల్ మీర్‌బాఖీ ఈ మసీదును నిర్మించారు. అప్పట్లో ఈస్థలంలో ఉన్న రామమందిరాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని చరిత్రచెపుతోంది.

దీనితో అప్పటినుంచి పోరాటాలుప్రారంభం అయ్యాయి. 1843లో వివాదాల కారణంగా అప్పటి బ్రిటిష్ పాలకులు రామ్‌కోట్‌లోని ఈ మసీదుచుట్టూ కంచెను నిర్మించారు.

అప్పటి మొఘల్ రాజ్యంలోని అవధ్ పాలకుడు నవాబ్ వాజిద్‌షా ఆధ్వర్యంలో హిందుముస్లింల మధ్య పెద్ద పోరాటమే నడిచింది. ఆరేళ్ల తర్వాత కంచె రావడంతో కొంత సద్దుమణిగింది

అయితే ముస్లింలకు మసీదులోకి అనుమతించి హిందువులకు మసీదు బయట స్థలంలో ప్రార్థనలకు కోర్టు అనుమతించింది

1885 జనవరిలో మహంత్ రఘుబీర్‌దాస్ ఫజియాబాద్ జిల్లాకోర్టులో పిటిషన్‌వేసి రామ మందిరం నిరినమంచేందుకు అనుమతించాలని కోరారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు.

ఆ తర్వాత 1949లో గోపాల్‌సింగ్ విశారద్ ఫైజాబాద్‌కోర్టులో పిటిషన్ దాఖలుచేసి మసీదులో శ్రీరాముని విగ్రహాలున్నాయని వాదించారు. తమకు పూజలుచేసేందుక అనుమతించాలని



సూచించారు.

అదే సమయంలో హసీమ్ అన్సారి విగ్రహాలను తొలగించి మసీదును ముస్లింకే కేటాయించాలని వాదించారు. అయితే ప్రభుత్వం ఈప్రాంతాన్ని తాళం వేసి రోజువారి పూజలకు అనుమతించింది. 1986వరకూ కొనసాగుతున్న ఈ వివాదంలో చివరకు హిందువులకు పూజలు చేసేందు అనుతించింది.

ఆ తర్వాత డిసెంబరు ఆరవ తేదీ 1992లో జరిగిన అతిపెద్ద రథయాత్రలో బాబ్రి మసీదును కర్‌సేవక్‌లు కూల్చివేసారు. విహెచ్‌పి, శివసేన, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

1990లో అధ్వాని ఆధ్వర్యంలో సోమ్‌నాథ్‌నుంచి అయోధ్యవరకూ రథయాత్ర నిర్వహించారు. 300 కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది.

1990 అక్టోబరు 23న ఆనాటి ప్రధాని విపిసింగ్ అప్పటి బీహార్‌సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు అధ్వానిని అరెస్టుచేసేందుకు అనుమతినిచ్చారు

అప్పటినుంచి కొనసాగుతూ వచ్చిన హిందూ ముస్లింలమధ్య హింస చివరకు 2వేల మందిప్రాణాలను బలిగొంది. గుజరాత్‌లోని సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఎస్6 బోగీ మొత్తం తగులబెట్టారు.

అయోధ్యనుంచి వస్తున్న కరసేవకులు ఎనిమిది మంది సజీవదహనమయ్యారు. తదనంతరం గుజరాత్‌లోని అల్లర్లలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

2003లో పురవాస్తుపరిశోధన శాఖ వివాదస్పద స్థలంలో సర్వేనిర్వ హించింది.

2010లో అలహాబాద్ హైకోర్టు మూడు భాగాలుగా తీర్పుచెప్పింది.

2011లో ముగ్గురు పార్టీలు నిర్మోహి అఖారా, రామ్‌లల్లా విరాజ్‌మాన్, సున్నీ వక్ఫ్‌బోర్డు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో అప్పీలుచేసాయి. ముందుస్తే విధించిన సుప్రీం ఆ తర్వాత

2019 నవంబరు తొమ్మిదవ తేదీన వివాదస్పద స్థలం 2.77 ఏకరాలనున ట్రస్టుకు బదలాయిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. అదనంగా ప్రభుత్వం ఐదెకరాల భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డుకు ఇవ్వాలని మసీదునిర్మాణానికి కేటాయించాలని తీర్పుచెప్పింది. నాడు చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ పదవీ విరమణకు ఏడురోజుల ముందు ఈ తీర్పు చెప్పారు.

2020 ఆగస్టు ఐదవ తేదీ రామమందిర నిర్మాణానికి ప్రధానిమోడీ భూమి పూజ నిర్వహించారు.

అప్పటినుంచి నిరాఘాటంగా నిర్మాణం జరుగుతూ 2024 జనవరి 22వ తేదీ విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతోంది.

# ప్రాణప్రతిష్ఠ వివరాలు ఇలా..

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తూ ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కళ్లకు పవిత్ర వస్త్రాన్ని చుట్టిన బాలరాముడి విగ్రహానికి ఉన్న ఆ వస్త్రాలను తొలగించడంద్వారా ప్రధానిమోడీ ఈ విగ్రహ ప్రాణప్రతిష్టను పూర్తిచేసినట్లవుతుంది. ఇందుకోసం ప్రధానితోపాటు అతిరథ మహారథులందరూ అయోధ్యకు విచ్చేస్తున్నారు. ఇప్పటికే బాలివుడ్, టాలివుడ్, కోలివుడ్‌ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు వంటి వారు అయోధ్యకు చేరుకున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ పవిత్రకార్యక్రమం వీక్షించేందుకు తరలివచ్చారు. 22వ తేదీ కూడా మరింతగా భక్తులు వస్తారని ట్రస్టుప్రతినిధులు చెపుతున్నారు. తెల్లవారు ఝామునుంచే విగ్రహప్రాణప్రతిష్టకార్యక్రమాలు, యాగశాలలో ప్రత్యేక యజ్ఞాలు, గర్భగుడిలో పవిత్రపూజాకార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

- సోమవారం తెల్లవారుఝామున బ్రహ్మముహూర్తంలో బాలరాముడికి సరయూనదిలో పుణ్యస్నానం ఆచరింపచేస్తారు.
- అక్కడినుంచి బాలరాముడి విగ్రహంతో శోభాయాత్ర మొదలవుతుంది.
- అయోధ్యకు అనుసంధానంగా మార్గం వెంబడి ఉన్న ఆలయాలన్నింటినీ బాలరాముడు సందర్శిస్తాడు.
- ఇవన్నీ పూర్తయిన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్టకు తరలిస్తారు.
- బాలరాముడు అయోధ్యలో స్నానపానాదులు చేస్తూ సంచరించినతరహాలో ఈ వేడుక నిర్వహిస్తారు.
- 6.30 గంటలకు శృంగార్, జాగరణ్ ఆర్తి ఉంటుంది
- 12 గంటలకు భోగ్ ఆర్తికూడా ఇస్తారు
- రాత్రి 7.30 గంటలకు సంధ్యా ఆర్తి షెడ్యూలులో చేర్చారు.
- ఉదయం పది గంటలకల్లా ప్రధానిమోడీ ఇతర కేంద్ర మంత్రులు అయోధ్యకు చేరుకుంటారు.
- అప్పటికే ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు ఉంటారు.
- మధ్యాహ్నం 12.15 గంటలకు రామాలయం గర్భగుడిలోపూజలునిర్వహిస్తారు.
- మధ్యాహ్నం 12.30 గంటలకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయి.
- విగ్రహానికి ఉన్న పవిత్ర వస్త్రాలను మోడీ స్వయంగా తొలగించడంతో ప్రతిష్టాపన ముగుస్తుంది.
- 22వ తేదీ భక్తులకు అనుమతి ఉండదు. 23వ తేదీనుంచి భక్తులందరికీ బాలరాముడి దర్శనం ఉంటుంది
- విగ్రహ ప్రతిష్టాపన ముగిసిన అనంతరం అయోధ్య ఆవరణలోనే ప్రధానిమోడీ ప్రసంగిస్తారు
- ఇదే సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌కూడా జాతినుద్దేశించి ఉపన్యసిస్తారు.
- ఇదే వేదికపైనుంచి యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర కేంద్రమంత్రుల ప్రసంగాలుంటాయి.

# అయోధ్యలో భక్తులకు ఉచిత ఆహారం



**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి, ఆ తర్వాత దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత ఆహారాన్ని అందించేందుకు వీలుగా సామాజిక వంటశాలలు ఏర్పాటయ్యాయి. నిహాంగ్ సింగ్స్, ఇస్కాన్ వంటి సంస్థలు ఈ ఏర్పాట్లను చేశాయి. రాం కీ రసోయ్ నుంచి లంగర్ వరకూ వంటశాలలను ఏర్పాటు చేశాయి. అయోధ్యలోని ప్రతి వీధిలో ఇవి ఏర్పాటయ్యాయి. కిచిడీ, ఆలూ పూరీ, కధీ చావల్, ఆచార్, పాపడ్‌లను భక్తులకు అందించనున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో వేడి టీని భక్తులకు ఇస్తారు. బాబా హర్జీత్‌సింగ్ రసూల్‌పుర్ నేతృత్వంలో నిహాంగ్ సిక్కుల గ్రూపు శుక్రవారం అయోధ్య చేరుకుంది. ఛార్‌ధామ్ మఠలో వారు 2 నెలలపాటు లంగర్‌ను ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించనున్నారు. పట్నాకు చెందిన మహావీర్ ఆలయ ట్రస్టు రోజుకు 10,000 మందికి ఆహారాన్ని అందించేలా రాం కీ రసోయ్ వంట గదిని సిద్ధం చేసింది. ఇస్కాన్ మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. రోజుకు 5,000 మందికి ఆహారాన్ని అందించనుంది.



## కోడికత్తి శ్రీనును వెంటనే విడుదల చేయాలి

### దళిత ప్రజా సంఘాల నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** దళిత యువకుడు జనిపెల్ల శ్రీనివాస్ అలియాస్ కోడికత్తి శ్రీను కేసులో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇచ్చి బెయిల్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత ప్రజా ఆధ్వర్యంలో అమలాపురంలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా జైలులో మగ్గుతున్న కోడికత్తి శ్రీను విషయంలో సాక్ష్యం చెప్పాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కోర్టుకు హాజరవ్వకుండా దళిత యువకుడు పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. హంతకుడైన ఎమ్మెల్సీ అనంత బాబుకు బెయిల్ వచ్చేలా చేసి నాటకీయ పరిణామాల మధ్య జరిగిన కోడి కత్తి కేసు విషయంలో బాధితుడైన జగన్ మోహనరెడ్డి వాంగ్మూలం ఇవ్వకపోవడం దారుణమన్నారు. దళిత యువకుడైన కోడి కత్తి శ్రీను జైలులో మగ్గుతుంటే వృద్ధురాలైన తల్లి బతకలేని పరిస్థితిలో ఉందని కనీసం జగన్మోహ నరెడ్డి మానవతా దృక్పథం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కోడి కత్తి కేసు విషయంలో ఎలాంటి కుట్రకోణం లేదని తేల్చినప్పటికీ ఐదు సంవత్సరాలుగా కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. భారతదేశ చరిత్రలో కోడి కత్తి శ్రీను అరుదైనదిగా గుర్తించాలని ఎందుకంటే బాధితుడి వాంగ్మూలం తీసుకుని బెయిల్ ఇస్తామని కోర్టులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. మర్డర్ కేసుల్లో భయంకరమైన కేసుల్లో నిందితులకు బెయిల్ ఇచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయని దానికి అనంతబాబే ఉదాహరణ అని అన్నారు. దళిత యువకుడైన కోడి కత్తి శ్రీను పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కోడి కత్తి శ్రీను కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కోడికత్తి శ్రీనుకు అండగా రాష్ట్రవ్యాప్తంగా దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు డిబి లోక్, జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, సాపే బాలరవి, గిడ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# చిరు కాదు సిరి ధాన్యాలు

**మన ఆరోగ్యం కోసం అవగాహన కల్పించాలి**

**పెద్ద నగరాల్లో చిరు ధాన్యాల ప్రాధాన్యత పెరిగింది**

**పల్లెల్లో ఇంకా తెల్ల బియ్యం తింటున్నారు**

**అనంత చిరు ధాన్యాల పండుగలో వక్తలు**



ఆదివారం అనంతపురంలో చిరుధాన్యాల పండుగ మేళాలో మాట్లాడుతున్న గుంటూరుకు చెందిన చీఫ్ సైంటిస్ట్ చంద్రమోహన్‌రెడ్డి, హాజరైన ప్రతినిధులు, మహిళలు

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో:** చిరు ధాన్యాలు కంటే తక్కువన్న భావన ఉందని, అది అందరూ అనుకున్నట్టు చిరు ధాన్యాలు కాదు..సిరి ధాన్యాలు. అని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో చిరు ధాన్యాల పండుగ పేరుతో పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మేళా ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాలైన గ్రామీణ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా వివిధ రకాల చిరుధాన్యాల తో పాటు, చిరుధాన్యాలతో చేసిన వంటకాల రుచులు అక్కడ లభించాయి. ఆదివారం సెలవు కూడా కావడంతో అనేక మంది నగరవాసులు ఈ మేళాలోకి వచ్చి ఆసక్తిగా తిలకించారు. కొన్ని రకాల వంటల రుచులను కూడా చూశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని తమ సందేహాలను ఇచ్చారు. ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవి.పుల్లారెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్య అలవాట్లు ప్రారంభమయ్యాక మనకు ముందు నుంచి ఉన్న సాంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఆహారపు అలవాట్లలో అనేక మార్పులొచ్చే శాయన్నారు. పిజ్జా, బర్గర్ వంటివి సులభంగా ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. దీంతో ముందు నుంచి వస్తున్న ఆహారపు అలవాట్లు మారిపోయాయి. అయితే ఇటీవలి కాలంలో పెద్దపెద్ద నగరాల్లో పాత పద్దతుల్లోకి చిరుధాన్యాల వాడకం పెరుగుతూ వస్తోందన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం దీని వాడకం తగ్గిందన్నారు. ఇక్కడా వాడే విధంగా అవగాహన కల్పించాల్సి అవసరముందని వివరించారు.

వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల ద్వారా అనేక కొత్తరకాలైన చిరుధాన్యాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఒక్క కొర్రలోనే ఆరు రకాలైన విత్తనాలు అందుబాటులోనున్నాయన్నారు. అనంతపురం జిల్లాలోనూ సజ్జమేలు రకం తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా కొత్త రకాలైన చిరుధాన్యాలు అందుబాటులోనున్నాయన్నారు. తక్కువ సమయంలో తక్కువ వర్షపాతంతో ఈ పంటలు రైతుకు మంచి లాభాలను అందిస్తాయన్నారు.

ప్రముఖ జర్నలిస్టు కూర్మనాథ్ మాట్లాడుతూ చిరుధాన్యాల రాజధాని అనం తపురంజిల్లా అని పేర్కొన్నారు. మన ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. అయితే ఇటీవలి కాలంలో బెంగ ళూరు, హైదరాబాద్ నగరాల్లో చిరుధాన్యాల వాడ కం బాగా పెరిగిందని చెప్పారు. గ్రామీణ ప్రాం తాల్లో మాత్రం ఇప్పటికీ తెల్లబియ్యం వాడకమే అధికంగా ఉంటోందన్నారు. ఇక్కడ కూడా మార్పురావాల్సిన అవసరముందన్నారు.

పిజిఎస్ చంద్రకళ మాట్లాడుతూ సేంద్రీయ పద్దతుల్లో పంటలు సాగుచేసుకునే రైతులకు సరైన అవ గాహనతోపాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రి య క్రమ పద్దతిలో చేయించుకోగలిగితే ఆ పంటకు బయట మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. అందుకు అవసరమైన సహకారంతో తోడ్పాటు తమ సంస్థ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టింక్టు ప్రతినిధి సన్నప్పయ్య, రెడ్స్ సంస్థ ప్రతినిధి భానుజ, జన జాగృతి సంస్థ ప్రతినిధి బలరాం, కుద్యము ప్రతినిధి విజయ భాస్కర్, కార్డు ప్రతినిధి నిర్మలారెడ్డి, ఎఎఫ్ ఎకాలజీ ప్రతినిధి మురళీకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ రమేష్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండానే యథేచ్ఛగా ఇసుక దోపిడి

### లారీ యజమానుల నుంచి బాట చార్జీల పేరుతో అక్రమ వసూళ్లు

### ఇసుకాసురుల ఆగడాలు సాగనివ్వం: టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

### గోపాలపురం ర్యాంపులో లారీ యజమానుల నిరసనకు టిడిపి మద్దతు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుక ర్యాంపుల్లో వైసిపి నాయకులు కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దోపిడీ చేయడమే కాకుండా అదనపు చార్జీల పేరుతో లారీ యజమానులను వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. ఇసుక ర్యాంపుల్లో భారీగా పెంచిన బాట ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం ఇసుక ర్యాంపులో ఆదివారం ఉభయ గోదావరి జిల్లాల లారీ ఓనర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వీరికి బండారు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ అనుమతులు లేకుండానే గోపాలపురం ర్యాంపులో యదేచ్ఛగా ఇసుక, బొండు మట్టి దోపిడీ జరుగుతుందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని తొమ్మిది ర్యాంపుల్లో అక్రమ తవ్వకాలు చేస్తూ రోజుకి రెండు కోట్ల రూపాయల పైనే ఇసుక విక్రయాలు చేస్తున్నారని ఈ డబ్బు ప్రభుత్వానికి జమ అవుతుందా, వైసిపి నేతల జేబుల్లోకి వెళుతుందా చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది కాకుండా వాహన యజమానుల నుంచి 500 నుంచి 2000 రూపాయల వరకు బాట ఛార్జీల పేరుతో వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఈ అక్రమ వసూళ్ళు, ఎవరి జేబులోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. అక్రమ వసూళ్లపై లారీ యజమానులు పోరాటం చేయడం అభినందనీయ మన్నారు. ఇసుకాసురుల ఆగడాలను సాగనివ్వమని, ఉభయ గోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోషియేన్‌కి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో కంఠంశెట్టి శ్రీనివాస్, అధికారి నాగేశ్వరరావు, గుత్తుల పట్టాభి రామారావు, మైగాపుల రవితేజ, లారీ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే 5వ ఆర్థిక శక్తిగా భారత్

**● ఎటిఐ నూతన భవనం ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా భారతదేశం నిలించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నల్లకుంట శివం రోడ్డులో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఎటిఐ)లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్(ఎన్ఎస్‌టిఐ) నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవప్ మెంట్ సెంటర్లను 16కు పెంచి స్వశక్తితో ఎదిగేలా కృషి చేశామన్నారు.

ఇక్కడ ప్రారంభమైన ఇన్స్టిట్యూట్‌లో మహిళలకు షార్ట్‌టర్మ్ కోచింగ్‌లు నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోది మహిళల అభ్యున్నతి, సంక్షేమం, సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. దేశంలో స్వచ్ఛభారత్, బేటి బచావో బేటి బడావో పథకాన్ని తీసుకోచ్చారని చెప్పారు. నేడు డిఫెన్స్ రంగంలో ఐటి రంగంలో సెక్యూరిటీ విభాగాల్లో మహిళలు ముందు వరుసల్లో ఉన్నారని పేర్కొ న్నారు. మారుమూల గ్రామాల్లో పేద మహిళల కోసం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

హర్ ఘర్ జల్ పథకంతో 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందాయని పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 12 వారాల నుంచి 26 వారాలకు పెంచడం జరిగిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో మహిళలకు వర్తించే హక్కులు పొందారని చెప్పారు. మహిళలకు పూచికత్తు లేని రుణాలు, సైనిక్ స్కూల్లు, మిలిటరీ అకాడమిలో అవకాశం ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి ముస్లీం మహిళల గౌరవాన్ని పెంచి వారి హక్కులను కల్పించింది నరేంద్రమోది ప్రభుత్వమే అన్నారు.



నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## అంగన్వాడీ వర్కర్స్ అక్రమ అరెస్ట్

### అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: సిఐటియు ఉపాధ్యక్షుడు వెంకటరమణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలోని అంగన్వాడీలను అక్రమ అరెస్టును కాకినాడ పట్టణ సిఐటియు ఉపాధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీలకు అదనంగా వేతనాలు ఇస్తానని సీఎం జగన్మోహనరెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ వర్కర్స్ ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కారని అన్నారు. అంగన్వాడీల కనీస వేతనాలను 26000 ఇవ్వాలని గత 41 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

అంగన్వాడీ మహిళల పరిష్కా రానికి 22వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఛలో విజయవాడ ఛలో తాడేపల్లి కార్యక్రమానికి అనుమతులు లేవంటూ పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి కాకినాడ టూటౌన్, త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో నిర్భంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టు చేసి ఉద్యమాన్ని ఆపలేరని అరెస్టు చేసిన అంగన్వాడీలను తక్షణం విడుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.

# రుణమాఫీ లాంఛనమే.. త్వరలో ప్రకటన

**నిధుల సమీకరణ దిశగా తెలంగాణ ఆర్థిక శాఖ బిజీ**

**బ్యాంకర్ల నుంచి అందిన జాబితా**

**మార్గదర్శకాల ఖరారులో సర్కార్**

**రూ. 40వేల కోట్ల సర్దుబాటుకు శ్రీకారం**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** త్వరలో రైతురుణమాఫీకి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా బ్యాంకులనుంచి జాబితాలను సేకరిసునతన్నది. అధికారంలోకి వస్తే రూ. 2లక్షల రైతురుణాలను మాఫీ చేస్తామని ప్రకటించినట్లుగానే కసరత్తును ప్రభుత్వం మొదలుపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. కాంగ్రెస్ పార్టఈ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి చర్యలు తీసుకుంటుండగా, ఆర్థిక శాఖ నిధుల సమన్వయంపై లోతుగా అధ్యయనం ప్రారంభించింది. రైతు రుణాలకు చెందిన అసలు, వడ్డీ కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేయాలని, ఇందుకు 39లక్షల మంది రైతులు అర్హులుగా ఉన్నాఆరని గుర్తించారు. వీరి రుణమాఫీకి రూ. 40వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ భావిస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన మరుక్షణం నిధుల విడుదలకు వీలుగా ప్రత్యామ్నాయాలను సిదనదం చేసుకుంటున్నది. బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలనుంచి రుణగ్రహీతల జాబితాను ప్రభుత్వం సేకరించింది. గతంలో రుణాలు తీసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసునతందని వేచిచూసిన రైతులు వేలాదిమంది రెన్యూవల్ చేసుకోకపోవడంతో డీఫాల్టర్లుగా మారారు. వీరు కూడా ఇప్పుడు రుణమాఫీ ప్రకటనపై ఆశక్తితో ఎదురు చూస్తున్నారు.

ఈ దఫా రుణమాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. రూ. 40వేల కోట్లను కొంతమేర తగ్గించుకునేందుకు కుటుంబ యూనిట్‌గా తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని అధికారులు చెబుతున్నాఆరు. ప్రభుత్వానాకి ఈ మేరకు నివేదిక అందజేసినట్లు తెలిసింది. అయితే ఇప్పటికీ మార్గదర్శకాలు ఖరారు కాని నేపథ్యంలో ఆర్థిక శాఖ ఎటువంటి అబ్దిదారుల వివరాలను వెల్లడించడంలేదు. అధికారికంగా ప్రభుత్వం ఫైనల్ చేసి ఇచ్చఇన జాబితా మేరకు నిధులను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది.

తాజాగా రానున్న బడ్జెట్‌లోపే రుణమాఫీ ప్రకటన చేసి జాబితాలను వెల్లడించాలని ప్రభుత్వం భావిస్తున్నది. బ్యాంకర్లతో సంప్రదించి ప్రభుత్వమే రుణం తీసుకొని రైతుల రుణాలను తన పేరుపై బదలాయించుకోవాలని యోచిస్తోంది. బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని చూపి లాంగ్‌టర్మ్ రుణాలుగా చూపే వెసులుబాటుపై ఆరా తీస్తోంది. మార్గదర్శకాల రూపకల్పనలో జాప్యర, బ్యాంకర్ల సమ్మతిలేని పక్షంలో బడ్జెట్‌లో రుణమాఫీ పద్దును ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. ఈ మేరకు అన్ని మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మరోవైపు రుణమాఫీకి కటాఫ్ తేదీపై కూడా భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తేదీని లేకపోతే హామీనిచ్చిన తేదీని కటాఫ్ తేదీగా తీసుకోవాలా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఏదేమైనా వీలైనంత త్వరగా రైతు రుణమాఫీ అంశాన్ని ముగించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏకకాలంలో రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేయాలని ప్రభుతన యోచనగా ఉంది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఇప్పటినుంచే నిధుల సమీకరణపై ఫోకస్ పెట్టింది.

పెండింగ్‌లో ఉన్న 4.78లక్షల బిల్లుల చెల్లింపు కూడా కష్టసాధ్యంగా మారింది. ఇందుకు రూ. 40,154కోట్లు అవసరం కానున్నాయి. వీటిని ఇప్పటికిప్పుడు చెల్లించొద్దని ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో కొంత సమయం చిక్కనుంది. అప్పుల పరిమితి కూడా ప్రస్తుత ఆర్థిక ఏడాది ముగియడంతో కొత్త అప్పులకు వీలు లేకుండా పోయింది. అదేవిధంగా భూముల విక్రయాలు, ఓఆర్ఆర్ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 26వేలకోట్లు గత ప్రభుత్వమే ఖర్చు చేసింది. మద్యం లైసెన్సుల జారీతో రూ. 4వేల కోట్లు ఇప్పటికే వ్యయం చేశారు. దీంతో ఈ ఆర్థిక ఏడాది ఆదాయంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

అంతేకాకుండా కొత్త పథకాలు, రైతు బంధు చెల్లింపుల వంటివి ఆలస్యమవుతున్నాయి. దీంతో రుణమాఫీ నిధుల సమీకరణకు ఆర్థిక శాఖ ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగుతోంది. నిధుల సాధనకు వీలున్న అన్ని మార్గాలను పరిశీలిస్తోంది.

## జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త :** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వపాలనపై విసిగిపోయిన సామాన్య ప్రజలు కూడా రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు వల్లనే బాగుపడుతుందనే నిర్ణయానికి వచ్చారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనుమంచిపల్లి గ్రామంలో గ్రామ మాజీసర్పంచ్ యానాల గోపి, మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావుల ఆధ్వర్యంలో 150 మంది వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరగా రాజగోపాల్ పార్టీ కండువాలతో వారిని స్వాగతించారు. జగన్మోహనరెడ్డి పాలనలో బిసి,ఎస్‌సి, ఎస్‌టిలందరికి అన్యాయం జరిగిందన్నారు. కాగా పట్టణంలోని 28, 29, 30 వార్డులలో ఎర్రకాల్వ కట్ట ప్రాం తంలో నిర్వహించిన బాబూష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో రాజగోపాల్ పాల్గొన్నారు. టిడిపి నాయకులు మేకా వెంకటే శ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కొల్లిమార్షల్ స్టాలిన్, షేక్ సిరాజున్ సత్తార్, కంచేటి గీతారాళణి, కటికల అనిల్‌కుమార్, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, సూర్యదేవర రాంప్రసాద్, కర్రి శేషగిరిరావు, మీసాల చిట్టిబాబు, ఆచంట సతీష్, కరణం నరసింహారావు, అట్లూరి వెంకటేశ్వరరావు, గెల్లా వైకుంతేశ్వరరావు, శౌరి, కొండ, రాంబాబు, బాషా, బండి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



అధికార వైఎస్సార్సీ నుంచి టిడిపి చేరుతున్న వారిని స్వాగతిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి

## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఆదివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగు వేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 64 అభిషేకాలు, 31 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహారిస్తున్నారు. వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. రూ. 200 టిక్కెట్లతో ప్రత్యేకంగా విఐపిలను అనుమతిస్తున్నారు. కానీ దళారులు కొందరికి టిక్కెట్లు మరి కొందరి డబ్బులు తమ జేబులు నింపుకుంటూ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్యకు పట్టుబడటమే నిదర్శనం. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే అభద్రతా భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలో ఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 4335 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.



శ్రీకాళహస్తీశ్వరాలయ దృశ్యం

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:** భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జీలతో పాటు ప్యాకేజీల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. వారికి చెప్పు మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు. అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారి తిప్పలు వారివే. ఇక ఈ లాడ్జిల నిర్వాహాకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్ళు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది. ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్ళు. ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నోచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.

**నిబంధనలు ఫైళ్ళకే పరిమితం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇఓ కె.యస్ రామారావు రూపొందిస్తున్న నిబంధనలు, కఠిన చర్యలు ఫైళ్ళకే పరిమితమౌతున్నాయి. దళారుల కట్టడికి ప్రత్యేక రిజిస్టరిలో నమోదు. కట్టడి అన్ని తూ తూ మంత్రంగా మారుతున్నాయి. ప్రతి ఒక సమాచారం పిఆర్ఓ కార్యాలయంలో ఉండాలనే నిబంధనలను కొత్తగా ప్రవేశ పెట్టారు. ఇక్కడ నిబంధనలు అధికార పార్టీ దళారులకు చుట్టాలుగా మారుతున్నాయి. మరి ఇక్కడి దళారుల మీద, గాడితప్పిన పరిపాలనపై శివయ్య మూడు కన్ను ఎప్పుడు తెరుస్తాడో ఏమో? వేచి చూడాలి.



పాల్గొన్న చినజీయర్‌స్వామి, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు తదితరులు

### తెలుగు సంగమం ఆధ్వర్యంలో
## సంక్రాంతి సమ్మేళనం

హాజరైన హర్యానా, మిజోరాం గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం-2024 ఉత్సవాలు నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి.

ఈ ఉత్సవాలు తెలుగు సంగమం అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి, బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మిజోరాం గవర్నర్ హరిబాబు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మాజీఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీఎమ్మెల్యే రఘు నందన్‌రావు, నాయకులు జనార్దన్‌రెడ్డి, బండారు విజయలక్ష్మి, రాణి రుద్రమరెడ్డి, సినీనటి మాధవీలత, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికారప్రతినిధి తొండ రవి, శంకర పల్లి నాయకులు సురేశ్‌యాదవ్, రవిచంద్ర, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

### స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో
## రాజకీయ పార్టీల పాత్ర కీలకం

ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతినాయక్

**నస్పూర్, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకుడు బి. భారతి లక్‌పతినాయక్ అన్నారు.

ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ అర్హత గల ప్రతిఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ నెల 22వ తేది వరకు ముసాయిదా జాబితా స్వీకరించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను ఫిబ్రవరి 2న పరిష్కరించి, 6న పారామీటర్లు పరిశీలించి తుదిజాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుగుతుందని, 8న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్న చేతివృత్తిదారులను ఆదుకోవాలి

ప్రభుత్వానికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వినతి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రపంచీకరణ ఫలితంగా వేగంగా ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తిదారులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. అనేక మంది చేతివృత్తిదారులు ఉపాధి దొరకక వీధినపడి ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో కూనంనేని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని చేతివృత్తులను కాపాడుకోవడానికే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహాలను, సబ్సిడీలను అందించాలని కోరారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

ప్రభుత్వానికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట (భాషలు)గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేసింది. జిఒ 317తో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం జరిగేలా చూడాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి క్రరెం గౌరీశంకర్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో చక్రవర్తుల శ్రీని వాస్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యవర్గ రెండేళ్ల కాలపరిమితి ముగియ డంతో.. 2023-25కి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్రప్రధాన కార్యదర్శిగా క్రరెం గౌరీశంకర్‌రావు తిరిగి ఎన్నికైనట్టు తెలిపారు. కోశాధికారిగా జగదీశ్వర్, సహ అధ్యక్షులుగా షేక్ హాజీ నూరానీ, సత్య నారాయణ కాంబ్లీ, సంయుక్త కార్యదర్శిగా ఎం రమేష్ ఎన్నికైనట్టు సంఘం నాయకులు చెప్పారు. రాష్ట్రంలో భాషా పండితుల సమస్యలను పరిష్క రించాలని సంఘం కోరింది. 2021 ఫిబ్రవరి 5న వచ్చిన జీవో నంబర్ 2, 3 ద్వారా ప్రభుత్వం ఎల్‌పీ భాషాలకు మాత్రమే ఎస్‌ఏ భాషలుగా పదోన్న తులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. భాషా పండితులు తమ పూర్తి సర్వీసు కాలంలో ఎటువంటి పదోన్నతికి నోచుకోకుండా పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### 317తో స్థానికత కోల్పోయిన
## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వానికి పిఆర్‌టియు తెలంగాణ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పీఆర్‌టీయూ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకురావడానికి పోస్టులను జిల్లాల వారీగా సర్దుబాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను బదలీల ద్వారా సొంత జిల్లాలకు తీసుకురావాలని.. గత కొంత కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్న భార్యాభర్తల బదలీలను ఈ వేసవిలో చేపట్టాలని కోరారు. 317 మూలంగా జిల్లాలే మారి వారి కుటుంబ సభ్యులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవో 317 వలన మ్యూచివల్ బదలీ అయిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ ఇవ్వాల న్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం లక్షలాది ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.

### రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా
## నేడు విద్యాసంస్థలు, ఆఫీసులకు సెలవు ప్రకటించాలి

హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో రామమందిరం ప్రారం భోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యా లయాలు, విద్యాసంస్థలకు ఈ నెల 22న (సోమవారం) సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది శ్రీనివాస్ ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. శ్రీరాముడు జన్మించిన రామమందిరం 550 యేళ్ల క్రితం ఆక్రమణకు గురైందని, సుప్రీం కోర్టు తీర్పుతో తిరిగి హిందువులకు దక్కిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. శతాబ్దాల కల నెర వేరుతున్నవేళ కనీసం టివీలలోనైనా ప్రారం భోత్సవ అద్భుత దృశ్యాలు చూసే భాగ్యం కల్పించాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# మంత్రి ఉత్తమ్ సుడిగాలి పర్యటన

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత

స్థానిక సంస్థల నిధుల మంజూరుకు మంత్రి ఉత్తమ్ హామీ

**ప్రభాతవార్త, సూర్యాపేట :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠం పల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహిం చారు. ఆయా మండలాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి పలు పనులకు శంకుస్థాపన చేశారు. మఠంపల్లి మండలం కాల్వపల్లి తండాలో గ్రామపంచాయితీ, అంగన్ వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. కొత్త దొనబండ తండాలో గ్రామపంచాయితీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. లాలితండాలో గ్రాపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. మేళ్ల చెరువు మండలం వేపల మాధవరంలో గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. చింతలపాలెం మండలం రేబల్లెలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఎర్రకుంట తండాలో గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇసు _న్నట్లు పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలు, బ్రిడ్జిలు, సబ్‌స్టేషన్లు, ఇళ్ల నిర్మాణం గతంలో చేపట్టినట్లు గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగుతుందన్నారు. అమరారం లిఫ్టును 15 రోజుల్లో మరమ్మత్తులు పూర్తిగావించి అందు బాటులోకి తెస్తామన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించక ఇబ్బందులు ఎదు ర్కొన్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వివిధ పథకాల కింద హుజూర్‌నగర్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పేదలకు అండగా అభయహస్తమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో మంత్రికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మఠంపల్లి మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## కల్లుగీత వృత్తిదారులకిచ్చిన హామీలను అమలు చేస్తాం

ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాలలో కల్లుగీత సొసైటీలను పునరుద్దరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రిని సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రతినిధిబృందాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న జీవో 560 అమలు ఎలా ఉందని మంత్రి అడిగి తెలుసుకు న్నారు. త్వర లోనే సంఘం రాష్ట్ర నాయ కత్వంతో భేటి అయి అన్ని సమస్యల పరి ష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తరతరాల నుంచి ఏజెన్సీ ఏరియాలలో గ్రామాలలో గీతవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులు తమ సొసైటీలను రద్దు చేయడంతో పాటు ఉపాధి కోల్పోయారని, ప్రభుత్వం వృత్తి దారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వీరికి వర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ఇదే అంశాన్ని ప్రస్తావించారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేసిన సొసైటీలను పునరు ద్ధరించడంతో పాటు సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని, ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్టుషాపులను పూర్తిగా తొలగించాలని, ప్రకృతి పానీయం కల్లును ప్రోత్సహించాలని మంత్రిని కోరారు.

ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని, 560 జీవో అమలు చేయాలని లేదా కొని ఇవ్వాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించి తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వి.వెంకట నరసయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. కృష్ణస్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.



మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

## కాగితాలకే పరిమితమైన జీరో ఎఫ్ఐఆర్ అమలు

హబీబ్‌నగర్ ఘటనలో వెంటనే

ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు

యువతి ఆత్మహత్యతో ఓ కుటుంబంలో విషాదం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** జీరో ఎఫ్ఐఆర్. రాష్ట్ర పోలీసు శాఖలో కొన్నేళ్లుగా వున్న ఈ విధానంపై అధికారులు, పాలకులు గొప్పలు చెప్పుకోవడానికే తప్ప ఆచరణలో బాధితులకు న్యాయం అందించలేకపోతోంది. ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసుల ఆలస్యం కారణంగా అనేక కుటుంబాల్లో విషాదం నెలకొనగా తాజాగా రెండు వారాలక్రితం హైదరాబాద్‌లోని హబీబ్‌నగర్ పరిధిలో ఓ యువతి అదృశ్యం ఘటన కూడా ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. ఈ తరహా ఘటనల్లో క్షేత్రస్థాయిలో వుండే పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడడంలో విఫలమవుతున్నారు.

పోలీసుస్టేషన్‌కు బాధితులు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేసినపుడు వీటికి సంబంధించిన నిజానిజాలు తెలుసుకుని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు కచ్చితంగా వ్యవహరించని పక్షంలో అనేక అనర్థాలు జరుగు తుంటాయి.

వెటర్నరీ వైద్యురాలైన యువతిని నలుగురు కామాంధులు కిడ్నాప్ చేయడంతో పాటు సామూహికంగా అత్యాచారం చేసి, శవాన్ని కూడా మరోచోటికి తరలించి దహనం చేయడం తెలిసిందే. 2019 నవంబర్‌లో జరిగిన ఈ దారుణం దేశవ్యాప్తంగా అందరిని కలచి వేసింది.

ఇక తాజా విషయానికి వస్తే హబీబ్‌నగర్ పరిధిలో నివసించే తహసీన్ అనే యువతి రెండు వారాల క్రితం ఇంట్లో నుంచి అదృశ్యమయ్యింది. దీనిపై ఆ యువతి సోదరుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆధార్‌కార్డు తేవాలని, ఇంకా వివరాలు కావాలని సవాలక్ష యక్షప్రశ్నలు వేయడంతో యువతి సోదరుడు వాటిని తెచ్చేసరికి మరింత సమయం గడిచిపోయింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కావడంలో ఆలస్యం అయ్యింది. ఈలోపు ఆ యువతి మొయినాబాద్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. తన స్నేహితురాలు తనను విడిచి వెళ్లి పోవడంతో ఆ బాధతో తెహసీన్ బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనలో తెహసీన్ అదృశ్యం అయిన వెంటనే జిరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, యువతి సెల్‌ఫోన్ ఆధారంగా విచారణ చేసివుంటే ఆమెను కాపాడగలిగే అవకాశం వుండేది. ఆ సమయంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా వున్న ఇన్‌స్పెక్టర్ మరోచోట విధుల్లో వుండడం కూడా ఎఫ్ఐఆర్ నమోదు కావడానికి ఆలస్యం అయ్యిందని చెప్పాలి. ఎస్‌హెచ్‌ఓ పోలీసు స్టేషన్‌లో లేని సమయంలో విధుల్లో వుండే ఎస్ఐ ఫిర్యాదులపై వెంటనే ఎస్‌హెచ్‌ఓకు ఫోన్‌ద్వారా సమాచారం అందించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేబట్టాలి. ఎనిమిది గంటలపాటు విధుల్లో వుండాల్సిన సిబ్బంది రెండేసి గంటలపాటు వంతులవారీగా విధులు నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కారు. ఈ ఘటనలో ఎస్ఐపై వేటు పడగా, ఇన్ స్పెక్టర్, కానిస్టేబుళ్లకు తాఖీదులు అందాయి. ఈ తరహా ఘటనల్లో సామాన్యులే సమిధలవు తున్నారనేది కాదనలేని నిజం. తాజా ఘటన తరువాతైన ఉన్నతాధికారులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారో? లేదో? చూడాల్సి వుంది.

### జనగామ జిల్లాకు
## సర్వాయి పాపన్న పేరు

త్వరలోనే అమల్లోకి : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** జనగామ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయనుంది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జనగామ జిల్లా పేరును మార్చి సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ హామీ అమలు దిశగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా ఇటీవల రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర కలుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు తక్షణమే సర్దార్ సర్వాయి పాపన్న పేరు ను పెడతామనీ, ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారనుంది.

## కేన్సర్ స్క్రీనింగ్ కేవలం బసవతారకం ఆస్పత్రిలోనే



మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ బస్‌ను ప్రారంభిస్తున్న సినీనటుడు నందమూరి బాలకృష్ణ

సంస్థ అధినేత నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా మొబైల్ స్క్రీనింగ్ బస్‌ను ఏర్పాటు చేసిన ఏకైక సంస్థ బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి మాత్రమేనని సినీ హీరో, సంస్థ అధినేత నందమూరి బాలకృష్ణ అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించ డానికి వీలుగా ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసర్చ్ ఇనిస్టి ట్యూట్ అత్యాధునిక హంగులతో నెలకొల్పిన 'మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ బస్'ను ఆదివారం ప్రారంభించింది. బస్ నిర్మాణానికి అవసరమైన రూ.1.50 కోట్ల నిధులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమం కింది ఆర్థిక సహాయాన్ని అందించారు. బస్ సదుపాయాన్ని నందమూరి బాలకృష్ణ, బ్యాంక్ సీజీఎం రాజేశ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. రోటరీ క్లబ్, పలు ఇతర దాతలు అందించిన సహాయంతో ఈ బస్ రూపొందించడం జరిగిందని, పలు కారణాల చేత భయంతోనో, బిడియంతోనో, అవగాహన లేకనో పలువురు ఇబ్బందులున్నా పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రారని వివరించారు. అలాంటి వారి ఇంటి వద్దనే స్క్రీనింగ్ చేయడం ద్వారా వ్యాధిని త్వరగా గుర్తించి సరైన చికిత్స అందించి వారిని బ్రతికించుకోవచ్చన్నారు. ఈ బస్‌లో అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రే, మెమోగ్రఫీ, అల్ట్రా సౌండ్ యంత్రాలతో పాటు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చేయవలసిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించే సదుపాయాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పరీక్షా ఫలితాలు కూడా వెనువెంటనే అందించేలా అత్యాధునిక సదుపాయాలను ఈ బస్‌లో ఏర్పాటు చేశారు. బ్యాంక్ సీజీఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐ సామాజిక బాధ్యతగా వివిధ కార్యక్రమాలను చేయడానికి ముందుం టుందన్నారు. ఎపి, తెలంగాణలో తమకు 1177 శాఖలు న్నాయని, బసవతారకం సంస్థ 1177 క్యాంపులు చేశాయని చెప్పడం యాధృ చ్ఛికమైన అంశమే అయినా రెండు సంస్థలు కలిసి ముందుకు సాగడానికి సాను కూలమైన సంకేతాలుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వరరావు, కేన్సర్ ఇన్స్టిట్యూట్ సీఈవో డాక్టర్ కె.కృష్ణయ్య, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, బ్యాంక్ డీజీఎం జితేంద్ర కుమార్‌శర్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు జెఎస్ఆర్.ప్రసాద్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టిఎస్.రావు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతోన్న హిందూత్వభావాలు

భౌతికవాదాన్ని రక్షించుకోవాల్సిన

బాధ్యత విప్లవకారులదే

లెనిన్ రచనల్లో వీటికి సమాధానాలున్నాయి

లెనిన్ శతవర్ధంతి సభలో సిపిఎం

పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



ప్రసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలనీ, ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మార్క్సిస్టు మహోపాధ్యా యుడు లెనిన్ శతవర్ధంతి సభ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు టి.జ్యోతి అధ్యక్షతన జరిగింది. సభలో పాల్గొన్న బీ.వీ.రాఘవులు మాట్లా డుతూ నాటి పరిస్థితుల్లో లెనిన్ చెప్పిన విషయాలు, సమాజన్ని ప్రపంచ దేశాల్లో నడిపించాలనే ప్రజా ఉద్యమాలకు విప్లవోద్యమాలకు మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. సమాజాన్ని పురోగమనంవైపు నడిపించాలనే వారికి ఇప్పటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. లెనిన్ సమాజాన్ని అనేక విషయాలను అనేక విధాలుగా అధ్యయనం చేశారని, సైద్ధాంతిక మార్పు, ఎంగెల్స్ సిద్ధాంతాలను మరింత అభివృద్ధి చేశారని అన్నారు.

రాజకీయ, సామాజిక, విద్యాతదితర అన్ని వ్యవస్థల్లో భావవాదం ఇమిడి ఉంటుందని, అందుకే దాన్ని నిలవరించే విప్లవకారులుండాలని, అందుకు తగిన ప్రచారం నిర్వహించాలన్నారు. కాలం మారుతున్నా కొద్ది కొత్తకొత్త సవాళ్లు ముందుకు వస్తుంటాయని, వాటికి అనుగుణంగా మన ఆలోచనలు కూడా మారాలని అన్నారు. నేడున్న పరిస్థితుల్లో భావజాల రంగాన్ని పెట్టుబడిదారులు తమ గుప్పెట్లో పెట్టుకున్నారని, ప్రపంచాన్నంతా ఇప్పటికే గుత్తాపెట్టుబడి దారివర్గం నియంత్ర చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లండ్ సిరీస్ నుంచి హ్యారీబ్రూక్ ఔట్

**న్యూఢిల్లీ:** భారత గడ్డపై ఈసారి టెస్టుసిరీస్ గెలిచే పట్టుదలతో నెలన్నరరోజులముందేజట్టును ప్రకటించి ప్రత్యేకశిబిరం ఏర్పాటుచేసి ముమ్మర సాధనచేస్తోంది. మరో నాలుగురోజుల్లో మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా జట్టుకు భారీషాక్ తగిలింది. కొన్ని రోజులుగా



ఇంగ్లీష్‌జట్టుటెస్టు విజయాల్లో కీలకంగా ఉన్న యంగ్‌ప్లేయర్ హానయరీబ్రూక్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఈ సంగతి ఇంగ్లండ్‌వేల్స్ క్రికెట్‌బోర్డు ధృవీకరించింది.

ఈనెల 25నుంచి షురూ అయ్యే టెస్టుసిరీస్‌నుంచి హ్యారీబ్రూక్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలవల్ల ఆతడు ఈ సిరీస్‌మొత్తానికి అందుబాటులో ఉండటంలేదని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. ఇంగ్లండ్‌టెస్టు విజయాల్లోబ్రూక్‌ది కీలకపాత్ర. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి వన్డే తరహాలోపరుగులుచేయడం ఈతడి స్పెషల్. బ్రూక్‌స్థానంలో మరోప్లేయర్‌ని ఎంపికచేసారు. సర్రే బానయటర్ డాన్ ఆలరెన్స్‌ను జట్టుకు నియమించింది. 26 ఏళ్ల లారెన్స్ ఇప్పటివరకూ 11 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 29 సగటుతో 551పరుగులుచేసాడు.



## అండర్19 మ్యాచ్‌లో... భారత్-బంగ్లా ఆటగాళ్ల వాగ్వాదం

**బ్లూఫోంటీన్:** అండర్19 వన్డేప్రపంచకప్‌లో భారత్ బంగ్లాజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో క్రికెటర్లమధ్య ఘర్షణ జరిగింది. టీమిండియా కెప్టెన్ ఉదయ్ సహారన్ బంగ్లాదేశ్ ఆటగాడు ఆరిఫుల్ ఇస్లాంమధ్య మాటల యుద్ధం జరిగింది. టీమిండియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారత జట్టు 31 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయి కష్టాల్లో ఉన్న దశలో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ కెప్టెన్ ఉదయ్ సహారన్‌లు కలిసి మూడో వికెట్‌కు 116 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ఈజోడీని చీల్చడంలో బంగ్లా బౌలర్లు విఫలం అయి సహనం కోలన్పయారు. ఈక్రమంలో ఫీల్డర్లలో ఒకరయిన ఆరిఫుల్ ఇస్లాం ఉదయ్ సహారన్‌ను ఏదో అన్నాడు. అదివిన్న సహారన్ ఆరిఫుల్‌లో వాగ్వాదానికి దిగాడు. మరో బంగ్లా ఆటగాడు ముహ్ఫుజుర్ రెమాన్ రబ్బీకూడా అక్కడికి వచ్చాడు. మాటలయుద్ధం మరింతపెరిగింది. బంగ్లా ఆటగాడిపైకి ఉదయ్ దూసుకెళ్లడం విడియోలోకనిపించింది. ఇంతలోనే అంపైర్‌జోక్యంచేసుకుని ఆటగాళ్లకు సర్దిచెప్పాడు. దీనితో ఘర్షణ సద్దుమణిగింది.




## ఖేల్‌రత్న జోడీకి ఇండియా ఓపెన్‌లో నిరాశే!

**న్యూఢిల్లీ:** ఖేల్ రత్న అవార్డుగ్రహీతలజోడీ రుత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలకు ఇండియా ఓపెన్‌లో నిరాశే ఎదురయింది. స్వదేశంలోజరుగుతున్న టోర్నీలో ఈజోడీ 21-15, 11-21, 18-21 తేడాతో దక్షిణకొరియాకు చెందినమిన్ హ్యూక్ సియో సియుంగ్ జేలచేతిలో ఓడింది. ఇటీవలే మలేషియా ఓపెన్ ఫైనల్‌లోనున తదిపోరులో తడబడిన ఈ భారత్‌జోడీ తాజాగా ఇండియా ఓపెన్‌లో కూడా తడబడింది. ఆదివారం ముగిసిన పురుషుల డబుల్స్‌లో సాత్విక్ చిరాగ్‌లు తొలిసెట్‌ను గెలుచుకున్నారు. కానీ దక్షిణ కొరియా జోడీ రెండో రౌండ్‌లో అనూహ్యంగాపుంజుకుని సెట్‌ను చేసుకుంది. మిన్ సియోల దూకుడు ముందు భారత ద్వయం తేలిపోయింది. ఇక మూడో రౌండ్‌లోమన షట్లర్లు పోరాడినామూడు పాయింట్ల తేడాతో దక్షిణకొరియా జంటనే సెట్‌తోపాటు మ్యాచ్‌ను కూడా సొంతంచేసుకుంది. అలాగే పురుషుల సింగిల్స్ టైటిల్:లో చైనా ప్లేయర్ షియుకి 23-21, 21-17 తేడాతో హాంకాంగ్ కు చెందిన లీచెక్‌యూను చిత్తుచేసి టైటిల్‌సాధించాడు. మహిళల సింగిల్స్‌లోచైనీస్ తైఫీకిచెందిన తైజూయింగ్‌టైటిల్ సాధించింది. తుదిపోరులో ఆమె 21-16, 21-12 తేడాతో చైనా క్రీడాకారిణి చెన్‌యూఫీని ఓడించింది. మహిళల డబుల్స్‌లోజపాన్ ద్వయం మత్సుమెటో నగహర 21-12, 21-13తేడాతో ఝుంగ్ షుగ్జియన్ జెంగ్‌యు చైనా షట్లర్లనోడించి విజేతగా నిలిచింది.

## అయోధ్యరాముడికి సెంచరీ అంకితమిచ్చిన కీపర్ భరత్



**ముంబయి:** భదారత జట్టు వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ శ్రీరాముడిపై తన భక్తిని చాటుకున్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అజేయ శతకంతోమెరిసిన భరత్ ఈ సెంచరీని అయోధ్యరాముడికి అంకితంచేసాడు. సెంచరీ కొట్టాక ఈ బ్యాటర్ వినూత్న సంబరాలుచేసాడు. శ్రీరాముడిలా విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలినట్లు అభినయించి కెమేరా కంటపడ్డాడు. ప్రస్తుతం ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట జరగనుంది. రెండురోజుల క్రితమే 51 అడుగుల ఎత్తయిన రామ్‌లల్లా కృష్ణశిలా విగ్రహాన్ని గర్భగుడిలో పెట్టారు. ఈ బారాముడికే తన సెంచరీని అంకితమిస్తున్నట్లు శ్రీకర్‌భరత్‌ప్రకటించి తన భక్తిభావాన్ని చాటుకున్నాడు. భరత్ భారత్‌ఏజట్టు తరపున మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతున్నాడు. రెండోమ్యాచ్‌లో భరత్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 165 బంతుల్లో 116 పరుగులుచేసి జట్టును ఓటమినుంచి బయటపడేశాడు. భరత్ వీరోచిత ఇన్నింగ్స్‌తో భారత ఏ జట్టు మ్యాచ్‌ను డ్రాచేసుకుంది. ఈసెంచరీతో భరత్ తన ఎంపిక సరైనదేనని చాటాడు. అయితే తొలిమ్యాచ్‌లో వికెట్‌కీపర్ ఛాన్స్‌వస్తుందో లేదో అనుమానంగానే ఉంది.

## ప్రీక్వార్టర్స్‌తో ముగిసిన ఆండ్రీవా పోరు!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచనల విజయాలతోనాలుగోరౌండ్‌కుచేరుకున్న రష్యా స్టార్ మిర్రా ఆండ్రీవా పోరాటం ప్రీక్వార్టర్స్‌లోనే ముగిసింది. రెండో రౌండ్‌లో ఆరో సీడ్‌ఒనస్ జబేర్‌ను ఓడించిన ఈ 16 ఏళ్ల యువతి ప్రీక్వార్టర్స్‌లో తొమ్మిదోసీడ్ బార్బరా క్రెజికోవా చేతిలో ఓడింది. ఆదివారంజాన్‌సెనా ఎరీనా వేదికగా ముగిసిన మహిళల ప్రీక్వార్టర్స్ పోరులో ఆండ్రీవా 6-4,3-6,2-6 తేడాతో క్రెజికోవా చేతిలో పరాజయం పాలయింది. ఈ విజయంతో క్రెజికోవా క్వార్టర్‌నసలో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో పోటీపడుతోంది. తొలిసెట్ గెలిచిన ఆండ్రీవా తర్వాత అదేజోరు చూపించలేదు. రెండోసెట్‌నుంచి నరకెజికోవా పుంజుకుంది. ఆండ్రీవాను కోలుకోనీయకుండాచేసింది. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. తొలిరౌండ్‌లోబ్రిటన్‌కుచెందిన పెరాను ఓడించిన ఆంద్రీవా రెండోరౌండ్‌లోజబేర్‌నుచిత్తుచేసింద.ఇ మూడోరౌండ్‌లో ప్యారీని ఓడించి ప్రీక్వార్టర్స్ అర్హత సాధించింది. అయితేప్రీక్వార్టర్స్‌లో మాత్రం గెలవలేకపోయింది.

## షోయబ్ మాలిక్ అరుదైన రికార్డు!



**కరాచి:** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ సృష్టించిన ఓ రికార్డు నెట్టింట వైరల్ అవుతోంది. మళ్లీపెళ్లిచేసుకున్నట్లుప్రకటించిన తర్వాత షోయబ్ అరుదైన రికార్డు సాధించాడు. టి20ల్లో 13 వేలకుపైగా పరుగులుచేసిన తొలి ఆసియా క్రికెటర్‌గా అవతరించాడు. బంగ్లాదేశ్‌ప్రీమియర్‌లీగ్‌లో ఫార్చూన్ బరిషల్‌తరపున బరిలోకి దిగాడు. రాంగ్‌పుర్ రైడర్స్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యఛేదనలో షోయబ్ 18 బంతుల్లో 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి తన జట్టును గెలిపించాడు. టి20 కెరీర్‌లో 13,010 పరుగులుచేసిన బ్యాటర్‌గా షోయబ్ నిలిచాడు. ఆతడి కంటేక్రిస్‌గేల్ 14,562 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. మాలిక్ మొత్తం 526 మ్యాచ్‌లు ఆడాడు. 124 అంతర్జాతీయ టీ20ల్లో 2435 పరుగులుచేసాడు. మిగిలినవన్నీ కూడా ఫ్రాంచైజీక్రికెట్‌లోనే ఆడాడు. పిపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్, కరేబియన్ లీగ్, బిపిఎల్‌తోసహా ఇతర టోర్నీల్లో పాల్గొన్నాడు. ఇక టెస్టులు వన్డేలకు వీడోనకలుపలికిన మాలిక్ టి20లకు రెస్ట్ ఇవ్వలేదు. ఫ్రాంచైజీ లీగుల్లో ఆడుతూనే జాతీయ జట్టులోకి వచ్చే ఛాన్స్‌కోసం ట్రైచేస్తున్నాడు. జూన్‌నుంచి ప్రారంభం అయేనయ పొట్టికప్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఎలాంటి ఒటిపి లేకుండా కొత్త రకం చీటింగ్..కేంద్రం అలర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సైబర్ నేరాలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇలాంటి నేరాల విషయంలో కేంద్రం వినియోగదారులను పదేపదే హెచ్చరికలు జారీ చేస్తోంది. తాజాగా మరో మోసం గురించి హెచ్చరిక జారీ చేసింది. దేశ ప్రజలను సురక్షితంగా ఉండాలని



కోరింది. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖ కొత్త హెచ్చరికలు జారీచేసింది. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఎలాంటి ప్రమేయం లేకుండానే వినియోగదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు ఖాళీ అవుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీచేసిన హెచ్చరిక. చాలా సందర్భాల్లో వినియోగదారులు ఒటిపిని అడగకుండానే బ్యాంకులో సొమ్ము ఖాళీ అవుతోంది. హ్యాకర్లు వ్యక్తులను ట్రాప్ చేసేందుకు ఫోన్‌కు సందేశం పంపుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే, మీరు హ్యాకింగ్‌ను నివారించాలనుకుంటే ఇలా చేయండి అంటూ ఓ మెసేజ్ వస్తోంది. ఇది ఒక సంఖ్యను కూడా ఇస్తుంది. ఈ నంబర్‌కు డయల్ చేయాలని, లేని పక్షంలో తన ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుందని మెసేజ్ ఉంటుంది. అంటే ఫోన్ వల్ల ఉపయోగం ఉండదు. చాలా మందికి ఇది తెలియదు. మెసేజ్‌లో హ్యాకర్లు పంపుతున్న నంబర్‌కు మీరు డయల్ చేస్తే వారు ముందుగా మీ ఫోన్‌కు అన్ని యాక్సెస్‌ను కలిగి ఉంటారు. ఫలితంగా మీరు ఫోన్‌లో ఏమి చేస్తున్నారో హ్యాకర్ లేదా స్కామర్ తెలుసుకోవచ్చు. అప్పుడు మీరు ప్రమాదంలో పడిపోతారు. అంటే మీరు ఫోన్‌లో ఒటిపిని పొందరు. కానీ మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలు వారు తెలుసుకుంటారు. మీరు ఇలాంటి మోసాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే, ముందుగా అలాంటి సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకండి. ఎందుకంటే ఫోన్ లేదా సిమ్ కార్డు హ్యాక్ అయితే ఫోన్లలో ఎలాంటి సమాచారం ఇవ్వరు. చాలా సందర్భాలలో మీరు యాప్‌ని ఫోన్‌కి డౌన్‌లోడ్ చేయమని కూడా అడగబడతారు. వాస్తవానికి ఇది విపిఎన్ యాప్, ఇది మీ ఫోన్ నుంచి మొత్తం డేటాను దొంగిలిస్తుంది. అయితే తెలియని నంబర్‌ల లింక్‌పై క్లిక్ చేయవద్దు.

## భారత్‌లో గ్లోబల్ కంపెనీల రిటైల్ బాట !

**న్యూఢిల్లీ, జనవరి 21:** అభివృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ ఎకానమీగా ఇండియా ఎదుగుతోంది. దాంతో అంతర్జాతీయంగా చాలా దేశాల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తోంది. అందులో భాగంగానే గ్లోబల్ రిటైల్ కంపెనీలు ఇండియా బాట పడుతున్నాయి. దేశీయ వినియోగదారులను ఆకర్షించడానికి పెద్ద మొత్తంలో స్టోర్లు ఓపెన్ చేస్తున్నాయి. యువత గ్లోబల్ బ్రాండ్లకు ఆకర్షితులు అవుతుండడంతో ఇండియాలో తమ మార్కెట్ పెంచుకోవాలని కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ యేడాది ఇండియాలో విదేశీ కంపెనీలు స్టోర్లు ఓపెన్ చేయడానికి సుమారు 160 బ్రాండ్లు లోకల్ సంస్థలతో లేదా సొంతంగా స్టోర్లు పెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. విదేశీ కంపెనీలకు లోకల్ పార్టనర్లను వెతకడంలో సాయపడే ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ తాజాగా నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఒక యేడాదిలో ఇంత భారీగా విదేశీ బ్రాండ్లు ఇండియాకు రావడం ఇదే మొదటిసారి. విదేశీ కంపెనీలు వచ్చే ఐదేళ్లలో సుమారు 5వేల స్టోర్లను ఓపెన్ చేస్తాయని అంచనా. ఫలితంగా దాదాపు రూ.2078 కోట్లు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంది. ఇండియాలో తమ కార్యకలాపాలు సాగించాలనుకుంటున్న కంపెనీల్లో ఫుడ్ అండ్ బెవరేజెస్ సెక్టార్ సంస్థలే ఎక్కువగా ఉన్నాయని ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ చైర్మన్ గౌరవ్ మౌర్య పేర్కొన్నారు. ముఖ్యంగా కేఫ్, కాఫీ, చెయిన్స్ ఏర్పాటు చేయడానికి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సాధారణంగా బర్గర్లు, పిజ్జా స్టోర్లను విదేశీ కంపెనీలు ఎక్కువగా ఓపెన్ చేయడానికి ఆసక్తి చూపిస్తుంటాయి.



## మరిన్ని లేఆఫ్స్ తప్పవు: సుందర్ పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 21:** టెక్ కంపెనీల్లో కొలువుల కోతల కాలం కొనసాగుతోంది. రోజుకో కంపెనీ మొహమాటం లేకుండా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ నుంచి అతిపెద్ద ప్రకటన ప్రస్తుతం ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సహా కొత్త ప్రాధాన్యతలపై దృష్టిసారించిన గూగుల్ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో మరిన్ని ఉద్యోగాల తొలగింపులు తప్పవని భారత సంతతికి చెందిన సిఇఒ సుందర్ పిచాయ్ టెక్కీలను హెచ్చరించారు. ఈ రోల్ ఎలిమినేషన్‌లు కూడా సంవత్సరం తగ్గింపుల స్థాయిలో లేవని, ప్రతి బృందాన్ని తాకబోవని సిబ్బందికి తాజాగా పంపిన ఇ-మెయిల్ ద్వారా వెల్లడించారు. మార్పుల్లో చాలా వరకు ఇప్పటికే ప్రకటించబడ్డాయని, కొన్ని బృందాలు అవసరమైన చోట యేడాది పొడవునా నిర్దిష్ట వనరుల కేటాయింపు నిర్ణయాలను తీసుకుంటాయని, కొన్ని పాత్రలు ప్రభావితం కావచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణ ప్రమాదాల కారణంగా గూగుల్ గడచిన యేడాది కాలంలో ఏకంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే క్రమంలో పనిలో సమర్థత, సృజనాత్మకత కోసం ఏఐని ఉపయోగించాలనే ఒత్తిడి మధ్య కంపెనీ తన గ్లోబల్ యాడ్ టీమ్ నుంచి వందల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గూగుల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రకటనలు చేసే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు మెరుగైన మద్దతును అందించే క్రమంలో తీసుకున్న కోతలుగా చెప్పబడింది. కొత్త యేడాది 2024 ప్రారంభం నుంచి గమనిస్తే అమెజాన్ తన ట్విచ్ విడియో స్ట్రీమింగ్, మెజాన్ ఎంజిఎం స్టూడియోలలో వందలాది మంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సిబ్బందిని కూడా తగ్గించింది. కరోనా కాలంలో అమెరికాకు చెందిన సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ దాదాపు 20వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. అలాగే అమెజాన్ మొత్తంగా 27వేల మందిని తొలగించాల్సి వచ్చింది.



## వాణిజ్యం

## కంపెనీల ఆర్థికవృద్ధిపై సిఇఒల ధీమా

**ముంబై, జనవరి 21:** పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల్లో భారతీయ సిఇఒ హవా కొనసాగుతూ ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి తాజాగా వారిపై జరిపిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఎక్కువ శాతం మంది ఒకే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్‌లోని మెజారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సిఇఒ) రాబోయే 12 నెలల్లో దేశ ఆర్థిక వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నట్లు పిడబ్ల్యుసి సర్వే వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 4,702 మంది సిఇఒలలో దేశంలోని 79 సిఇఒలు అభిప్రాయాల ఆధారంగా నివేదిక తయారైంది. వారిలో 86 శాతం మంది ఆర్థిక వ్యవస్థ మెరుగుదలపై నమ్మకంతో ఉన్నారు. గతయేడాది తో పోలిస్తే 30శాతం మంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. ఇందుకు విరుద్ధంగా గ్లోబల్ సిఇఒలలో కేవలం 44 శాతం మంది మాత్రమే తమ భూభాగాల్లోని ఆర్థిక అవకాశాల గురించి ఒకే విధమైన ఆశావాదాన్ని పంచుకుంటున్నారు. 2023లో తొమ్మిదవ ర్యాంకు సాధించిన ఇండియా, గ్లోబల్ సిఇఒలకు ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఐదవ స్థానానికి చేరుకుంది. దీంతో ప్రపంచ స్థాయిలో భారతదేశ సానుకూల ఆర్థిక దృక్పథం కనిపిస్తోంది. దేశంలోని 62 శాతం మంది బిజినెస్ హెడ్స్ వచ్చే యేడాది తమ కంపెనీల వృద్ధిపై చాలా నమ్మకంగా అంచనాలను వ్యక్తం చేశారు. అయితే గ్లోబల్ సిఇఒలలో కేవలం 37శాతం మంది మాత్రమే ఇలాంటి విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సర్వే హైలైట్ చేస్తోంది. ద్రవ్యోల్బణం, సైబర్ అటాక్‌లు రాబోయే 12నెలల్లో తమ కంపెనీలకు ప్రాథమిక ముప్పుగా భారత సిఇఒలు గుర్తించారు. ఇండియన్ సిఇఒలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని సగం మంది ప్రధాన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఇటీవల నివేదించింది. కఠినమైన ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ చీలికలు, జనరేటివ్ ఏఐ వేగవంతమైన అభివృద్ధి వంటి సవాళ్లు ఉన్నాయి. ఇందుకు అదనంగా నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ డేటా ప్రకారం ఆహార ధరల పెరుగుదల కారణంగా డిసెంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుంది.



## టైర్ల పరిశ్రమకు రెడ్ సీ ఎఫెక్ట్..

**ముంబై, జనవరి 21:** భారతదేశంలోని టైర్ల పరిశ్రమ ఎర్ర సముద్రం అంతరాయం కారణంగా రవాణా సమయాలు, సరకు రవాణా ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాలు టైర్ల ఎగుమతులతో పాటు వాటికి అవసరమైన ముడిపదార్థాల దిగుమతులను కూడా భారీగా దెబ్బతీస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేప్ ఆఫ్ గుడ్ హోప్ ద్వారా నౌకలను మళ్లించడం వల్ల ఇండియా-రోటర్‌డ్యామ్ సరకు రవాణా ధరలు 3-4రెట్లు పెరిగాయని, అలాగే రవాణా సమయం 14 రోజులు పెరిగిందని ఆటోమోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ బుధ్రాజా వెల్లడించారు. తూర్పు తీరానికి 8-10 రోజులు పెరిగిందన్నారు. పశ్చిమ తీరానికి సరకు రవాణా ధరలు రెట్టింపు కాగా, తూర్పు తీరానికి 40 శాతం పెరిగింది. కంటైనర్ లభ్యత కూడా కొంతమేర ప్రభావం చూపిందని, అయితే కార్యకలాపాలకు అంతరాయం కలగలేదని స్పష్టం చేశారు. భారత్ నుంచి యుఎస్ ఈస్ట్ కోస్ట్, యూరప్, పశ్చిమ ఆసియా తూర్పు, ఆఫ్రికా దేశాలకు సరకులను పంపడానికి ఎర్ర సముద్రం ఒక ప్రముఖ ఛానెల్. సౌత్‌ల్యాండ్ రబ్బర్ గ్రూప్‌తో కలిసి పనిచేస్తున్న రాజీవ్



థారియన్, భారతీయ మార్కెట్‌కు సహజ రబ్బరు ప్రధాన ప్రాసెసర్ అలాగే దిగుమతిదారు కూడా. ప్రస్తుత సమయంలో వివిధ దేశాల మధ్య రవాణా ఛార్జీలు 100 నుంచి 300శాతం మేర పెరిగాయి. కంటైనర్‌ల కొరత తీవ్రంగా ఉంది. సముద్రయానంలో బాక్సులకు ఎక్కువ సర్క్యులేషన్ సమయం ఉండడం వల్ల అన్ని ప్రదేశాల నుంచి ప్రణాళికాబద్ధమైన సరుకులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా, యూరప్‌లోని అనేక టైర్ కంపెనీలు సమీప షిప్‌మెంట్‌ల కోసం దూకుడుగా కొనుగోలు చేయడానికి, రాబోయే వారాలు, నెలల్లో షిప్పింగ్‌లో ఆలస్యం అయ్యే ప్రమాదం కారణంగా ఎస్ఆర్‌తో సహా ముడిపదార్థాల బఫర్ స్టాక్‌ను పెంచడానికి దారితీసిందన్నారు. సాధారణంగా రబ్బర్ ఉత్పత్తి అత్యధికంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో ఉంటుంది. ఆ తర్వాత చలికాలం కారణంగా చాలా దేశాలు తక్కువ ఉత్పత్తి సీజన్‌లోకి వెళతాయని తెలుస్తోంది. ఎర్ర సముద్ర సంక్షోభం పరిశ్రమ దేశీయ కొనుగోళ్లను ప్రభావితం చేయలేదని ఇండియన్ రబ్బర్ డీలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14